ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

*Ôèý${MæüÐéÆæÿ…,  Ðèþ*Ça 16, 2001*

వాల్యూం -- **IV** నంబరు -- **1**

శకసంవత్సరము – **1922,** ఫాల్గుణ –**25**

*FRIDAY, THE 16th MARCH, 2001*

VOL-- **IV** No. 1

**25 - PHALGUN , 1922 - S.E.**

**#**


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( నాల్గవ సమావేశము : పందొమ్మిదవ రోజు )**
**శుక్రవారము, మార్చి 16, 2001**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్న
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. ప్రభుత్వ బిల్లు

   2001, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి, సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము

7. సభా కార్యక్రమము

8. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

   గ్రామ సేవకుల సర్వీసు నియమాల గురించి

9. అనాధికార తీర్మాణం

   తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.

-------

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల సవరణ

ప్రశ్న నంబరు 171 (1451)

సర్వశ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) , నోముల నరసింహయ్య (నక్రేకల్) : గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను చివరిగా ఏ సంవత్సరంలో సవరించారు?
(ఆ) అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నందున కనీస వేతనాలను సవరించే అవసరం ఉన్నప్పటికీ వాటిని సవరించడంలో విపరీత జాప్యానికి గల కారణాలేమిటి?
(ఇ) రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను చెల్లించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ సి.కృష్ణయాదవ్ ) :**

(అ) ప్రభుత్వం ఈ వేతనాలను చివరిగా 14-10-2000 తేదీ గల కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ఎం .ఎస్.నెం .48 జి.ఓ. ద్వారా సవరించింది ఈ సవరణను 14-10-2000 తేదీ గల గెజెటు నెం 412-ఎ లో ప్రచురించడమయింది.
(ఆ) వాస్తవానికి 13-2-1998 తేదీన సవరించాల్సి వున్నది. సంబంధిత పార్టీల నుండి ఆక్షేపణలు, సూచనల కోసం ముసాయిదా ప్రకటనను జారీ చేయడం, సిఫారసులు ధృవీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల సలహా మండలి సమక్షంలో వుంచడం, అనువాద శాఖ , ప్రింటింగ్ ప్రెస్ మున్నగు ఇతర శాఖల ప్రమేయం వంటి సుదీర్ఘ ప్రక్రియ వల్ల జాప్యం జరిగింది.
(ఇ) వ్యవసాయ రంగంలో కనీస వేతనాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం 1948, కనీస వేతనాల చట్టం క్రింద ఇన్స్పెక్టర్లుగా ప్రకటించబడిన రెగ్యులర్ లేబర్ డిప్యూటీ కమీషనర్లు, అసిస్టెంట్ లేబరు కమీషనర్లు, లేబర్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లకు అదనంగా ముగ్గురు లేబరు ఆఫీసర్లను (వ్యవసాయ), 76 అసిస్టెంట్ లేబరు ఆఫీసర్లను (వ్యవసాయం) నియమించడమయింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం లక్ష్యాలను కూడ నిర్ణయించడమయింది.

వ్యవసాయ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్ననట్లు తనిఖీ అధికార్లు గమనించినప్పుడు క్లెయిం అధికార్ల సమక్షంలో క్లెయిం పిటీషన్లను దాఖలు చేయడమవుతున్నది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, వ్యవసాయ కార్మిక సమగ్ర శాసనం తీసుకొని రావడానికి ఏమైన ప్రయత్నాలు జరుగుతున్నాయా? 1991 సెన్సస్ ప్రకారం మన రాష్ట్రంలో 1 కోటి ,20 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు. అందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు కూడ ఉన్నారు. జిఓ ఎం ఎస్.నంబరు 48 ప్రకారం, ఇప్పటి వరకు వ్యవసాయ కార్మిక కనీస వేతనాలు అమలు చేయని ఎంత మంది యజమానులపై, ఏయే జిల్లాల్లో కేసులు పెట్టారు? మీరెక్కడో వెళ్లనకర్లేదు...మీరు హైదరాబాద్ సిటీలోనే ఉంటారు కాబట్టి మీకు తెలిసే ఉంటుంది. హైదరాబాద్‌లో ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి 10 గంటల దాకా కూడళ్ల వద్ద వేలాది మంది పని దొరక్క అనేక అవస్థలు పడుతున్నారు. వారిని ఎప్పుడైనా కనీసం గుర్తించారా? వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల్ని అమలు చేస్తున్నదీ లేనిది లేబర్ డిపార్టుమెంట్ పర్యవేక్షిస్తూ ఉంటుందని చెప్పారు. చట్టాలన్నీ కాగితాల మీదనే ఉంటున్నాయి తప్ప అమలుజరగడం లేదు. మన రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక కనీస వేతనాలను అమలు చేయని యజమానులపై ఏ యే జిల్లాల్లో ఎన్నెన్ని కేసులను లేబర్ డిపార్టుమెంట్ రిజిస్టర్ చేసింది? కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో ఇప్పటికే సమగ్ర వ్యవసాయ కార్మిక కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడ దానిని తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ సి.కృష్ణయాదవ్ : అధ్యక్షా, 1991 సెన్సస్ ప్రకారం, మన రాష్ట్రంలో 1,16,25,159 మంది వ్యవసాయ కూలీలున్నారు. 1948వ సం .లో మినిమమ్ వేజెస్ యాక్ట్‌ను తీసుకొనిరావడం జరిగింది. అయితే 1961 లో వ్యవసాయ వర్కర్స్‌కు కనీస వేతనాల్ని ఫిక్స్ చేయడం జరిగింది. 1997 సంవత్సరం వరకు లేబర్ డిపార్టుమెంట్‌కు చెందిన ఆఫీసర్స్ 24,662 గ్రామాలకు వెళ్లడం జరిగింది. 1997వ సం .లో 1042 క్లెయిమ్స్ ఫైల్ చేయబడగా, 2,99,625 రూ.ల అవార్డు అమౌంట్ చెల్లించడమయింది. ఆ సంవత్సరం 5950 మంది వర్కర్స్ బెనిఫిట్ పొందడమయింది. అదే విధంగా 1998, 1999,2000 సంవత్సరాల్లో టోటల్‌గా చూస్తే, 1531 క్లెయిమ్స్ ఫైల్ చేయడం జరిగింది. అందుకు గాను 10,64,177 రూ.ల అవార్డు అమౌంట్‌ను దాదాపు 7 వేల మందికి చెల్లించడమయింది. జంటనగరాల్లో ప్రతి రోజూ ఉదయం వేలాది మంది ఉపాధి లేక రోడ్ల మీద ఉంటున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. మాకు కూడ వాళ్లు కనిపిస్తూ ఉంటారు. వారికి ఉపాధి దొరక్కపోతే ప్రభుత్వం ఏమి చేయాలి? మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంట్ చేయడానికి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటున్నది. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్

నాలుగు గ్రామాలు తిరగాలి. అదే విధంగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ 6 గ్రామాలు, లేబర్ ఆఫీసర్స్ (అగ్రికల్చర్ ) 6 గ్రామాలు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్(అగ్రికల్చర్) 8 గ్రామాలు తిరిగి వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు సక్రమంగా అమలు జరుగుతున్నదీ, లేనిదీ చూసి తగు చర్యలు తీసుకొంటున్నారు. ఎవరైనా ఈ కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే, వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఎందుకంటే ఈనాడు వ్యవసాయ రంగంలో కార్మికుల స్థానంలో యంత్రాలను వాడుతుండటం వల్ల వారు ఉపాధిని కోల్పోతున్నారు. అది వాస్తవమేనా, కాదా? 1998 సం .లోనే కనీస వేతనాలను సవరించవలసి ఉందని మంత్రిగారన్నారు. కాబట్టి ఈ మూడేళ్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల్ని సవరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఈనాడు వ్యవసాయ రంగంలో మెషనరీని ప్రవేశపెట్టడం వల్ల రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో అనేక మంది తమ వృద్ధ తల్లిదండ్రులను వదలిపెట్టి వలస పోతున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో జోన్ 1,2, మరియు 3 ఉన్నాయి. ఈ మూడు జోన్లల్లో కనీస వేతనాలు ఎట్లా ఉన్నాయి? రేట్లను పెంచుతారా? మెషినరీను రద్దు చేస్తారా?

ఉ. 8.40

శ్రీ ఎన్. ఆంజనేయులు (యల్లారెడ్డి) :- అధ్యక్షా, వ్యవసాయ కార్మికులను ఎన్ని రకాలుగా వర్గీకరించి, నిర్ధారించడం జరిగింది? వ్యవసాయ కార్మికులకు ఆ ప్రకారం కనీస వేతనాలు ఎంత ఇవ్వాలని నిర్ణయించారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) :- అధ్యక్షా, నాకు కూడా సేద్యంలో నేరుగా పరిచయం ఉంది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల విషయంలో రైతులు రోజుకు రూ.10 నుంచి రూ.150 వరకూ ఇచ్చే పరిస్థితి ఉంది. బాగా సీజను ఉన్నపుడు రూ.150 కూలి ఇచ్చే పరిస్థితి ఉంది. పూర్తిగా పని లేనపుడు రూ.10 ఇచ్చే పరిస్థితి ఉంది. దీనిలో రైతులను తప్పుబట్టడం, వారి మీద కేసులు పెట్టడం సరైనది కాదు. ఈ రెండిటి మధ్య బ్రిడ్జి ( గ్యాప్) ఉంది. రైతుల వద్ద పని లేనపుడు కల్పించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద కొన్ని పథకాలున్నాయి. ఇఎఎస్ (ఎంప్లాయిమెంట్ ఎష్యూరెన్సు స్కీము) గురించి దయచేసి ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఇఎఎస్‌లో ఎవరున్నారు? ఇది అగ్రికల్చర్ లేబర్ కోసం పెట్టింది. అది ఆ విధంగా జరగడం లేదు. కాంట్రాక్టర్సు చేతిలో ఖచ్చితంగా ఉంది.

MADAM SPEAKER: This is a separate question.

SRI N.RAGHUVEERA REDDY: No, Madam. It is directly related to that. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అనే దానిమీదనే నేను మాట్లాడుతున్నాను. నేననేది, ఇఎఎస్ టోటల్ గా కాంట్రాక్టర్సు చేతిలో ఉంది. అధికార పార్టీ వాళ్లు ఎవరికి కావాలంటే వారికిస్తున్నారు. ప్రొక్లేన్సలు పెట్టి చేస్తున్నారు. కార్మికులకు ఈ విధంగా అన్యాయం జరుగుతోంది. తెలంగాణా, రాయలసీమ లలో పొట్ట చేత బట్టుకుని వందలాది కిలోమీటర్లు పోతున్నారు రైతులు కూలి కోసం. ఇఎఎస్, మిగిలిన డ్రౌట్‌కి సంబంధించిన వాటిలో కనీస వేతనాలు రావడం లేదు. దాని మీద మీరేం చర్యలు తీసుకున్నారు?

అధ్యక్షా, నేను డైరెక్టు రిలేటెడ్ సబ్జెక్టు మాట్లాడుతున్నాను. సమాజంలో తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఉంది కాబట్టి మంచి మెసేజ్ పంపించాలి. రైతులు కనీస వేతనాలివ్వాలన్నది కరెక్టు కాదు. ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతోంది. వారు విషయాన్ని డీవియేట్ చేసి, రైతుల మీద కేసులు పెడుతున్నారు. ఇది మీ దృష్టికి వచ్చిందా? క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం) :- అధ్యక్షా, రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చే వేతన విధానంలో పురుషులకు, స్త్రీలకు సమానంగా ఉండటం లేదు. పురుషులకు ఎక్కువగానూ, స్త్రీలకు తక్కువగానూ ఇస్తున్నారు. ఇద్దరికీ సమానంగా ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం చట్టం చేస్తుందా? రైతులు మెకనైజ్డ్ వ్యవసాయం చేస్తూ మెషీన్సును ఉపయోగించడం వల్ల పూడికలు తీసే ఉప్పర్ల జీవిత విధానం దయనీయంగా ఉంది. వారి జీవితం మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి) :- అధ్యక్షా, మన వ్యవసాయ రంగంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు కూడా కూలీలుగా పని చేస్తున్నారు. మన రాష్ట్రంలో వారెంతమంది ఉన్నారు? అగ్రికల్చర్ వేజెస్ యాక్టులో నారమ్ము సరిగా ఇంప్లిమెంటు చేయడం లేదన్నది తెలిసినదే. దీని మీద ఏం యాక్షను తీసుకుంటున్నారు?

శ్రీ సి. కృష్ణయాదవ్ :- అధ్యక్షా, రాజయ్య గారు, ఆంజనేయులు గారు, రఘువీరారెడ్డి గారు, వేమ గారు, శోభ గారు వేసిన ప్రశ్నలకు సమాధానం, ఈ రోజు అగ్రికల్చర్ కాజువల్ లేబరుకు సంబంధించి మినిమం వేజెస్ 21 షెడ్యూల్సు ఉన్నాయి. జోన్ 1, జోన్ 2, జోన్ 3 అని 3 విభాగాలుగా విభజించడం జరిగింది. ప్లగింగ్‌కి సంబంధించి రూ.68, రూ.60, రూ.52 ఈ విధంగా జోన్ వైజ్ సమాచారం ఉంది. 4వ జోన్ సమాచారం కూడా ఉంది. సమాచారం గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

రఘువీరారెడ్డి గారు చెప్పినట్లు ఇఎస్ పథకం పంచాయతీరాజ్ డిపార్టుమెంటు కిందకు వస్తుంది. అక్కడ కనీస వేతనాల విధానం పాటిస్తున్నారా లేదా అని వారడగటం జరిగింది. అన్ని శాఖలలో కాంట్రాక్టు లేబరు గాని, ఎవరైనా గాని కనీస వేతనాలు అమలు చేస్తూ తప్పకుండా చట్టం ప్రకారం అమలు చేయాలి. ఇవ్వని చోట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2000వ సంవత్సరంలో 21,628 గ్రామాలు విజిట్ చేయడం జరిగింది. Claims filed 186, amount awarded Rs.3,41,226/-. దీనిలో సుమారు 422 మంది లబ్ధి పొందడం జరిగింది. ఎవరైనా కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిస్తే, ఆ గ్రామాలు పర్యటించి వారి మీద చర్య తీసుకుని, అగ్రికల్చర్ లేబరుకు బెనిఫిట్ ఇవ్వడం జరుగుతోంది.

అదే విధంగా ప్రొక్లేన్ మెషీన్సు వాడుతున్నారని చెప్పారు. అది ఇంకో ప్రశ్నగా అడిగితే, సంబంధిత పంచాయతీరాజ్ మంత్రి గారు చెబుతారు. వేమ గారు మహిళా కార్మికుల గురించి చెప్పారు. దీనికి ఈక్వల్ రెమ్యూనరేషను చట్టం ఉంది. దానిని అమలు చేయడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, కార్మికులకు సంబంధించి అందరికీ ప్రొటెక్షను ఉండాలని, అది చేస్తారా లేదా అని అడిగితే దాని మీద మంత్రి గారు దాట వేశారు. వ్యవసాయ కార్మికులకు సంబంధించిన వివరాలు చెప్పినా వారు సమాధానం చెప్పనందుకు నిరసనగా సిపిఐ (ఎం) తరపున ప్రొటెస్టు చేస్తున్నాను.

## నెల్లూరు జిల్లాలో మార్కెటింగ్ కమిటీ గోదాములు

ప్రశ్న నెం .172(2073)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) , ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్) : గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. నెల్లూరు జిల్లాలో మార్కెటింగు గోదాములు ఎన్ని ఉన్నాయి?

ఆ. ప్రస్తుతం వాటిలో ఎన్ని ఉపయోగంలో ఉన్నాయి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు):-**

అ, ఆ . నెల్లూరు జిల్లాలో 20 మార్కెట్ కమిటీ గోదాములున్నాయి. వాటిలో 17 (పదిహేడు) ఉపయోగంలో ఉన్నాయి. ప్రస్తుతం 3 గోదాములు ఖాళీగా ఉన్నాయి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ 17 గోదాములు యూజ్‌లో ఉన్నాయని చెప్పారు. 3 మాత్రం లేవని అన్నారు. నా ఉద్దేశం వారు తప్పు చెప్పారు, 3 మాత్రమే యూజ్‌లో ఉన్నాయి, 17 యూజ్‌లో లేవని, అటుదిటు చెప్పారేమోనని అనుమానంగా ఉంది. నెల్లూరు జిల్లాలో కొన్ని లక్షల టన్నుల ధాన్యం రోడ్ల మీద ఉంది. మంత్రి గారు చెప్పినట్లు 17 గోడౌన్సు యూజ్‌లో ఉంటే వాటి స్టాక్ ఎక్కడ ఉంది? ఎంత ఉంది? ఎప్పుడైనా స్టాక్ ఉంచడం జరిగిందా ఈరోజు వరకూ అనేది తెలియజేయాలి. మాకు 11 మార్కెట్ కమిటీలున్నాయి. ఈ 11లో కొన్నిటికి అకామిడేషన్ లేదు. ఉన్నటువంటి యార్డులు పని చేయని పరిస్థితి ఉంది 20 గోడౌన్సు ఉన్నాయన్నారు. వాటిలో దాదాపు 10 వేల మెట్రిక్ టన్నులు నిల్వ చేసే పరిస్థితి ఉంది. ఈ రోజుకు కనీసం ఒక ధాన్యపు గింజ కూడా వాటిలో నిల్వ చేసిన పరిస్థితి లేదు. ప్లాట్‌ఫారమ్సు లేవు. వెయ్యింగ్ షెడ్సు అసలు లేవు. ఒక్క గోడౌను అయినా కనీసం ఆ రకంగా చేశారా?
ఉ.8.50

వాటిలో వెయింగ్ షెడ్స్ కాని, గ్రేడింగ్ కాని ఏమైనా జరిగే పరిస్థితి వుందా? దాదాపు 20 గోడౌన్స్‌లో కనీసం ఒక్కదాంట్లో కూడా ఆహార ధాన్యాలను నిలువచేయడానికి వీలులేని పరిస్థితి వుంది. ఆహార ధాన్యాలకు బద్ధ శత్రువులైన ఎలుకలు పందికొక్కులకు నిలయాలుగా వున్నాయి. ర్యాట్-ప్రూఫ్ గౌడౌన్ ఒక్కటైనా వుందా నెల్లూరు జిల్లాలో అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

వెంకటాచలంలో దాదాపు 450 మెట్రిక్ టన్నులు నిల్వ చేసే గౌడౌన్ ఒకటుంది. అందులో కనీసం కిటికీలు కాని, తలుపులు కాని లేవు. అక్కడ జూదం, వ్యభిచారం వంటి సంఘ విద్రోహక కార్యక్రమాలు జరుగుతూ వుంటాయి. అనంతసాగరంలో ఒక గౌడౌన్ వుంది. అక్కడ దాదాపు 600 మెట్రిక్ టన్నులు నిలవ చేసే పరిస్థితి వుంటే, అది గాలికి పడిపోయింది. అటువంటివి ఎన్నో వున్నాయి. నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో దాదాపు 300 మెట్రిక్ టన్నులు నిలువ చేసే 5 యార్డులు వున్నాయి. 1200 మెట్రిక్ టన్నులను ఉపయోగించుకునే ప్లాట్‌ఫార్మ్సు వున్నాయి. నాకు తెలిసి కేవలం రెండు మాత్రమే సఫిషియెంట్‌గా పనిచేస్తున్నాయి. ఒకటి కావలి, రెండు సూళ్ళూరుపేట. నెల్లూరు జిల్లాలో ఇటువంటి ప్లాట్‌ఫార్మ్స్‌లో ఎన్నిటికి డ్రైనేజ్ సిస్టమ్ వుంది?

మార్కెట్ కమిటీల మార్గదర్శక సూత్రాలని ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మార్గదర్శక సూత్రాలలో సెస్ వసూలు చేయడానికే ప్రాధాన్యతనిచ్చారు కాని అందులో ....

మేడమ్ స్పీకర్ : మీరు 7 నిమిషాలు ప్రశ్నే వేస్తే, ఆన్సర్‌కు ఎంత సమయం పడుతుంది? వన్ అవర్‌లో 10 క్వశ్చన్స్ కంప్లీట్ చేసుకోవాలి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : మేము ఎంత చిన్న ప్రశ్న వేసినా మంత్రిగారు ఎలాగూ భారీగా, సుదీర్ఘంగా చెబుతారు. అందుకని నేను కూడా కొద్దిగా పెంచాను. రైతు బంధు పథకం క్రింద నిల్వ వుంచే ఆహార ధాన్యాలపై రు.50,000 కు

మించకుండా 75 శాతం వారికి రుణం ఇచ్చే అవకాశం వుంది. ఆ విధంగా రుణం పొందిన వారు నెల్లూరు జిల్లాలో ఎంతమంది వున్నారు?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఉపయోగంలో వున్న 17 గొడౌన్స్‌లో 8 గొడౌన్స్ రైతు బంధు పథకం క్రింద ఉపయోగించుకుంటున్నారు. రెండింటిలో సేల్ ఆఫ్ ఇన్‌పుట్స్ నిల్వ చేయడానికి పెట్టుకున్నారు. 7 గొడౌన్స్‌ను స్టేట్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ వారు, ప్రొక్యూర్ చేసిన ఆహార ధాన్యాలను నిలువ చేయడానికి ఉపయోగించుకోవడం జరుగుతోంది. 3 ఖాళీగా వున్న మాట వాస్తవం. రెండవది, గౌరవ సభ్యులు కొన్ని మార్కెట్ యార్డులలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చెప్పారు. దానిని తప్పనిసరిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. ఎక్కడైనా రిపేర్లు చేయవలసినవి కాని, ఓపెన్ ప్లాట్‌ఫార్మ్స్ కట్టవలసినవి కాని, క్లోజ్డ్ గొడౌన్స్ అదనంగా కట్టవలసినవి కాని వుంటే ఖచ్చితంగా వాటికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మేడమ్ స్పీకర్, మంత్రిగారు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలలో వుండే గొడౌన్స్ గురించి చెప్పారు. వాస్తవానికి ఈ గొడౌన్స్ అన్నీ కూడా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీస్ కంట్రోల్‌లో వుండాలి. వారి సమాధానంలోనే చెప్పారు, వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ వారు నిల్వ చేసుకోడానికి కొన్ని, ఫెర్టిలైజర్స్ నిల్వ చేసుకోడానికి కొన్ని ఇచ్చారని చెప్పారు. అవన్నీ లీజు మీద ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కంట్రోల్‌లో వున్న 17 గొడౌన్స్‌లో అన్నీ ఉపయోగంలో లేవు. ప్రభుత్వం ఈ మధ్య పాలసీ అనౌన్స్ చేసింది. నిన్న డిమాండ్స్‌పైన మంత్రిగారు చెప్పడం జరిగింది. ఎవరైనా రైతులు తమ ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోతే, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గొడౌన్స్‌లో నిలువ చేసి, తద్వారా లోన్ తీసుకునే సదుపాయం వుంది, దానిని రైతు బంధు పథకం క్రింద ప్రవేశపెట్టామని, దానికి నిధులను సమకూర్చామని ఒక పాలసీని చెప్పడం జరిగింది. కాని వున్న గొడౌన్స్ అన్నీ ఇతర డిపార్ట్‌మెంట్స్‌కు లీజుకు ఇచ్చి రైతు బంధు పథకం క్రింద అమలు చేస్తున్నామని అంటే అది ఎంతవరకూ వాస్తవం అనేది ఆలోచించాలి. ఈ రైతు బంధు పథకం క్రింద అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు, నెల్లూరు జిల్లాలో, ఏ ఏ కమిటీ క్రింద ఎంతెంత నిధులను కేటాయించారు?

ఇది వరకు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల నుంచి ఎంత డబ్బును ఇతర డిపార్ట్‌మెంట్లకు బదలాయించారు? నిన్న కూడా నేను ఈ ప్రశ్న వేసాను. మీరు డిమాండ్స్‌లో మాట్లాడమని అంటున్నారు. నిన్న డిమాండ్స్‌లో అడిగితే మంత్రిగారినుంచి నాకు సమాధానం రాలేదు. రైతుల కోసం వుంచిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల సెస్ నుంచి దాదాపు రు.40.00 కోట్లను ఇతర డిపార్ట్‌మెంట్లకు బదలాయించడం జరిగింది. తిరిగి ఆ డబ్బును అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు ఇస్తారా? ఈ సంవత్సరం కూడా రు.11 కోట్లను బదలాయించమని జి.ఒ. ఇచ్చారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్ కమిటీ సెస్ అంతా ఇతర డిపార్ట్‌మెంట్స్‌కు బదలాయిస్తుంటే, ఏ రకంగా రైతులకు న్యాయం జరుగుతుంది?

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలనుంచి సెస్ రూపంలో వచ్చిన రు.40.00 కోట్లను మీరు అదర్ డిపార్ట్‌మెంట్స్‌కు బదలాయించారు. తిరిగి ఆ డబ్బును అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు ఇచ్చే ఆలోచన ప్రభుత్వంలో వుందా? తిరిగి ఈ సంవత్సరం రు.11 కోట్లను అదర్ డిపార్ట్‌మెంట్స్‌కు బదలాయించాలని ఇచ్చిన జి.ఒ.ను విత్‌డ్రా చేసుకునే అవకాశం వుందా?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల సెస్‌ను రైతుల ఉత్పత్తుల మీద కలెక్ట్ చేస్తుంటాము. ఆ ధనాన్ని మళ్లీ రైతుల శ్రేయస్సు కోసం, వారి వ్యవసాయ అవసరాల కోసం వినియోగించడానికి వాడుతున్నాము. ముఖ్యంగా ఈ మార్కెట్ సెస్ ఫండ్స్ నుంచి రైతులు తమ పంటలను మార్కెట్ యార్డులకు తెచ్చుకోడానికి, కొన్నికొన్ని సందర్భాలలో రహదారులు బాగోలేకపోతే, లింక్ రోడ్లు నిర్మాణం చేయడానకి ఖర్చు పెడుతున్నాము.

రైతు బంధు పథకం క్రింద, రైతు తనకు గిట్టుబాటు ధర లేదని భావించినపుడు మార్కెట్ యార్డ్ గొడౌన్‌లోకి తీసుకొచ్చి నిల్వ పెట్టినపుడు ఆ నిల్వలో 75 శాతం రుణం ఇవ్వడానికి అవకాశం కల్పిస్తున్నాము. ఈ సంవత్సరం రు.100 కోట్లను ఆ విధంగా అవైలబుల్‌గా చేయాలని అనుకోవడం జరిగింది. ఎక్కడైనా రైతు మార్కెట్ యార్డ్ కమిటీ గొడౌన్‌కు తీసుకొచ్చి ఈ విధంగా కావాలంటే, లేదని చెప్పడం జరగదు. ఆ విధంగా చర్యలను తీసుకున్నాము. దాంట్లోనే రైతులకు అవగాహన శక్తిని పెంచాలనే ఉద్దేశ్యంతో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో ట్రైనింగ్ ప్రోగ్రమ్స్‌ను కూడా నిర్వహిస్తున్నాము.

సాయిల్ టెస్టింగ్ లాబొరేటరీలను కూడా నిర్వహిస్తున్నాము. అందులో వుండే స్టాఫ్ మెయిన్టెనెన్స్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ భరిస్తుంది, అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాత్రం మన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేస్తాయి. అట్లాగే ప్లాట్‌ఫార్మ్స్, గొడౌన్స్ నిర్మాణం చేయడం కూడా మార్కెట్ ఫండ్స్ నుంచే చేయడం జరుగుతోంది. రైతులు పండించే కూరగాయల అమ్మకానికి రైతు బజార్లు ఏర్పాటు చేసాము. గౌరవ సభ్యులు రు.40 కోట్లు ఇతరత్రా ఖర్చు పెట్టారని అంటున్నారు. అది ఇతరత్రా ఖర్చు పెట్టడం కాదు, యాక్చువల్‌గా ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ లైవ్ స్టాక్ మాన్యువల్స్‌లో చాలా స్పష్టంగా గవర్నమెంట్‌కు అధికారాలు వున్నాయి. సెక్షన్ 15 లో " Such other purposes as may be specified by the Government by general or special order. " అని క్లియర్‌గా వుంది.

ఉ.9.00

చాలా క్లియర్‌గా ఉంది. సెంట్రల్ మార్కెట్ ఫండ్స్‌ని వేటికి వినియోగించాలన్నది Section 16 clause 2, sub clause 4 clearly says " Such other similar or allied purposes as may be specified by the Government by general or special order. " రెయిన్ ఫెడ్ ఏరియాల్లో వాటర్ హార్వెస్టింగ్ జరగాలని, వర్షపు నీరు వాగుల నుండి సముద్రములోకి పోయేట్లు చేయకూడదని, రెయిన్ ఫెడ్ ఏరియాల్లో వాటర్ అబ్జార్షన్ జరగాలని మా ప్రభుత్వం నీరు-మీరు కార్యక్రమాన్ని తీసుకొంది దీని గురించి కొంత డబ్బు ఖర్చు చేయడం జరిగింది. రైతులకు గిట్టుబాటుధర రాక ఇబ్బందులు పడుతున్న సందర్భాలలో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ టేకప్ చేస్తున్నాము. వాటికి తాత్కాలికముగా సెంట్రల్ బ్యాంకు ఫండ్స్ నుండి అడ్వాన్స్ చేస్తున్నాము. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌కి సంబంధించి మళ్లీ కొద్ది నెలల తరువాత ఆ ఫండ్స్ వెనక్కి ఇస్తున్నారు. ఆ విధంగా మార్కెట్ సెస్ రూపములో కలెక్టయిన ఫండ్‌ని రైతుల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

## నెల్లూరు జిల్లాలోని ఈడూరు - కోడూరు చెరువు కట్టపనులు

ప్రశ్న నెం.173(1643-టి)

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) : గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) నెల్లూరు జిల్లా, కోడూరు డబ్ల్యు యు. ఎ. అధ్యక్షుడు 1998లో ఈదూరు-కోడూరు చెరువుగట్టు పనిని చేపట్టి పూర్తి చేయకుండానే మధ్యలో వదలి వేసిన మాట వాస్తవమేనా ?

(ఆ) భారీ వర్షాల మూలంగా గట్టుకు గండి పడితే ఈ ఆయకట్టు క్రింద 7 వేల ఎకరాల భూమి కలిగివున్న చెరువుకు దగ్గరగా, లోతట్టు ప్రాంతములో వున్న రెండు గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం వుందా ?

(ఇ) అయితే, సదరు పనులను ప్రభుత్వం ఎప్పుడు చేపడుతుంది ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు )**

(అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) కీలకమయిన రీచీలలో గట్లను పటిష్టపరిచే పనిని ఇదివరకే చేపట్టడమయింది. అవసరం కాగల తదుపరి పనులను ఎ.పి.ఇ.ఆర్. కార్యక్రమం క్రింద 2000-2002 సంవత్సరంలో చేపట్టడమవుతుంది.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు జిల్లా, కోడూరు డబ్ల్యుయు.ఎ. అధ్యక్షుడు 1998లో ఈదూరు-కోడూరు చెరువుగట్టు పనిని చేపట్టి పూర్తి చేయకుండానే మధ్యలో వదలి వేసిన మాట వాస్తవమేనా ? అంటే అవునండి అని అన్నారు. భారీ వర్షాల మూలంగా గట్టుకు గండి పడితే ఈ ఆయకట్టు క్రింద 7 వేల ఎకరాల భూమి కలిగివున్న చెరువుకు దగ్గరగా, లోతట్టు ప్రాంతములో వున్న రెండు గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం వుందా ? అంటే లేదండి అన్నారు. ఇది చాలా ముఖ్యమైన ట్యాంకు. 7 వేల ఎకరాలు ఆయకట్టు క్రింద ఉంది. ట్యాంకు బెడ్ ఏరియా 3,400ఎకరాలు ఉంది. దీంట్లో 4 కి.మీ. నుండి 7.3 కి.మీ. వరకు బండ్‌ని నీటి సంఘాల అధ్యక్షులు ఓపెన్ చేశారు. మధ్యలో అది పూర్తి చేయకుండా వెళ్లిపోయారు. నేను ఇంట్రస్ట్ తీసుకొని పర్స్యు చేస్తే 4.5 నుంచి 5.2 వరకు 700 మీటర్లువారు బండ్‌ని స్ట్రెంథెన్ చేయడం జరిగింది. మిగతాది వదిలివేశారు. నీరు – మీరు కార్యక్రమం క్రింద ఒకటిన్నర లక్షల రూపాయలు ఇచ్చారు. ఇది తెగిపోతే క్రింద ఉన్న గ్రామాలు ముంపుకి గురయ్యే ప్రమాదం ఉంది. అనేక పర్యాయాలు డిపార్ట్‌మెంట్ వారికి ఈ విషయాలు చెప్పినా వారు పట్టించుకోలేదు. చెరువు గట్టు పనిని పూర్తి చేయడానికి ఒక కోటి రూపాయలు నాబార్డు ఫండ్ క్రిందైనా ఇచ్చి పనులు చేస్తే కానీ ఈ చెరువు గట్టు పూర్తి కాదు. ఈ చెరువు లోతట్టులో ఉన్న 3400 ఎకరాలు, ట్యాంకు బెడ్ ఏరియాలో ఉన్న 800 ఎకరాలు సి.జి.ఎఫ్.ఎస్. ల్యాండ్స్ గానీ, డి ఫామ్ పట్టా ల్యాండ్స్ గానీ ఈ అక్వాకల్చర్ పాండ్స్ ఫామ్ చేశారు. అట్లాగే ఆక్రమణలు కొనసాగుతున్నాయని అధికార్లను పంపించి ఆపించాము.

(అంతరాయం)

అక్కడ ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. నీరు-మీరు కార్యక్రమం ద్వారా నీటిని నిలువ చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కానీ దీనికి విరుద్ధంగా చెరువు లోతట్టు ప్రాంతాలు ఆక్రమణలకు గురౌతున్నాయి. కృష్ణపట్టణం చెరువు మా నియోజకవర్గంలోని లోతట్టు లో మూడు వందల ఎకరాలు ఆక్యుపై చేస్తూ ఉంటే ఆయకట్టుదారులు 1200 ఎకరాల వారు కోర్టుకి వెళ్లారు. కోర్టు సెన్సేషనల్ జడ్జిమెంట్ ఇచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రములో ఉండే చెరువు లోతట్టు ప్రాంతాలు ఆక్రమణలు చేయకుండా చూడాల్సిన ఆవశ్యకత ఉంది.

మేడమ్ స్పీకర్ :- నెల్లూరు వారు అంతా 5 నిమిషాల కంటే ఎక్కువగా సమయం తీసుకొంటున్నారు. కానీయండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- ఇది ముఖ్యమైన సమస్య అధ్యక్షా. Justice B.Sudershan Reddy of A.P.High Court made it clear that the authorities are duty bound to interfere and stop activities like aqua culture to prevent damage to the irrigation system and dismissed the batch of writ petitions filed against the interference by the authorities for the activity taken up in their own land and seeking direction restraining the authorities from interfering with the aqua culture.

మేడమ్ స్పీకర్ :- ఆ జడ్జిమెంట్ కాపీ మంత్రి గార్కి పంపించండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :–ఇది ముఖ్యమైన జడ్జిమెంట్ అమ్మా. లోతట్టు ప్రాంతాలు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలి.

మేడమ్ స్పీకర్ :– కూర్చోండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :–ఒక్క నిమిషం అధ్యక్షా. A similar writ petition filed by the farmer complaining that the irrigation tank was occupied by some persons and they had raised bunds for prawn culture and authorities are not taking action for protecting the tank.

మేడమ్ స్పీకర్ :– కూర్చోండి. కాపీని మంత్రి గార్కి పంపించండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :–అధ్యక్షా, ఈ జడ్జిమెంట్‌ని నేను చదువుతాను. Justice B.Sudershan Reddy said that the court appreciated the action of the District Collector who had made it clear that they may be the owners of the lands but they cannot indulge in any activity, adversely effecting the very existence of the irrigation system and the tank itself. These land owners of the land fall within the tank bed and were free to cultivate lands when they are not submerged but they cannot resort to aqua culture. చెరువు లోపల అక్వాకల్చర్ పాండ్స్ చేసుకోడానికి లేదు. చాలా క్లియర్‌గా జడ్జిమెంట్ ఇచ్చారు. ఇరిగేషన్ అథారిటీలు వారి ఆధ్వర్యములోఉండే చెరువులు, ట్యాంకు బెడ్స్ ఆక్రమణలకు గురౌతుంటే ఎ.ఇ.లు లస్కర్లు, గుమాస్తాలు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. వారిపైన యాక్షన్ ఇనీషియేట్ చేయాలి. అకౌంటబిలిటీ .......

మేడమ్ స్పీకర్ :– మంత్రి గారు మీరు సమాధానం చెప్పండి.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, 1998వ సంవత్సరంలో స్పెషల్ ఫండ్స్ ఇచ్చి ఆ ట్యాంక్ యొక్క బండ్స్‌ని స్ట్రెంథన్ చేయడానికి రూ. 7లక్షల 35వేలు మంజూరు చేయడం జరిగింది. అప్పుడున్న నీటి సంఘం అధ్యక్షుల ద్వారా పనులు చేపట్టడం జరిగింది. వారు పనులను మధ్యలోనే ఆపేశారు. ఒకలక్ష 85వేల రూపాయలు వారు ఖర్చు చేసి ఆ పనులను ఆపేయడం జరిగిందని స్పష్టముగా తెలిపాను. దాని క్రింద ఉన్న రెండు గ్రామాలు మునిగిపోయే అవకాశం లేదు. అయినప్పటికీ, దానిని స్ట్రెంథెన్ చేయాలన్న మాట వారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. మిగిలిపోయిన పనులు వారు చేయలేకపోయినప్పటికీ ఎ.పి.ఆర్.పి. క్రింద దాదాపు ఒకలక్ష 50 వేలతో పనులు చేయడం జరిగింది. నీరు–మీరు కార్యక్రమం ద్వారా ఒక లక్ష 50 వేలు ఇచ్చి పని చేయించడం జరిగింది. ఇంకా మిగిలిన సుమారు నాలుగు లక్షల రూపాయల పనిని ఎ.పి.ఆర్.పి. క్రింద ఇప్పుడు తీసుకోబోతున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు చెప్పినట్లు ప్రత్యేకముగా ఉన్నటువంటి చెరువు బెడ్‌లో కూడా 790 ఎకరాలలో కొంత సాగు చేసుకోవడం జరుగుతోంది. అందులో వంద ఎకరాలు ప్రయివేటు వారికి సొంత పట్టా ఉంది. అంతేకాకుండా 690 ఎకరాలు అక్కడ ఉన్న కో–ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ కి ఇవ్వడం జరిగింది.

ఉ.9.10

అధ్యక్షా, 1982 కన్నా ముందు నుంచే చేయడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. ఆ తరువాత చెరువు బెడ్స్‌లో ఉన్న ల్యాండ్సు వారికి బెడ్సు చేయడానికి, మరియు సాగు చేయడానికి కూడా అవకాశం కొరకు ప్రభుత్వం ద్వారా కలెక్టర్సుకు ఆదేశాలిచ్చాము. ఈరోజు వారు చెప్పినట్లు కోర్టు జడ్జిమెంటునే కాకుండా గతంలో వచ్చిన సుప్రీంకోర్టు జడ్జిమెంటును ఆధారం చేసుకుని ఎక్కడా కూడా చెరువు బెడ్‌ను మార్చడం లేదు. అంతే కాకుండా బెడ్స్ ఉన్న ల్యాండ్సును ప్రొటెక్టు చేయాలని ఒక సమగ్రమైన

కార్యక్రమాన్ని చేపట్టాము. ఈ చెరువు కింద ప్రత్యేకంగా చేపల చెరువులు తవ్వుతున్నారు. దానిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వాటి నివారణ చర్యలు తీసుకుంటున్నాము. తేది. 27-7-2000 న డిపార్టుమెంటు ద్వారా కలెక్టరు గారికి లెటర్ రాసి, వాటిని నివారించవలసిందిగా మేము కోరాము. రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి అక్కడ జరిగే ఈ చేపల సాగును పూర్తిగా నివారణ చేయడానికి, ట్యాంకు బెడ్ కింద ఉన్న వాటిని నివారణ చేయడానికి సకల చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## పాలిథిన్ సంచుల వల్ల పర్యావరణానికి హాని

ప్రశ్న నెం .174(2004 )

సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట) ,కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) , జి.అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో పాలిథిన్ సంచులు వినియోగిస్తున్నందన పర్యావరణం దెబ్బతింటున్నదన్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పరావరణ శాఖ మంత్రి ( శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు ):-**

అ) అవునండీ.
ఆ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి 1999, మార్చి నుండి ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ తయారీ దారుల ప్రతినిధులతో రెండు సార్లు చర్చలు జరిపింది కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ యంత్రాంగ శాఖ 1986, పర్యావరణ (పరిరక్షణ) చట్టం 1986 లో 29 వ చట్టం యొక్క 25 వ విభాగంతో సహా, 3 వ విభాగం (2)వ ఉప-విభాగం, (7)వ ఖండం ద్వారా లభ్యమైన అధికారులను పురస్కరించుకుని 2-9-1999 తేదీగల నెఠఎస్.ఓ. 705 (ఇ) ప్రకటనను జారీ చేసింది 20 మైక్రో తిక్‌నెస్ కంటె తక్కువ వున్న పిగ్‌మెంట్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించ రాదని అందులో ప్రకటించడ మయింది. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియింత్రణ మండలి ఈ విషయంలో ప్రజలను చైతన్య పరచేందుకు శిబిరాలను కూడా నిర్వహించింది కేంద్రప్రభుత్వం జారీ చేసిన ప్రకటన గురించి మునిసిపాలిటీలలోని మునిసిపలు కమిషనర్లు అందరికీ తెలియజేయడమయింది. ఈ విషయాన్ని ప్రభుత్వం చురుగుగా పరిశీలిస్తున్నది.

MADAM SPEAKER: Question No. 175(332) is postponed at the request of the Members.

## దేవాలయ భూముల నుండి వచ్చే ఆదాయాన్ని పెంచుట

ప్రశ్న నెం 176(2087)

సర్వశ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి (నరసన్నపేట) , ఎస్.చంద్రమోహన్‌రెడ్డిః గౌరవనీయులైన దేవాదాయ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులు నామ మాత్రపు రెంటల్సును మాత్రమే చెల్లిస్తున్న విషయం నిజమేనా?
ఆ. ఆరు సంవత్సరాల లీజు కాలం ముగిసిన పిదప దేవాలయ భూములను బహిరంగ వేలం వేయడం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవచ్చునని హైకోర్టు ఇటీవల తన తీర్పులో పేర్కొన్న విషయం నిజమేనా?
ఇ. అయితే దేవాలయ భూముల నుండి ఆదాయాన్ని పెంచుకోడానికి వీలుగా కౌలుదారీ చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ డి. శివరామరాజు ) ః-**

అ. అవునండీ.
ఇ. అవునండీ.
ఇ. అవునండీ.

శ్రీ ఆర్ . ప్రకాశ్‌రెడ్డి ః- అధ్యక్షా, మంత్రి గారు మూడు ప్రశ్నలకు అవునండీ అని సమాధానం ఇచ్చారు. అయితే నేను వారినడిగేది, నామ మాత్రం కౌలుతో ఇచ్చిన భూమిని కౌలుదారులు ఇతరులకు అమ్ముకునే సందర్భాలున్నాయి. అవి మీ దృష్టికి వచ్చాయా? ముఖ్యంగా రామప్ప దేవాలయానికి సంబంధించిన భూములను కూడా అమ్మారు. అది మంత్రి గారి దృష్టికి వచ్చిందా? వస్తే తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. అదే విధంగా ఇప్పటి వరకూ మరెన్ని దేవాలయ భూములకు సంబంధించిన ఎన్ని ఎకరాలు అమ్మారు? దాని వల్ల వచ్చిన డబ్బును దేవాలయాలకే ఉపయోగించడం జరిగిందా లేక వేరే డెవలప్‌మెంట్సుకు ఉపయోగించడం జరిగిందా మంత్రి గారిని చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు ః- అధ్యక్షా, ఎ,బి,సి మూడు ప్రశ్నలకు అవునండీ అని సమాధానం ఇచ్చాను నిజమే. దేవాదాయ భూములు వారు చెప్పినట్లు గానే ఆక్రమణలకు గురయ్యాయి. ఎక్కడైనా సరే అమ్మిన భూముల డబ్బు తప్పకుండా సంబంధిత దేవాలయాలకు ఎఫ్.డి.ఆర్.లుగా జమ చేస్తున్నాము. రెండు నిముషాలు టైమిస్తే, వారడగని వాటికి కూడా సమాధానం సభకు తెలియజేయడం జరుగుతుంది. దేవాదాయ ఆస్తులు ఎన్నో అన్యాక్రాంతం అయ్యాయి. 27-12-1998న గుంటూరు జిల్లాలో

మంగళ గిరికి చెందిన 8 ఎకరాల భూమికి సంవత్సరానికి రూ.14,000 వచ్చేది, వేలం వేయడం వల్ల రూ.ఒక లక్షా 3 వేల ఆదాయం పెరిగింది. అలాగే తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం ఎమ్మెస్సెన్ చారిటీకి 122 ఎకరాలు భూమి వుంటే, ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.196 కౌలు ఇస్తున్నారు. మేము శిస్తు రూ.200 కడుతున్నాము. అయితే మేమే ఎకరానికి రూ.4 వేసుకుని శిస్తు కడుతున్నాము. అక్కడ చెరకు, అరటి, వేరుసెనగ తోటలు వారు పెంచుకుంటున్నారు. గొల్లపల్లి గ్రామంలో రంగనాధస్వామి దేవాలయం క్రింద 3,401 ఎకరాల భూమి ఉంటే 1600 ఎకరాలు విషయంలో గవర్నమెంటు లొయరు కోర్టుకు వెడితే, తీర్పు అవతల వారికి అనుకూలంగా రాలేదని, వారు సుప్రీంకోర్టుకు వెడితే, వారు ఎకరానికి ఒక బస్తా వేరుసెనగ ప్రతి డిసెంబరు 31న కట్టాలని, లేకపోతే దానికి సరిపడా డబ్బు అయినా కట్టాలని తీర్పు వచ్చింది. ఆ తీర్పును ఏ కోర్టూ కూడా స్వీకరించడానికి వీలు లేదని, 1990లో తీర్పు ఇచ్చారు. అప్పటి నుంచి 2001 వ సంవత్సరం వరకూ వారు ఒక్క గింజను కూడా ఆ 1600 ఎకరాలకు ఇవ్వలేదు. ఏమిటీ దారుణమని చూస్తే, అక్కడ ఉన్న భూములు సస్యశ్యామలం. కోకోనట్ తోటలు, మామిడి తోటలు, అరటి తోటలు సస్యశ్యామలంగా ఉన్నాయి. పశ్చిమ గోదావరి భూముల కన్నా మంచి భూము లివి. దాని మీద మాకు రూ.3 కోట్ల 6 లక్షల రూపాయలు బకాయి పడ్డారు. ఖచ్చితంగా దానిని వసూలు చేసితీరుతాము. దీనిలో పెద్దపెద్ద వారంతా ఉన్నారు. 130 ఎకరాల వారు, 110 ఎకరాల వారు, 90 ఎకరాల వారు ఉన్నారు.

అలాగే భద్రాచలం శ్రీరామచంద్రమూర్తికి ఎవరో పురుషోత్తమ దాసు అనే వారు 1878లో 917 ఎకరాలు ఇస్తే, ఇంతవరకూ శిస్తు కట్టలేదు. సభ్యులు చక్కని ప్రశ్న వేశారు. దేవాదాయ శాఖ గురించి గౌరవ సభ్యులకు తెలియజేయాలనే ఉద్దేశం తప్ప మరొకటి కాదు. మా డిపార్టుమెంటును కొంచెం ఎలర్టు చేసి పని చేయిస్తే, విజయవాడ కనకదుర్గమ్మ భూములను వేలం వేస్తే నిరుడు రూ.25 లక్షలు వచ్చింది. ఇప్పుడు రూ.90 లక్షలు వచ్చింది. అలాగే ద్వారకా తిరుమలలో గత సంవత్సరం రూ.48 లక్షలు వస్తే ఇప్పుడు రూ.80 లక్షలు వస్తోంది. అలాగే పెనుగంచిప్రోలులో రూ.40 లక్షలు వచ్చింది. ఇలాగే ఈ దేవాలయాలలో ఒక ప్రక్కన ఆస్తులు పెంచుతున్నాము. 1956 టెనెన్సీ యాక్టు అడ్డు పెట్టుకుంటున్నారు. ఈ భూములను దాతలు శతాబ్దాల క్రితం ఇచ్చారు. అప్పుడు శిస్తు ఒక బస్తాయో రెండు బస్తాలో వుండేది. ఇప్పుడు అదే యాక్టును అడ్డు పెట్టుకుంటున్నారు. మేము చిన్నకారు సన్నకారు రైతులకు అన్యాయం చేయము. ఏమైనా సరే సుప్రీంకోర్టులో తీర్పు తెచ్చుకుంటాము. ఈ టెనెన్సీ యాక్టులో మాకు ఎమెండుమెంటు అవసరం లేదు. ఒకసారి పబ్లిక్ సాక్ష్యం ఇస్తే చాలు. కాబట్టి, మా కమిషనరు ఎండోమెంట్సు, సెక్రటరీ, నేను కూడా స్వయంగా సుప్రీంకోర్టుకు వెళ్లి మా కేసులను హేండిల్ చేసి, ఈ విధంగా దేవాలయ ఆస్తులను ఖచ్చితంగా రక్షిస్తున్నామని సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ విషయంలో తమరి సహాయం కావాలని, ఎవరి నియోజకవర్గాలలో వారు కొంచెం సహకారం చేస్తే, ఖచ్చితంగా దేవాలయ ఆస్తులకు సరైన వకాల్తా తీసుకుని, ఉత్తేజకరంగా ఈ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా దేవాలయాలను తీర్చిదిద్దుతాము.

శ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి :- అధ్యక్షా, నేనడిగిన వాటికి సమాధానం రాలేదు. కౌలు తీసుకున్న భూములను కౌలుదారులు ఇతరులకు అమ్మిన సందర్భాలు మీ దృష్టికి వచ్చాయా అని అడిగేను. దానికి సమాధానం రాలేదు. రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయం వరంగల్ జిల్లాలో ఉన్నాయి. వాటికి సంబంధించిన భూముల విషయంలో సమాధానం కావాలని అడిగేను. అలాగే, చెన్నూరు నియోజకవర్గంలో బల్మిడి దేవస్థానం, అలాగే నర్సంపేట దేవస్థానం భూములు అమ్మకానికి పెట్టారని మీ దృష్టికి వచ్చిందా? వాస్తవాలను అడిగేము. వాటికి సమాధానం కావాలి. ఇంతవరకూ దేవస్థానం భూములు ఎన్ని ఎకరాలు అమ్మేరు? ఆ వచ్చిన డబ్బును దేవస్థానానికి కాక, ఇతర కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారా దయచేసి మంత్రి గారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ డి.శివరామరాజు: అధ్యక్షా, వారు అడిగిన సప్లమెంటరిస్ దాని వివరాలు సరిగా నా దగ్గర లేవు అవి తెప్పించుకొని వారికి ఇస్తాను. ఈ డబ్బు అంతా ఇతరత్రా ఖర్చు పెడుతున్నారు అంటే మానవసేవే మాధవసేవ. గౌరవ ముఖ్యమంత్రిగారిని పొగడం కాదు కాని వారు ఖచ్చితంగా భూములను పబ్లిక్‌గా వేలం వేయమని మాకు వార్నింగ్ ఇచ్చారు. కాబట్టి లీజ్‌కు ఇచ్చే వ్యవహారం, చవగ్గా అమ్మే పద్దతులు చచ్చినా చేయం, మీకు ఎటువంటి అనుమానం అక్కరలేదు. పబ్లిక్ ఆక్షన్ ద్వారానే ఎక్కువగా డబ్బులు రాబట్టడానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి: అధ్యక్షా, సి, ప్రశ్న, అయినచో, దేవాలయ భూముల నుండి ఆదాయాన్ని పెంచుకొనుటకు వీలుగా కౌలుదారీ చట్టానికి సవరణ చేయడానికి సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా? అన్నప్పుడు మంత్రిగారి సమాధానంలో అవునండి అన్నారు. ఇప్పుడు సమాధానం చెబుతూ జస్టు పబ్లిక్ ఆక్షన్‌కు పర్మిషన్ వస్తే చాలు చట్టాన్ని సవరించవలసిన అవసరం లేదని చెప్పారు. మంత్రిగారు దానిని క్లారిఫై చేయాలని చెప్పి అడుగుతున్నాను. హైకోర్టు 1996లో ఎవరైనా సరె దేవస్థానం పొలాలయొక్క కౌలు దారులు 6 సంవత్సరాలు దాటిన తరువాత డిపార్టుమెంటు భావిస్తే పబ్లిక్ ఆక్షన్ పెట్టేది లేదు లీజ్ హెన్‌హ్యాన్స్ చేసి ఎక్స్‌టెండ్ చేసే పవర్సు ఉన్నాయని చెప్పి జడ్జిమెంటు వచ్చింది. ఆ తరువాత దేవస్థానంయొక్క పొలాల లీజ్‌ను డిపార్టుమెంటు వాళ్లు పెంచారు. ఇప్పుడు 5,6 కోట్ల రూపాయల ఆదాయం పెరిగింది. మొత్తం రాష్ట్రంలో 20 కోట్ల రూపాయలు లీజ్ రావడం లేదు. రాష్ట్రంలో ఉండే అన్నీ దేవస్థానం భూములను పబ్లిక్ ఆక్షన్ పెడితే మరొక 200 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని మంత్రిగారికి మీద్వారా తెలియచేస్తున్నాను. ఉదాహరణ చెబుతున్నాను. డిపార్టుమెంటు వాళ్లు ఆదాయం పెంచుకోవాలని ప్రయత్నం చేస్తావుంటే కొంతమంది డిపార్టుమెంటు ఆఫీసర్సు స్టేలు ఇస్తున్నారు. నా నియోజకవర్గంలో ఈదగల్లు గ్రామంలో 40 ఎకరాల మాగాణికి 10 పుట్లు మక్తా వస్తుంది. ఆక్షన్ పెడితే 40 పుట్లు మక్తా వచ్చింది. 100 ఎకరాల మెట్ట భూమికి సంవత్సరానికి 3 వేల రూపాయలు ఇస్తున్నారు అంటే ఎకరానికి 30 రూపాయలు. సంవత్సరాల తరబడి వాళ్లు అనుభవిస్తున్నారు. దానిని ఆక్షన్ పెడుతుంటే జాయింట్ కమీషనర్ ఎండోమెంట్సు వచ్చి స్టే ఇచ్చారు. దానిని ఆపివేశారు . వాళ్లు టెనెన్సీ యాక్టు క్రింద కోర్టుకు వెళ్లారు. కొన్ని దశాబ్దాల నుంచి 100 ఎకరాలకు సంవత్సరానికి 3 వేల రూపాయలే మక్తా కడుతూవుంటే ఆ ఫీసర్ ఎట్లా స్టే ఇస్తున్నారని నేను ప్రశ్నిస్తు న్నాను.
డిపార్టుమెంటు వాళ్లు ఇర్రెగ్యులర్‌గా ఆలోచించకుండా స్టేలు ఇవ్వకుండా ఏ చర్యలు తీసుకుంటారని నేను అడుగుతున్నాను.

డా. జి.కుతూహలమ్మ (వెపంజరి) :అధ్యక్షా, దేవాదాయశాఖ మంత్రిగారు మానవసేవయే మాధవసేవ అని చెప్పారు. మానవసేవ చేసేటప్పుడు మాధవసేవ వదిలివేసి దేవుడి ఆస్తులన్నీ కూడా మానవులే తీసుకొని వివిధ రూపాలలో రైతులకు తక్కువగా కౌలికి ఇచ్చారు. తక్కువ కౌలికి చేస్తూ వాళ్లు సొంతం చేసుకుంటున్న ఎకరాలు మొత్తం జిల్లాల వారిగా ఇవ్వవలసిన అవసరం ఉన్నది అదే విధంగా దేవాలయ ఆస్తులను రక్షించేదానికి ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నటు తెలిసింది అది ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? కొన్ని దేవాలయాల్లో అక్కడ ఉన్నవాళ్లే బినామీ పేర్లతోటి వేలం వేసుకొని వాళ్లే తీసుకొని అనుభవిస్తున్నారు. వీకర్ సెక్షన్ వాళ్లు వేలంపాటలో పాల్గొనే అవకాశం లేకుండా చేస్తు న్నారు. ఉదాహరణకు మా నియోజకవర్గంలో నరసింగరాయన్నపేట గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం ఉంది. అక్కడ భక్తులు విరాళంగా ఇచ్చిని భూములు ఉన్నాయి. ఆ భూములను దళిత వర్గాలకు చెందిన చేసుకుంటున్నారు. ప్రభుత్వ చట్ట ప్రకారం 6 సంవత్సరంలు పాటు వరుసుగా తీసుకుంటే వాళ్లకే చెందే విధంగా వేలంపాట ద్వారా విక్రయిస్తామని ఉన్నది. కాని అక్కడ చూస్తే వీళ్లు చూస్తే వేలంపాటలో పాల్గొనే అవకాశం లేకుండా పరిస్థితులు ఉన్నాయి.

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడగండి.

డా.జి.కుతూహలమ్మ: అధ్యక్షా, బలహీనవర్గాలకు సంబంధించినది దేవుడి భూమి, మానవసేవే మాధవసేవ అన్నారు. దళితులు మానవులు కాదా? దేవుడి భూమి వాళ్ల సాగులో ఉన్నది, వాళ్లకి అప్రమంగా ఇవ్వమనడం లేదు. వాళ్లసాగులో వుంటే వేలంపాటలో వాళ్లు పాల్గొనే దానికి అవకాశంలేని పరిస్థితులు అక్కడ కల్పిస్తున్నారు. అందువల్ల ఆలయ కమిటీల ఉన్నాయి కదా ఆ కమీటీల మీద ఏమైనా చర్య తీసుకొంటారా? ఆ కమిటిలకు అధికారులుగా ఉండే వాళ్ల మీద చర్య తీసుకుంటారా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె.దయాకరరెడ్డి (అమరచింత) :అధ్యక్షా, దేవాలయ భూములను రక్షించే బాధ్యత అందరి మీద ఉన్నదని మంత్రిగారు అప్పీలు చేశారు. నియోజక వర్గాల వారిగా దేవాలయ భూముల వివరాలు మాకు పంపిస్తారా? ఈ భూములను రక్షించాల్సిన శాఖ నిర్వీర్యం అయిపోతున్న మాట వాస్తవమేనా? దీనిని పూర్తిగా పటిష్టవంతం చేసే దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?
ఉదాహరణకు నా నియోజకవర్గంలో 1700 ఎకరాల దేవాదాయ భూమి నేను మంత్రిగారికి ఇచ్చాను. వారు ఆర్డర్సు కూడా ఇస్యూ చేశారు. ఇప్పటి దాకా 1700 ఎకరాల భూమి ఎక్కడ ఉన్నదో కూడా మంత్రిగారికి తెలియదు . నేను రమ్మన్నా వారు వచ్చే పరిస్థితిలో లేరు . ఒక్క అధికారి కూడా వచ్చి ఆయొక్క భూములను రక్షించే పరిస్థితి లేదు. కాబట్టి దీనిని పటిష్టవంతం చేయడానికి తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎం .ధర్మారావు (హనుమకొండ) : అధ్యక్షా, హనుమకొండ పట్టణం నడిబొడ్డున సుప్రసిద్ధమైన సిద్దేశ్వర ఆలయంనకు సంబంధించి 11 ఎకరాల 34 కుంటలు కోట్లాది రూపాయల విలువగల స్థలం ఉన్నది. ఆ స్థలం అన్యాక్రాంతం అవుతుంటే నేను పర్సనల్‌గా మంత్రిగారిని కలసి లెటరు కూడా ఇవ్వడం జరిగింది. తదుపరి దాని మీద చర్యలు చేపట్టారో మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.శివరామరాజు: అధ్యక్షా, ప్రకాష్‌రెడ్డిగారు కోర్టుకు వెళ్లావా అని అడుగుతున్నారు. కోర్టు విషయంలోనే నేను, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్ పర్సనల్‌గా అటెండ్ అవుతున్నాము. మేము క్రింద వారికి అవకాశం ఇవ్వకుండా మేమే చేయాలని ఉద్దేశ్యంతో సమాధానం చెప్పడం జరిగింది. అన్యాక్రాంత అయిన భూములు దేవాదాయశాఖ అధికారులు వ్యతిరేకంగా తీర్పులు చెబుతున్నారని అన్నారు. స్పెసిఫిక్ కేసులు చెప్పండి ఎవరిని క్షమించి ఊరుకొనేది లేదు. రీజినల్ జాయింట్ కమీషనర్ హోదాలు ఉన్న 2,3 అధికారులను సస్పెండ్ చేశాము. మీకు ఏమి అనుమానం అక్కరలేదు. మీరందరూ సహకరించాలి, సహకరించాలి, సహకరించాలి, ఒక్క ముఖ్యమంత్రిగారో, దేవాదాయశాఖ మంత్రిగారో చేస్తారు అంటే జరిగేదు కాదు. మహానుభావులు దూప, దీప నైవేద్యాలకు ఇచ్చిన భూములు అవి అన్యాక్రాంతం అయ్యేదానికి అకాశం ఉన్నది. ఏ ఒక్కరమో కాపాడలేము. సన్నకారు చిన్నకారు రైతులు విషయంలో మేము ఖచ్చితంగా ఎవరికీ అవకాశం ఇవ్వము. మేము న్యాయం చేసి తీరుతాము. ఆ వివరాలు ఏమైనా వుంటే మాకు ( డా. జి. కుతూహలమ్మను ఉద్దేశించి) వాసి పంపంచవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.
ఉ.9.30

17 వందల ఎకరాలని రెడ్డిగారు చెప్పారు. దీని విషయంలో అప్పుడే చర్యలు మొదల పెట్టాము. వెంటనే కాదు. టెనెన్సీ యాక్ట్ పుట్టింది 1956లో. మా ఆస్తులు పుట్టింది వందల సంవత్సరాల క్రితం. టెనెన్సీ యాక్ట్ నాటికి 1 బస్తా, 2 బస్తాలు ఇచ్చేవారు. కౌలుచ ట్టం రక్షించింది. దాని కోసం ప్రయత్నాలు చేస్తున్నాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్, ఈ శాఖ తరఫున అరగంట చర్చకు అవకాశం ఇవ్వండి. మొత్తం అందరూ పార్టిసిపేట్ చేస్తారు.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం. 177(1974) మెంబర్ రిక్వెస్ట్ మీద వాయిదా వేస్తున్నాను.

## మాస్టర్ హెల్త్ చెకప్ కార్డులను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం.178(1635)

సర్వశ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) , కొండబాల కోటేశ్వర రావు (మధిర) , గద్దె బాబూరావు (చీపురుపల్లి) , శీతంశెట్టి వెంకటేశ్వర రావు (యల్లవరం) , కె. జయరాం (సింగనమల) , ఎస్. చంద్ర మోహన్ రెడ్డి, ఆర్.పి. భంజ్‌దేవ్ (సాలూరు) , డి.వి. బాలవర్ధన రావు (గన్నవరం) , ఎం.వి.వి. సత్యనారాయణ () , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , శ్రీమతి ఆర్ శోభ :- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నామ మాత్రపు ఖర్చుతో ఆరోగ్య పరీక్షలు పొందడానికి సామాన్య మనిషికి వీలు కలిగించే ''మాస్టర్ హెల్త్ చెకప్'' కార్డును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్న మాట నిజమేనా?
ఆ) అయితే, దానిని అన్ని జిల్లాలలో ప్రవేశపెడతారా?
ఇ) అయితే, సదరు పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారు?

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. ఎస్. అరుణ)

అ) అవునండీ
ఆ) అవునండీ. ఈ పథకాన్ని దశలవారీగా ప్రవేశపెట్టడమవుతుంది.
ఇ) ఈ పథకాన్ని హైదరాబాదు, కింగ్‌కోఠిలో గల జిల్లా ఆసుపత్రిలో 21.7.2000 నుండి ప్రవేశపెట్టడమయింది. ఇది విజయవంతంగా కొనసాగుతున్నది. ఆసుపత్రులకు వచ్చే రోగుల అవసరాలను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు నియంత్రణ క్రింద వున్న మిగిలిన జిల్లా ఆసుపత్రులలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టే విషయం పరిశీలనలో వున్నది.

శ్రీ పి. రఘునాథ రెడ్డిః మేడమ్, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని వైద్య విధాన పరిషత్తు హాస్పటల్స్ వున్నాయి? అందులో అన్నిటిలో మాస్టర్ హెల్త్ చెకప్ కార్డ్స్‌ను ప్రవేశపెట్టారు? మిగతా చోట్ల కూడా ప్రవేశపెడతారా? వైట్ కార్డ్స్ వారి నుండి , దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి నుంచి ఎంత డబ్బు వసూలు చేస్తున్నారు? మిగతా వారి నుండి ఎంత వసూలు చేస్తున్నారు? కార్డును ఎన్ని సార్లు వాడవచ్చును? దాని కాలపరిమిత ఎంత? జనరల్ చెకప్‌తో పాటు ఇతర లాబరేటరీ పరీక్షలు నిర్వహిస్తారా? జిల్లా ఏరియాలలో కమ్యూనిటీ హాస్పటల్స్ పని తీరుని కంప్యూటరైజ్ చేసి, వాటికి గ్రేడింగ్ నిర్ణయించాలనే ఆలోచన ఉందా?

డా. ఎస్. అరుణః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు రఘునాథ రెడ్డిగారు అడిగారు. కింగ్ కోఠిహాస్పటల్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ కార్డ్‌ను 21.7.2000లో మొదటిసారిగా ప్రారంభించడం జరిగింది. ఈ పైలెట్ ప్రాజెక్ట్‌ను మొత్తం అన్ని వైద్య విధాన పరిషత్తు

హాస్పటల్స్‌లో కూడా ప్రవేశపెట్టడానికి 4.1.2000న ఆదేశాలు ఇచ్చాము. ముందుగానే హెపటైటిస్, రాబిస్, అనీమియా, క్యాన్సర్ వంటి రోగాలు ముందుగానే తెలుసుకోడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తారు. డయాలసిస్, టి.సి.డి.సి. హెచ్.బి, ఇ.సి.జి., బ్లడ్ టెస్ట్ ఇ.ఎస్.ఆర్, యూరిన్ టెస్ట్, అల్బుమిన్, షుగర్ వంటి వాటి నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. మాస్టర్ హెల్త్ కార్డ్ ద్వారా వచ్చే వారికి రు. 50 వసూలు చేస్తారు. వైట్ కార్డ్ వారి నుండి రు. 10 వసూలు చేస్తారు. ఈ కార్డ్ నాలుగు సార్లు మాత్రమే చెకప్‌కు ఉపయోగించవచ్చును.15 రోజులకు ఒకసారి దీని ద్వారా సౌలభ్యం పొందవచ్చును. Prevention is better than cure అన్నారు. రాష్ట్రంలో ప్రయివేట్ రంగంలో కల కార్పొరేట్ హాస్పటల్స్‌లో గల ఈ సౌకర్యాలను ప్రభుత్వపరంగా కూడా ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రిగారి స్ఫూర్తిని తీసుకుని, ఈ హెల్త్ కార్డ్‌ను మొదటిసారిగా కింగ్‌కోఠి హాస్పటల్‌లో ప్రవేశపెట్టాము. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విధాన పరిషత్ హాస్పటల్స్‌లో ఈ చెకప్ సౌకర్యాన్ని ప్రారంభిస్తాము. ఇ.సి.జి, ఎక్స్‌రే వంటివి సబ్సిడీ రేట్ల మీద చేయిస్తాము. అభివృద్ధి చెందిన దేశాలలో ఈ హెల్త్ చెకప్ కార్డ్స్ సదుపాయం ఉండడం వల్ల ప్రజలలో అవేర్‌నెస్ వచ్చి, తమ డిసీజెస్ ముందుగానే కనుక్కొని ఆరోగ్యవంతులుగా ఉండడానికి వీలువుతుంది. పేద ప్రజలకు ఈ విధానాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వపరంగా వైద్య సేవలు అందించాలని, దీనిని ఇంట్రడ్యూస్ చెయ్యడం జరిగింది.

## తెలంగాణా ప్రాంత పాఠశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్

ప్రశ్న నెం.179(732 ఎస్)

సర్వశ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) , టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) , ఆర్. వెంకట రెడ్డి (సుజాతనగర్) , కె. వెంకట రెడ్డి (నల్గొండ), యన్. రఘువీరా రెడ్డి, డి. శ్రీధర్ బాబు (మంథిని) , డి. ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విద్యాశాఖ ఆంధ్రప్రాంతంలోని ఎయిడెడ్ సెకెండరీ పాఠశాలలకు వర్తించే సహాయక గ్రాంటు నియమాలను, 1963వ సంవత్సరంలో తెలంగాణా ప్రాంతానికి విస్తరించిన విషయం నిజమేనా?
ఆ) అయితే, ఎలాంటి సహాయక గ్రాంటు లేకుండా తమ పాఠశాలలను గుర్తించమని, తెలంగాణా ప్రాంతంలోని ఎన్ని పాఠశాలలు ప్రభుత్వానికి విజ్ఞాపన చేసుకున్నాయి?
ఇ) ఈ విషయంలో ప్రభుత్వంచే రూపొందించబడిన షరతులను తెలంగాణా ప్రాంతంలో ఎన్ని పాఠశాలలు పాటించడం లేదు?
ఈ) హైదరాబాదు, ఆబిడ్స్ వద్ద వున్న మెథడిస్ట్ హైస్కూల్ యాజమాన్యం ప్రయివేటు బిల్డర్లకు ఆ స్కూలు ఆవరణను అమ్మివేయడానికి, విద్యా సంస్థను మూసివేయాలనే దురుద్దేశంతో బోధనా సిబ్బందిని వేధిస్తున్న విషయం నిజమేనా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

అ) అవునండి.

ఆ) 1963-64లో తెలంగాణా ప్రాంతంలో ఎలాంటి సహాయక గ్రాంటు లేకుండా రికగ్నైజ్ చెయ్యమని 18 పాఠశాలలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నాయి. ఆ 18 పాఠశాలలలో హైదరాబాదు జిల్లాలోని 5 పాఠశాలలు1980-81 నుండి సహాయక గ్రాంటును అనుమతించమని కోరాయి.
ఇ) ప్రభుత్వం రూపొందించినట్టి షరతులను ఉల్లంఘించినట్లుగా తెలియచేస్తూ తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలల నుండి ఎలాంటి ఫిర్యాదులు, నివేదికలు అందలేదు.
ఈ) లేదండీ.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, మంత్రిగారు సమాధానమిస్తూ 1963-64లో తెలంగాణా ప్రాంతంలో సహాయక గ్రాంటు లేకుండా రికగ్నైజ్ చెయ్యమని 18 పాఠశాలలు విజ్ఞప్తి చేసుకున్నాయని, వాటిలో 5 పాఠశాలలను 1980-81 నుండి సహాయక గ్రాంటును అనుమతించమని కోరాయని చెప్పారు. అవి హైదరాబాదులోవి అన్నారు. హైదరాబాదులో గల 5 స్కూల్స్ ఏవి? వీటికి గవర్నమెంట్ తరఫున మనం ఇవ్వవలసిన అన్ని సదుపాయాలు ఇచ్చినా, పేదరికంలో గల కుటుంబాల నుంచి చదువుకోవాలని వచ్చిన వారి నుండి అబ్‌నార్మల్‌గా డొనేషన్స్ డిమాండ్ చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? హైదరాబాదులోని నడిబొడ్డులో మెథడిస్ట్ స్కూల్ ఉంది. సుమారు 25 ఎకరాలు, 30 ఎకరాల భూమిని ప్రభుత్వ భూమిని ఈ విద్యాసంస్థకు ఇవ్వడం జరిగింది. కేవలం ఎడ్యుకేషనల్ పర్పస్ కోసం ఇచ్చారు. దురదృష్టవశాత్తు, ఆ ఎగ్జిస్టింగ్ స్కూల్ బిల్డింగ్‌లో గల రూమ్స్ కూల గొట్టి ప్రయివేటు బిల్డర్‌కు ఇచ్చిన మాట వాస్తవమేనా? అయితే దాని మీద ఏం చర్యలు తీసుకున్నారు?

శ్రీ కడియం శ్రీహరిః 1980-81లో 5 పాఠశాలలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వబడింది. అవి సెయింట్ ఫ్రాన్సిస్, సికింద్రాబాద్, హోలీ మేరీ గర్ల్స్ హైస్కూల్, సికింద్రాబాదు, సెయింట్ ఆంథొని, కీస్ హైస్కల్, గర్ల్స్‌ది సికింద్రాబాద్, సెయింట్ జోసెఫ్ తెలుగు మీడియం అప్పర్ ప్రయిమరీ స్కూల్. వీటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చాము. మెథడిస్ట్ స్కూల్ గురించి అడిగారు. అది మంచి విద్యా సంస్థ. రెప్యుటేషన్ ఉంది. యాజమాన్యంలో విబేధాలు వచ్చి, ఆ పాఠశాల పరిస్థితి దయనీయంగా తయారయింది. ఇప్పుడున్న కరస్పాండెంట్ కొంత ల్యాండ్‌ను కమర్షియల్ లీజుకు ఇస్తామని పర్మిషన్‌కు డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ వద్ద అప్లికేషన్ పెట్టుకున్నారు. దాని మీద హైకోర్టుకు పోతే, డైరెక్షన్ వచ్చింది. దాని ప్రకారం కొన్ని గైడ్‌లైన్స్‌తో కరస్పాండెంట్‌కు పర్మిషన్ ఇచ్చాము. ఈ మధ్యన టీచింగ్ స్టాఫ్ వచ్చి దీని మీద నాకు రిప్రజెంట్ చేశారు. మేనేజిమెంట్ ఆ ల్యాండ్‌ను మిస్‌యూజ్ చేస్తోందని, ప్రయివేట్ బిల్డర్ ద్వారా కట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఎడ్యుకేషనల్ పర్పస్ కోసం మాత్రమే ఇచ్చారని కనుక ప్రొటెక్ట్ చెయ్యాలని కోరారు. ఆర్.జె.డి., హైదరాబాద్‌తో ఎంక్వయిరీ చేయించాము. ప్రిలిమినరీ రిపోర్టు వచ్చింది. మేము ఇచ్చిన గైడ్‌లైన్స్ వయొలేట్ చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇచ్చిన పర్మిషన్‌ను అబేయెన్స్‌లో పెట్టి, చర్యలు తీసుకుంటున్నాము. వయొలేట్ చేసిన మేనేజ్‌మెంట్ మీద తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ కడియం శ్రీహరిః 1980-81లో 5 పాఠశాలలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వబడింది. అవి సెయింట్ ఫ్రాన్సిస్, సికింద్రాబాద్, హోలీ మేరీ గర్ల్స్ హైస్కూల్, సికింద్రాబాదు, సెయింట్ ఆంథొని, కీస్ హైస్కల్, గర్ల్స్‌ది సికింద్రాబాద్, సెయింట్ జోసెఫ్ తెలుగు మీడియం అప్పర్ ప్రయిమరీ స్కూల్. వీటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చాము. మెథడిస్ట్ స్కూల్ గురించి అడిగారు. అది మంచి విద్యా సంస్థ. రెప్యుటేషన్ ఉంది. యాజమాన్యంలో విబేధాలు వచ్చి, ఆ పాఠశాల పరిస్థితి దయనీయంగా తయారయింది. ఇప్పుడున్న కరస్పాండెంట్ కొంత ల్యాండ్‌ను కమర్షియల్ లీజుకు ఇస్తామని పర్మిషన్‌కు డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ వద్ద అప్లికేషన్ పెట్టుకున్నారు. దాని మీద హైకోర్టుకు పోతే, డైరెక్షన్ వచ్చింది. దాని ప్రకారం కొన్ని గైడ్‌లైన్స్‌తో కరస్పాండెంట్‌కు పర్మిషన్ ఇచ్చాము. ఈ మధ్యన టీచింగ్ స్టాఫ్ వచ్చి దీని మీద నాకు రిప్రజెంట్ చేశారు. మేనేజిమెంట్ ఆ ల్యాండ్‌ను మిస్‌యూజ్ చేస్తోందని, ప్రయివేట్ బిల్డర్ ద్వారా కట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఎడ్యుకేషనల్ పర్పస్ కోసం మాత్రమే ఇచ్చారని కనుక ప్రొటెక్ట్ చెయ్యాలని కోరారు. ఆర్.జె.డి., హైదరాబాద్‌తో ఎంక్వయిరీ చేయించాము. ప్రిలిమినరీ రిపోర్టు వచ్చింది. మేము ఇచ్చిన గైడ్‌లైన్స్ వయొలేట్

చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇచ్చిన పర్మిషన్‌ను అబేయెన్స్‌లో పెట్టి, చర్యలు తీసుకుంటున్నాము. వయొలేట్ చేసిన మేనేజ్‌మెంట్ మీద తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. నాగేందర్ః ఈ మెథడిస్ట్ టీచింగ్ స్టాఫ్‌కు రెండు సంవత్సరాల నుంచీ శాలరీస్ ఇవ్వడం లేదు. చాలా ఇబ్బంది పడుతున్నారు. మంత్రిగారు కూడా దీని విషయంలో కీన్‌గా ఉన్నారు. యాక్షన్ తీసుకుంటామన్నారు. ఎగ్జిస్టింగ్ బిల్డింగ్ డిస్‌మ్యాంటిల్ చేశారు. దానిని కాపాడాలని కోరుతున్నాను. లోపల గల టాయిలెట్స్‌ను కూలగొట్టారు. విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది. వెంటనే వాటిని కట్టించే ఏర్పాటు చెయ్యాలి. విద్యార్థుల ఇంట్రస్ట్‌ను ప్రొటెక్ట్ చెయ్యండి.

శ్రీ కడియం శ్రీహరిః ఆర్ జె డి ప్రిలిమినరీ రిపోర్టు ఇచ్చారు. ఫైనల్ రిపోర్టును వెంటనే తెప్పిస్తాను. డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్‌ను కూడా పర్సనల్‌గా వెళ్లి చూడమని చెబుతాను. వెరిఫై చేసి, ఎడ్యుకేషనల్ అట్మాస్ఫియర్‌ను కాపాడడానికి, విద్యార్థుల ఎకడమిక్ ఇయర్‌ను కాపాడడానికి అన్ని చర్యలను తీసుకుంటాము.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం. 180(244) మెంబర్ రిక్వెస్ట్ మీద వాయిదా వేస్తున్నాను.

## కృష్ణా జిల్లాలోని చల్లపల్లి గ్రామంలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణము

స్వల్ప వ్యవధి ప్రశ్న సెం. 180-ఎ(2785-ఎన్)

శ్రీమతి జి. మరియ కుమారి (నిడుమోలు) ః గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కృష్ణాజిల్లా, నిడుమోలు నియోజక వర్గం చల్లపల్లిలో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం నిజమేనా?
ఆ) అయితే ఎప్పటి లోగా ఆ అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించడం అవుతుంది?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి జి. మరియ కుమారిః మేడమ్ స్పీకర్, కృష్ణా జిల్లా, నిడుమోలులో చల్లపల్లి హెడ్‌క్వార్టర్స్‌లో ఫైర్ స్టేషన్ కావాలని అడిగాము. డిపార్ట్‌మెంట్ శాంక్షన్ చేసిన తరువాత ఒక ఎకరం స్థలం కేటాయించడం, రు. 50 వేలు కంట్రిబ్యూషన్ కట్టడానికి గ్రామస్థులు సిద్ధపడ్డారు. చల్లపల్లి పట్టణ వాతావరణం అటు గ్రామీణ వాతావరణానికి, ఇటు పట్టణ వాతావరణానికి మధ్యస్థంగా ఉంటుంది. వ్యా పార కేంద్రము. వ్యాపారులు, విద్యార్థులు, రైతులు అంతా 50 వేల దాకా జనాభా ఉంటుంది. చుట్టుప్రక్కల 20,25 గ్రామాల వరకూ గ్రామీణ వాతావరణం ఉంటుంది. వ్యవసాయ పనుల సీజన్‌లో పంటలు, ధాన్యాలు, అపరాలు ఇళ్లలో కానీ, పొలాలలో కానీ ప్రతి రోజూ ఉంటూనే ఉన్నాయి. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం వస్తే అటు 20,25 కి. మి ల దూరంలో మొవ్వ,

ఇటు 30 కి.మి దూరంలో మచిలీపట్నం ఉంది, అక్కడ నుంచి ఫైర్ ఇంజన్ రావాలి. అంత దూరం నుంచి వచ్చే సరికి జరిగే నష్టం జరిగిపోతుంది. కనుక చల్లపల్లిలో ఫైర్‌స్టేషన్ కావాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌ః అక్కడ అవసరాన్ని గుర్తించాము. కాకపోతే కొన్ని సమస్యలు ఉన్నాయి. చాలా వెహికిల్స్ ఇప్పటికే పాతవి అయిపోయాయి. సిబ్బంది కొరత ఉంది. దాని వల్ల ఇవ్వలేకపోయాము. తప్పకుండా కన్సిడర్ చేస్తాము.
ఉ. 9.40

## రాత్రి వేళల్లో సమయం మించిపోయిన తర్వాత నగరంలోని హొటళ్లు – రెస్టారెంట్లను నడుపుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.180 బి(2787 –బి)

సర్వశ్రీ ప్రేంసింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) , కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) , ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) ః గౌరవ నీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) జంట నగరాలలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అర్ధరాత్రి వరకు నడపడానికి అనుమతిస్తున్న విషయం నిజమేనా?
ఆ) అర్ధరాత్రి వరకూ నడపడానికి అనుమతించినందు వలన శాంతి భద్రతల సమస్యలు ఏర్పడుతున్న విషయం కూడా నిజమేనా?
ఇ) వాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటున్నది?

**శ్రీ టి. దేవేందర్ గౌడ్**

అ) అవునండీ
ఆ ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**شری پریم سنگھ راتھوڑ-** ادھیکش مہادیو ہوم منسٹر صاحب نے مان لیاہیکہ دیر رات تک ہوٹلوں کو کھلی رہنے کی اجازت دی گئی ہے- انہوں نے یہہ نہیں بتایاکہ آخر ساری رات بھر کھلی رہنے کی اجازت دی ہے یا کوئی اسپیشل ریزنس ہیں جس کے تحت ان کو تھوڑی دیر کہ لئے زیادہ کھولا رہنے کی اجازت دی گی ہے- میڈم اسپیکر لا اینڈ آڈر کہ لئے انہوں نے کہا کوئی problem نہیں ہے- یہاں پر سبھی لوگ جانتے ہیں کہ ہائی ویلس پر دھابوں کے اندر دار وئیں رات دیر گئے تک کھلی مل رہی ہیں- یہاں شہر کہ اندر آدھی رات سے زیادہ دیر تک ایک ایک دو دو بجے تک آدھے آدھے شٹرس لگا کر خاص طور پر میں جن ہوٹلوں کہ نام لے رہا ہوں کوئی بھی مان لے گا- گرانڈ ہوٹل عابڈس پر ہے آدھی رات کے بعد دو دو تین تین بجے تک ہوٹل چلتی ہے، ہوٹل بہار حیدر گوڑہ میں رات دو بجے تک چلتی ہے وہیں پر میرا گھر ہے میڈم اسپیکر، وہاں پر کھٹھک کر کہ Vehicle پولیس کی آتی ہے- ایک بجے، دو بجے اور اس میں Latest ہارن لگے ہوئے ہیں اور میں رات بھر نہیں سو سکتا ہوں اور وہاں اتنے لڑائی جھگڑے ہوتے ہیں جس کو ہوم منسٹر صاحب نہیں مان رہے ہیں اور کہہ رہے ہیں کہ کوئی لا اینڈ آرڈر problem نہیں ہے- اتنا ہی نہیں میڈم اسپیکر پرواز ہوٹل، عزیزیہ ہوٹل نامپلی، پیراڈائیز سکندر آباد اور RTC کراس روڈ کی جتنی ہوٹلیں ہیں رات کہ ایک ایک دو دو بجے تک کھلی رہتی ہیں- آخر کیا وجہ ہے! کیا قانون کی تحت ان کو پرمیشن دیا جارہا ہے- ان پر چھوٹ کی کیا وجہ ہے، کیا ان پر کوئی دباؤ ہے یا کیا پبلک کو پریشان کرنا ہی اتنا مانر ہے- کبھی بہار حیدر گوڑہ پر میڈم اسپیکر آپ سویرے جاکر دیکھئے، دوپہر میں دیکھئے، آدھی رات کو جاکر دیکھئے راستہ چلنے کو جگہ نہیں ہے اور وہاں پر لوگ کھاپی کر ایکسیڈینٹس کر رہے ہیں، بچے گھروں سے باہر رہ رہے ہیں- ان کہ دورا آپ کیا جواب دیتے ہیں میں آپ کے دورا سرکار سے معلوم کرنا چاہتا ہوں -

**ٹی دیویندر گوڑ-** میڈم اسپیکر ہم لوگ حیدر آباد سٹی میں جملہ ہیں ہوٹلوں کو پرمیشن دئے ہیں- اسکے علاوہ اگر کوئی ہوٹل اگر چلتی ہے تو ہم لوگ اس کہ بارے میں ایکشن لیں گے- اور کچھ ہوٹلوں کا ہم لوگوں کو General Public کی جانب سے Request ہے- میڈم اسپیکر حیدر آباد بہت بڑا شہر ہونے کی وجہہ سے یہاں رات میں لوگ اطراف واکناف کے اضلاع سے آتے اور کچھ رات دیر گئے کی ٹرینوں سے آتے ہیں اس لئے ہم لوگ ان کی Facility کے لئے کچھ ہوٹلس کیلئے پرمیشن دیئے ہیں اور ان بیں ہوٹلس کے علاوہ اور کوئی ہوٹل اگر رات کو کھلی رہتی ہے تو اسکے بارے میں ہم لوگ ضرور ایکشن لیں گے-

**شری پریم سنگھ راتھوڑ -** ایسا نہیں ہو سکتا کہ لوگ دیر سے آرہے ہیں- میں بول رہا ہوں وہاں لا اینڈ آرڈر problem ہو رہا ہے، اگر قانون ہے تو دوسروں کو بھی دیجئے- دوسرے پرانتوں کو بھی کھولنے دیجئے، بی سی کو کیوں؟ لڑائی جھگڑے کے لئے منع کر رہے ہیں لڑائی جھگڑے روز ہو رہے ہیں، وحشاوتری تک ہو رہی ہے وہاں پر آزوبازو کہ سینما ہالس کے لوگ جمع ہو کر کہ جو سینما دیکھ کر گھر کو جانا چاہیئے وہ لوگ ہوٹلوں میں آکر عیش و آرام سے غلط راستے پر چل رہے ہیں -

శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డిః మేడమ్, మిడ్‌నైట్ వరకూ పర్మిషన్ ఇచ్చామన్నారు. బయట నుంచి వచ్చే వారికి ఇబ్బంది కలుగుతుందని ఇచ్చామన్నారు. ఏమయినా నార్మ్స్ ఫిక్స్ చేసి దాని ప్రకారం ఇస్తామని చెప్పారా? దాని ప్రకారం ఎవరు అడిగితే వారికి ఇస్తారా? లేదా బస్‌స్టాండ్స్, రైల్వే స్టేషన్స్ వద్ద ఉండే క్యాంటిన్స్ 24 గంటలు నడపడానికి పర్మిషన్ ఇస్తారా? మిడ్‌నైట్ బిర్యానీ అనీ మిడ్‌నైట్ డిన్నర్ అనీ చాలా ప్లేసెస్‌లో అడ్వర్టయిజ్ చేస్తున్నారు. ఆ రకంగా ఇవ్వదలుచుకుంటే, కాంపౌండ్ వాల్ లోపల గల వాటికి ఇవ్వండి. బేసిక్‌గా వీటి వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. వీటిని బ్యాన్ చేసే ఆలోచన చెయ్యండి. కాదంటే కొన్ని కండిషన్స్ పెట్టి దానిప్రకారం ఇవ్వండి. చాలా అన్‌సోషల్ ఎలిమెంట్స్ అక్కడ జమ అవుతూ ఉంటారు. తెల్లారి 2 గంటల వరకూ, 3 గంటల వరకూ రెస్టారెంట్స్ నడుపుతున్నారు. ఫ్రంట్ ఎంట్రెన్స్ క్లోజ్ చేస్తారు. బ్యాక్ ఎంట్రన్స్ నుండి పెడుతున్నారు. వెహికిల్స్ చూస్తే 200 వరకూ పార్క్ చేసి ఉంటాయి. రోడ్డు మీద డిస్ట్రబెన్స్ చేస్తున్నారు.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, my question to the Hon'ble Minister for Home is that whether it would be right if you have any uniform time frame for all the hotels in Hyderabad twin-cities. For example, theatres are allowed to run second shows which finish their shows only after 12.00 mid night. All the hotels should be closed by 11.00 p.m. The Minister is telling that they have permitted only twenty hotels to run during nights. But, there are so many other hotels which are running through out the night and causing law and order problem. As the police have the discretionary powers with them, why cannot they take action against such hotels.

ఉ. 9.50

You fix the time limit. 12.00 midnight is the reasonable time. After that you may fine them. But you fix the time. 12.00 midnight will be good for all the public and for good policing also.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ స్పీకర్, ఈ హైదరాబాదు సిటీలో ఉన్న హోటల్సు మిడ్‌నైట్ గం .12.00, 1.00ల వరకు ఉంటున్నాయి. ఫుడ్ తినడానికైతే ప్రాబ్లమ్ ఉండదు. కాని కొన్ని హోటల్సులో బార్స్ పేరు మీద పర్మిషన్ తీసుకొని టైమ్ లిమిట్ లేకుండా ఉంటున్నాయి. సికింద్రాబాదులో యాత్రిక్ నివాస్ అనే హోటల్ టూరిజమ్ డిపార్ట్‌మెంట్ వారికి సంబంధించిన దానికి టైమ్ లిమిట్ లేదు. లిక్కర్ ఎనీటైమ్ కన్స్యూమ్ చేయవచ్చు. దానికి స్పెషల్ పర్మిషన్ ఏమైనా ఇచ్చారా? అదేరకంగా మొహిదీ పట్నంలో కొన్ని బార్లు, దాబాలలో లిక్కర్ కన్‌స్యూమ్ చేస్తున్నారు. దానికి స్పెషల్ పర్మిషన్ ఇచ్చారా? వాటికి స్పెషల్ పర్మిషన్ ఏమైనా ఇచ్చారా? ఇస్తే చెప్పమనండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః మేడమ్ ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లు కొన్ని గైడ్‌లైన్సు ఉన్నాయి. బస్‌స్టేషన్సు, రైల్వే స్టేషన్సు, ఎయిర్‌పోర్ట్సు, హాస్పిటల్స్ దగ్గర ఉన్న స్పెసిఫిక్‌గా పర్మిషన్ ఇవ్వడం జరుగుతున్నది. గైడ్‌లైన్సు ఫ్రేమ్ చేయమని చెప్పాను. టోటల్‌గా ఈ విధంగా కాకుండా అప్లై చేసిన వారి క్రెయిటేరియాను దృష్టిలో ఉంచుకొని వారి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? How far it is going to help the people- అని చూడాలి. నియర్ బై లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ ఏమిటి? ఇవన్నీ అనలైజ్ చేసి చేయమని చెప్పడం జరిగింది. ఒవైసీగారు చెప్పినట్లుగా 12 గంటల వరకు ఇన్ జనరల్‌గా అన్ని హోటల్సు పర్మిట్ చేయమని అన్నారు. 12 గంటలు అనే సరికి స్పెసిఫిక్‌గా కొన్ని ప్రాబ్లమ్స్ ఉంటాయని చెప్పడం జరుగుతుంది. ఇంతకుముందు చెప్పినట్లుగా కొన్నిటికి పర్మిషన్ ఇవ్వటం జరుగుతుంది. రూల్సు వాయిలేట్ చేసినట్లయితే పర్మిషన్ క్యాన్సిల్ చేయడం జరుగుతుంది. He rightly pointed out certain things. There may be some collusion between hoteliers and policemen also. I will get it enquired and see that only permitted hotels are continued up to a permitted limit. అదే విధంగా నాగేందర్‌గారు చెప్పినట్లుగా కొన్ని హోటల్సుకు పర్మిషన్ ఇచ్చారు. ఓవర్‌నైట్ అంతా నడుపుతున్నారని అన్నారు. మెంబర్సు చెప్పే వాటిలో కాంట్రడిక్షన్ ఉంటుంది. పర్మిషన్ విషయంలో కొందరు చాలదంటున్నారు, కొందరు ఎందుకిచ్చారని అంటున్నారు. స్పెసిఫిక్‌గా 20 హోటల్సుకు పర్మిషన్ ఇచ్చాము. వారు చెప్పిన దానిలో అది కూడా ఉండి ఉంటుంది. అది వెరిఫై చేసి చేస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, 20 హోటల్సు ఏమిటనే లిస్టు మాకు ఇవ్వండి. మిడ్‌నైట్ డిన్నర్స్ అని, ఎర్లీ అవర్సు గం .3.00 లేక 4.00 ల వరకు నడుస్తున్నాయి. వాటికి పర్మిషన్ ఇచ్చారా? ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్ అని రాత్రి గం .11.00ల నుండి, తెల్లవారే వరకు డాన్సులు నడుస్తున్నాయి.

MADAM SPEAKER: How do you know?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, I have gone there. నేను అక్కడికి వెళ్లడం వల్ల తెలిసింది. మంత్రిగారికి కూడా చెప్పాను. ఫ్యామిలీస్ అయితేనే వెళ్లనిస్తారు. అందుకని నేను ఫ్యామిలీతో వెళ్లి, అక్కడి పరిస్థితులు చూసి వచ్చి చెబుతున్నాను. అక్కడ అన్‌సోషల్ ఎలిమెంట్సున్నాయి. వాటిని ఎలా అరికడతారు? దాని వల్ల యంగ్ పీపుల్ తప్పుడు మార్గాలలో పోయే ప్రమాదం ఉంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, what the Hon'ble Member is mentioning here is diffrent. These are five star hotels. Permission is given to them. Permission is in-built. We need those permissions. We need those hotels to run. I don't know whether rowdy-sheeters are going to five star hotels. It is a news to me. Madam Speaker, through you I want to request the Home Minister to fix a time-frame for the hotels till 12.00 midnight. It will be good for policing and for all the Departments. That time is right time not only for the present twenty hotels, but all the other hotels. It will be good.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా నేను చెప్పింది ఫైవ్ స్టార్ హోటల్సు గురించి కాదు. దేర్ ఆర్ అదర్ రెస్టారెంట్స్. అదర్ డిఫరెంట్ నేమ్స్‌తో ఉన్నాయి. అవి క్లబ్స్, హోటల్సు, రెస్పారెంట్స్ పేర్ల మీద నడుపుతున్నారు. వీటిని కంట్రోల్ చేయాలి. బస్‌స్టేషన్సు, రైల్వే స్టేషన్సు, హాస్పిటల్సు ఉన్న చోట గం .24 లు కామన్ నార్మ్సు పెట్టిఅలా చేయండి. నాకు అభ్యంతరం లేదు.

شری پریم سنگھ راٹھوڑ- ادھیکش مہادیو میں آپ سے صرف ایک ہی پرارتھنا کر رہا ہوں، ابھی منتری جی نے بتایا کہ ریلوے اسٹیشنس کے پاس، بس اسٹانڈس کے پاس، دواخانوں کہ پاس اسپیشل کیسس میں پرمیشن دے رہے ہیں- کیفے بہار کہ پاس کونسا دواخانہ ہے- یہہ کہیں گے اپولو ہے سی ڈی آرہے، ان کے پاس اپنے چھوٹے کینٹین ہیں- میرا گھر وہاں پر ہے اور میں یہاں کا سدسّ ہونے کے ناطے آپ سے مطالبہ کرتا ہوں کہ یہ کیفے بہار کی آپ انکوائری کیجیے- مجھے رات بھر سونے نہیں دے رہے ہیں- وہاں پر جھگڑے ہو رہے ہیں اور اتنے بڑے بڑے سائرن دو دو تین تین بجے تک بجا رہے ہیں- وہاں پر کوئی ہاسپتال نہیں ہے، کوئی ریلوے اسٹیشن نہیں ہے ، بس اسٹیشن نہیں ہے- میڈم اسپیکر آپ میری رکھشا کیجیے، مجھے رات بھر نیند لینے نہیں دے رہے ہیں- وہاں کوئی دواخانہ نہیں ہے، کوئی ریلوے اسٹیشن نہیں ہے اور کوئی بس اسٹیشن نہیں ہے-

---

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః మేడమ్ స్పీకర్, ఇంద్రసేనా రెడ్డిగారికి నిద్రపట్టక ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్‌కి వెళ్లారంట. నిద్ర పట్టడం లేదని, నిద్ర వచ్చేటట్టు చేయండని రాథోడ్‌గారు అడుగుతున్నారు. ఒవైసీగారు మిడ్‌నైట్ గం .12.00ల వరకు నడపాలి అంటున్నారు. ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్ అంటే ఏదో స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పి ఇంద్రసేనారెడ్డిగారు పరుగెత్తికెళ్లారు. అక్కడికి వెళ్లే సరికి డాన్సు, గీన్సు చూశాడని అంటున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః హోమ్ మినిస్టరు గారికి తెలవకపోతే ఎలా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః ఒవైసీగారు చెప్పినట్లుగా కొన్ని హోటల్సుకు 24 గంటలు ఇచ్చాము. నార్మల్‌గా ఎనీ సిటీ ఫైవ్ స్టార్ హోటల్సుకు ఇస్తూ ఉంటాము. నా దగ్గర ఉన్న సెంటర్సు లిస్టు ఇస్తాను. వారు చెప్పిన దానిలో ఇది ఉందేమో చెక్ చేస్తాము. రాథోడ్ గారు నిద్ర పాడౌతుందని అంటున్నారు. వారి నిద్ర పాడుచేసే వారెవరో కనుక్కొంటాను. ఇల్లీగల్ పర్మిషన్ అయితే we will act on it. ఆ విధంగా చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మేడమ్ స్పీకర్, మేము ఇక్కడ సభ్యులుగా ఉండి రెయిజ్ చేశాము. ఏదైనా ఇష్యు రెయిజ్ చేయవలసిన వచ్చినప్పుడు విశ్వాసంతో చెప్పవలసిన అవసరం ఉంటుంది. ఇష్యూ రెయిజ్ చేయగానే ఫైర్ మీకెలా తెలిసిందని అడిగారు. ఈ ప్రశ్న ఇలా వస్తుందని తెలుసు. ఇంతకుముందు 1985-89లో వసంత నాగేశ్వరరావుగారు ఉన్నప్పుడు సిటీలో క్యాబరే డ్యాన్సెస్ నడుస్తున్నాయి అని చెప్పినప్పుడు, అప్పటి స్పీకర్- నారాయణరావు గారు దీని మీద చర్చ జరగడం కాదని, వారి యొక్క పిఏస్‌ను అఫీషియల్‌గా వెళ్లి చూసి రమ్మని పంపించి, రిపోర్టు చేయడం జరిగింది. మీరెందుకు పోయారు? నిద్ర పట్టక పోయారా? అని అడగటం చాలా దురదృష్టకరం . వారు మంత్రిత్వ శాఖలో ఉండి, ఏమి జరుగుతుందో తెలుసుకోకుండా, మేము చెప్పిన సమాచారాన్ని తప్పుగా అర్థం చేసుకోకుంటే నేనేమి చేయలేను. ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్, రెయినీ డ్యాన్సెస్ కూడా జరుగుతున్నాయి. వాటిని కంట్రోల్ చేస్తామని చెప్పమనండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు అంటే పర్సనల్‌గా చాలా గౌరవం ఉంది. ఆయన ఏది చేసినా కంప్లసరీగా చూసిన తరువాత కాని ఏది చేయడు. చూశానని చెప్పారు కాబట్టి ఖచ్చితంగా ఆయన మాటను నమ్ముతాను. అటువంటివి జరగకుండా ఇమ్మీడియట్‌గా చూస్తాను.

(అంతరాయం)

## జీరో అవర్

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః అధ్యక్షా, కడపలో కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. రైతుల షేర్ ధన సహకారంతో ముప్పై వేల మంది రైతులకు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కడపలో నిర్మాణం చేయడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ వల్ల చిన్న సన్నకారు రైతులు అందరూ లాభపడ్డారు. చుట్టుప్రక్కల కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు ప్రాంతాలలో ఉన్న వారు చాలా లాభ పడ్డారు. సుమారు ఏడెనిమిది సంవత్సరాలుగా ఫ్యాక్టరీ నడువకుండా పూర్తిగా మూసివేయడం జరిగింది. గత అసెంబ్లీలో కూడా ఫ్యాక్టరీని నడిపించాలని అడిగాము. దానిని నడిపించడానికి ప్రయత్నం చేస్తామని మంత్రిగారు అస్యూరెన్సు ఇచ్చారు. కాని ఇప్పటివరకు ఆ ఫ్యాక్టరీ నడపడం లేదు. ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని రైతులు చెరకు వేసుకునే వారున్నారు. ఇప్పుడు వారు చెరుకు పంట వేసుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. షుగర్ ఫ్యాక్టరీలో కార్మికులు 350 మంది ఉన్నారు. వారందరికి ఎలాంటి ఆల్టర్‌నేటివ్ ఇంతవరకు చూపించలేదు. మూడు నాలుగువందల మంది ఉద్యోగస్తులు ఈ రోజు కాయగూరలు అమ్ముకుంటూ, రిక్షాలు తొక్కుతూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఐదారు సంవత్సరాల నుంచి జీతాలు లేకపోవడం వల్ల ఆకలి చావులతో బ్రతకలేక నలుగురైదుగురు చనిపోవడం జరిగింది. వారు ఈ రోజు వరకు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. వారు ఇప్పుడు కూడా క్వార్టర్సులో కాపురం ఉంటున్నారు. అక్కడ వారికి కరెంటు లేదు. వారందరికీ వాలంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చే అవకాశం ఇచ్చేది ఏమైనా ఉందా? షుగర్ ఫ్యాక్టరీకి రెండు మూడు కోట్ల రూపాయలు డబ్బులు ఇస్తే ఆ ఫ్యాక్టరీ నడుస్తుంది. కాబట్టి దానిని నడిపిస్తే రైతులు బాగుపడే అవకాశం ఉంటుంది. అది చాలా

పెద్ద ఫ్యాక్టరీ . ఉద్యోగస్తులకు వియార్‌ఎస్ ఇచ్చి అయినా పంపిస్తారా? లేదా ఫ్యాక్టరీని నడిపిస్తే ఉద్యోగస్తులు తిరిగి పనిచేయడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలి. చాలామంది ఆకలి చావులతో చనిపోయారు. దీని మీద ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ప్రొద్దుటూరులో ఒక మిల్క్ ఫ్యాక్టరీ ఉంది. రు. 80లక్షలు రైతులకు డబ్బులు ఇవ్వవలసి ఉంది. ఆ ఫ్యాక్టరీని క్లోజ్ చేయడం జరిగింది. ఉద్యోగస్తులకు వాలంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చారు. రైతులకు బకాయిలు చెల్లించడం లేదు. రెండు మూడు వేల రూపాయలుమొదలుకొని పది వేల రూపాయల వరకు చెల్లించవలసిన అవసరముంది. పాల బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో ఆ అస్యూరెన్సును ఇవ్వడం జరిగింది. దానిని ఆ హామీనినిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవటం జరిగింది. వారికి తగు సమాధానం అందించి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

DR. M.V.MYSOORA REDDY (Kamalapuram) : Madam, I will add something to what the Hon'ble Member said.

మేడమ్ స్పీకర్ః మైసూరా రెడ్డిగారు మీకు చెప్పక్కరలేదు. జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. అదర్ వైజ్ మీరు అనదర్ ఫార్మ్‌లో రండి.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ అప్పుడప్పుడు రూల్సు సడలించాలి.

మేడమ్ స్పీకర్ః ఎలా సడలిస్తానండీః

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్, నేను ఇప్పుడు ఆయన నుండి సమాధానం కోరడం లేదు. సభ్యులు చెప్పిన దానికి కొంచెం యాడ్ చేస్తున్నాను. ఎందుకంటే ఈ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో మిగతా చోట్ల అంతా వియార్‌ఎస్ అమలు చేస్తున్నారు. ఇక్కడ కూడా వియార్ ఎస్ అమలు చేయమని కోరుతున్నాము. కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ సమస్య ఏమిటంటే, ఐడిబిఐ వారు క్లోజ్ చేశారు. కాబట్టి వియార్‌ఎస్ అమలు చేయలంటున్నాము. దీనిని దృష్టిలొ పెట్టుకొని ఐడిబిఐకి సంబంధం లేకుండా వియార్‌ఎస్ అమలు చేయాలని కోరుతున్నాము.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లిః నా నియోజక వర్గంలో ..........

మేడమ్ స్పీకర్ః జీరో అవర్‌లో సెకండ్ మెంబర్ రెయిజ్ చేయకూడదు. జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు. గౌరవ సభ్యులందరూ నేను ఇష్యూ చేసిన బులిటెన్‌ను ఫాలో కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి ః అధ్యక్షా, నా నియోజక వర్గం మామిడికుదురు మండలంలో రక్షిత మంచినీటి స్కీమ్ క్రింద రు.8కోట్లతో మంచినీటి ట్యాంకులు నిర్మాణం చేయడం జరిగింది. ఆ పరిధిలో ఉన్న పదమూడు గ్రామాలకు ఇంటర్నల్‌గా వాటర్ కనెక్షన్‌కు ప్రభుత్వం నిధులు సమకూర్చాలి. ఇప్పుడు వేసిన వరి పంటకు కూడా మంచినీరు లేక పంట పండించుకోవడం కష్టంగా ఉన్న పరిస్థితులలో, మా ప్రాంతానికి త్రాగునీటి సమస్య ఏర్పడింది. మామిడికుదురు లాంటి , కె.గన్నవరం మండలంలోని సుమారు ఇరవై గ్రామాలకు త్రాగునీటి సమ్స్యగ ఏర్పడింది. వెంటనే ప్రభుత్వం త్రాగునీటి సమస్య పరిష్కారం చేయడానికి నిధులు

సమకూర్చి వాటర్ ట్యాంక్సు ద్వారా నీటి సరఫరా చేయడమే కాకుండా, ట్యాంక్సు నుండి ఇంటర్నల్ పైప్‌లైన్ ద్వారా మంచినీటి సరఫరాకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని వెంటనే చేయాలని మీదా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాను.

SRI ASADUDDIN OWAISI ; Madam Speaker, NTPC has sanctioned one power project specially for twin cities and the Minister also has gone on record that the project has been sanctioned at Shankarpally exclusively for twin cities. I want to request the Hon"ble Minister to inform if possible now, or to kindly give it in writing within three days at what stage this project is and when it will start furnctioning. There are rumours that it is taken to Vijayawada or Visakhapatnam. The need of the hour is to have it at Hyderabad because lot of power shortage is there at Hyderabad.

ఉ. 10.10

శ్రీ కె . సుబ్బారాయుడు ః నోట్ చేసుకున్నాను . తప్పనిసరిగా పరిశీలిస్తాను .

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, మత్స్య కార్మికులకు సంబంధించిన విషయం . రాష్ట్రంలో మత్స్య కార్మికులు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు . మృగశిర కార్తె వస్తే దేశ, విదేశాల నుంచి , అన్ని ప్రాంతాల నుంచి వచ్చి మత్స్య కార్మికుల నుండి – హైదిరాబాదుకు వచ్చి చేప మందు తీసుకుంటున్నారు . వీరికి ఎటువంటి భద్రత లేదు రక్షణ లేదు . గత సంవత్సరం బడ్జెట్‌లో 14 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేవలం ఒక కోటి మాత్రమే ఇచ్చారు . నామమాత్రంగా ఇచ్చారు . వారికి, విత్తనాలుగాని, ఇవ్వడం లేదు . వీరు దీనిపై ఆధారపడి వున్నారు. వీరికి ప్రభుత్వం విత్తన సరఫరా చేయవలసిన బాధ్యత వుంది . సీడ్స్ సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది . నదిలో, తీరప్రాంతాలో ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు, వీరికి ఎక్సుగ్రేషియా ఇవ్వని పరిస్థితి వుంది . వారికి ఎక్సుగ్రేషియా ఇవ్వాలి . ఈ రెండు సౌకర్యాలు వీరికి కల్పించాలి . కేంద్రస్థాయిలో మొరారి అనే కమిటిని వేయడం జరిగింది . పడవలు తయారు చేయడానికి వారిని నిషేధించకూడదని ఆ కమిటి చెప్పినా కూడా ప్రభుత్వం వినలేదు . వారికి పడవలు తయారుచేసుకునే అవకాశం మత్స్య కార్మికులకు కల్పించాలి . ప్రైవేటు వారికి ఇవ్వకుండా నిర్ణయించాలి .

శ్రీ ఎన్ . నర్సింహారావుః గౌరవ సభ్యులు చెప్పినదానిని నోట్ చేకున్నాను . తగిన చర్యలు తీసుకుంటాను .

డా . ఎన్. సుధాకరరావు (చెన్నూరు) ః అధ్యక్షా, హెల్తు మినిష్టరుగారికి సంబంధించింది . మా నియోజక వర్గంలో వరంగల్ – చెన్నూరు నియోజకవర్గంలో , తొర్రూరులో వున్న హాస్పిటల్‌ను ఏరియా హాస్పిటల్‌గా మార్చాలి . దానిని కన్‌వర్టుచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . చెన్నూరు నియోజకవర్గంలో తొర్రూరు కేంద్రంగా ఒక్కటే వుంది, అందుకని ఏరియా హాస్పిటల్‌గా చేయాలని అక్టోబరులో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది . సంబంధించిన కార్యదర్శిగారికి కూడా చెప్పడం జరిగింది . ఇక్కడ ఏరియా హాస్పిటల్‌ను త్వరలో స్థాపించడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి . పాలకుర్తికూడా బ్యాకువార్డు ఏరియాగా వుంది . అక్కడ కూడా 30 పడకల హాస్పిటల్ వుంది . అక్కడ మెడికో లీగల్ కేసులు చూడడానికి 50 పడకల సివిల్ హాస్పిటల్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . తొర్రూర్ హాస్పిటల్‌లో వున్న ప్రైమరి హెల్తు సెంటర్‌ను – గత జన్మభూమిలో ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేశారు . మంత్రిగారు ఇనాగరేట్ చేశారు . దీంట్లో క్లినిక్, స్కాన్ మానిటరింగు సెంటరు , లెప్రసి సెంటరు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . నెలకుదురు హాస్పిటల్‌లో లేడీ డాక్టరు పోస్టు ఎప్పుడో క్రియేట్ అయింది . దయచేసి

లేడి డాక్టరును వేయాలని కోరుతున్నాను. నా స్వగ్రామంలో 220 కెవి./132 మరియు 33 కెవి. సబ్‌స్టేషన్ వుంది. అది ఒవర్‌లోడ్ అయింది. కాబట్టి దాని కెపాసిటీ 50 ఎం.వి ఎ. గా పెంచాల్సిందిగా హెల్తు మినిష్టరుగారిని కోరుతున్నాను.

డా ఎస్. అరుణ : గౌరవసభ్యులు చెప్పిన దానిని – తన కాన్‌స్టిట్యుయెన్సిలో హాస్పిటల్స్ గురించి చెప్పారు. నోటుచేసుకోవడం జరిగింది. తప్పకుండా తగిన చర్య తీసుకుంటాము.

శ్రీమతి హైమవతీదేవి శోభ (శృంగవరపుకోట) : అధ్యక్షా, ఎస్.కోట విలేజి సుమారు ఇది మేజర్ పంచాయతి. అయితే ఈ ఊరు మధ్య నుంచి కళింగ గడ్డ అనే ఒక మురుగు కాలువ పోతుంది. దీని వల్ల చుట్టుప్రక్కల ప్రజలందరికి కూడా డీ హైడ్రేషన్ వచ్చి ఎన్నో ఇబ్బంధులకు గురి అవుతున్నారు. దానిని డీసిల్టింగు చేయాలని ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఇది ఇరిగేషన్‌కు సంబంధించింది అనుకుంటున్నాను. కనుక, దయచేసి, మినిష్టరుగారు డీసిల్టింగు చేసి అక్కడ వున్న ప్రజలకు అటువంటి వ్యాధి రాకుండా కాపాడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : నోటు చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకుంటాను.

SMT. P.VARALAKSHMI (Visakhapatnam) : Hon'ble Speaker Madam, the recent earthquake in Gujarat has sent shocks of fear through out the nation. Even before the people could recover from this shock, there were tremors reported from all over the country. Yesterday, there was panic among the people in Visakhapatnam. Last night at about 8.00 P.M., there were tremors in Visakhapatnam. The people struck with fear, many of them ran out of their house fearing collapse of their houses. There was also loud sound and cracks observed in some of the houses. In some houses, the articles kept in the shelves have fallen down. I would like to bring this matter to the notice of the concerned Minister with a request to take preventive measures to avoid another disaster in Andhra Pradesh. I also request the Minister to order for investigation into the matter and ascertain the reasons for this sort of disaster. I thank you for giving me this opportunity.

శ్రీ పి. అశోకగజపతిరాజు : అధ్యక్షా, నిన్న విశాఖపట్నంలో – there was a tremor. This is an aftermath of tremors that have occurred in Andamaan and Nicobar Islands. The epic center is reported there. ఇక్కడికి వచ్చింది. 8.1 అక్కడ జరిగింది. Last night, we got in touch with the control room in Delhi but they could not confirm it. It was stated by them that they have yet to receive information from the seismic monitoring center near Bhopal. We also have contacted N.G.R.I., but they could not tell us about the exact details pertaining to the epi center. There was panic among the people.

(Interruptions)

MADAM SPEAKER: I have given him permission. They sought permission in the morning itself.

SRI P.ASHOK GAJAPATHI RAJU: If they have objections, I have very little to comment on the earthquake.

A situation of panic is prevailing in some localities of Visakhapatnam. We have received reports that 5-6 buildings got cracks in Dronamrajupuram in Pendurthi Mandal. The district administration arranged officials to patrol round the city. They are asking the people not to get panicky through public announcements and electronic media. The Collector visited the effected places last night. Every thing is peaceful in that area. There is a watch on the situation. The town Visakhapatnam has a history of tremors in 1827, 1863, 1870 and in 1927. Under Disaster Management, the Government is taking steps to train both the officials and certain Non Governmental Organizations in the State. There is no way, we

can prevent an earthquake but our response to an earthquake is probably one of the best in the country.

ఉ.10-20

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, స్పెషల్ మెన్షన్.........

MADAM SPEAKER: What is your special mention?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, నిన్న శాసన సభలో మునిసిపల్ బిల్లులపై డిస్కషన్ జరిగిన సందర్భంలో నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ రైట్ ఉందా లేదా అన్న విషయం చర్చకు వచ్చినప్పుడు ఛెయిర్‌లో ఉన్న డెప్యూటీ స్పీకర్ గారు they can vote, they are having equal rights, except to vote for Rajya Sabha అని చెప్పడం జరిగింది.దాని గురించి తమరు రూలింగ్ ఇస్తే బాగుంటుంది. లేకపోతే తప్పుడు సమాచారం బయటికి వెళ్లిపోతుంది. కాబట్టి దానిపై తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: I will examine it.

SRI P.ASHOK GAJAPATHI RAJU: In this matter, I can be of assistance to the Chair. The Article 333 clearly states and places no restriction on the nominated Member of the House. According to the Article 333 of the Constitution, a nominated Member has full rights. But under Article 84 restrictions are there in regard to voting rights for Rajya Sabha.

So, as far as Article 333 of the Constitution is concerned, a nominated Member is having rights as much as an elected Member of this House.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందల) : మేడమ్ స్పీకర్, నిన్నటి నుండి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అన్ని ట్రెజరీలలో ట్రాన్సాక్షన్స్ పూర్తిగా ఆగిపోయాయని సమాచారం వస్తున్నది, ఫోన్స్ వస్తున్నాయి. I presume that the Government has instructed all the treasuries not to make any payments. I would request the Hon'ble Minister for Finance to inform the House as to what exactly is happening. ఆర్థిక ఎమర్జెన్సీ ఏమైనా ఈ రాష్ట్రంలో డిక్లేర్ చేయబోతున్నారా? లేక కేంద్రంలో కుర్చీలు కదులుతున్న దానికీ , దీనికీ ఏమైనా సంబంధాలున్నాయా? ఈ ట్రెజరీ ట్రాన్సాక్షన్స్ ఎన్ని రోజులు స్థంభింపజేస్తారు? రాష్ట్రం యొక్క దివాలాకోరుతనం ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుంది?

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఏ రూల్ క్రింద వారు ఈ విషయం ప్రస్తావించారో నేను తెలుసుకోగోరుతున్నాను.

MADAM SPEAKER: It is a special mention.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారికి, వారి సభ్యులకు మూడున్నర గంటల పేపు చర్చ జరిగినా ఇంకా క్లారిటీ ఇవ్వవలసిన అవసరమున్నట్లుంది. We have not stopped any bills, we are only streamlining.అధ్యక్షా, మనం ఇయర్ ఎండింగ్‌కు వచ్చాము. ఈ సమయంలో ఎక్స్‌పెండిచర్‌ను స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసిన అవసరముంటుంది. ఓల్డ్ సిస్టంలో కొన్ని వందల కోట్ల రూపాయలు బిల్స్‌వస్తుంటాయి. వాటి బర్డెన్ నెక్స్ట్ ఇయర్ మీద పడకుండా స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసివుంటుంది కాబట్టిఈ ప్రయత్నాలు తీసుకుంటున్నాము తప్ప వాటిని స్టాప్ చేయలేదు.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, రాష్ట్రంలోని దాదాపు 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యల గురించి ఇచ్చిన పిటిషన్‌ను తమరికి పంపుతున్నాను

**(పిటిషన్‌ను గౌ.సభాపతికి సమర్పించారు)**

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్ స్పీకర్, అంగన్‌వాడి టీచర్లకు సంబంధించిన సమస్యల గురించి పటిషన్ ఇచ్చారు. వాటి గురించి స్పందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

**( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)**

శ్రీ పి .వేణుగోపాల్ రెడ్డి (రాయదుర్గ్) : మేడమ్ స్పీకర్, మా జిల్లాలో కల్తీ కల్లు త్రాగి చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇంతవరకు చెల్లించలేదు. వారి పిటిషన్‌పై తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

**( పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)**

శ్రీఎన్.రఘువీరారెడ్డి: మేడమ్ స్పీకర్, పుట్టపర్తి సత్యసాయినిలయం లోని పోలీసు స్టేషన్లో బాబుల్ రెడ్డి అనే వ్యక్తి యొక్క లాకప్ డెత్ జరిగింది. దాని కి సంబంధించిన పిటిషన్‌ను తగిన చర్యకోసం తమరికి పంపిస్తున్నాను.

**(పిటిషన్‌ను గౌ.సభాపతికి సమర్పి చారు)**

శ్రీ వై.శివరామి రెడ్డి (ఉరవకొండ) : మేడమ్ స్పీకర్, ఆగ్రో గ్రూప్ కంపెనీ వారు ప్రజలకు ఎంతో డబ్బు బాకీపడి మూసివేశారు. ఇప్పుడు మళ్లీ ఓపెన్ చేస్తున్నారు. కాబట్టి మళ్లీ ప్రజలు మోసపోకుండా ఆ కంపెనీపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ పిటిషన్ ఇచ్చారు. దానిపై తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**(పిటిషన్‌ను గా.సభాపతికి సమర్పించారు)**

**(శ్రీ ఎస్.ఉదయభాను, శ్రీ డి.గోపాల్, శ్రీ పి.లక్ష్మయ్య, ,డా.ఎన్.సుధాకర రావు తమ పిటిషన్లను గా. సభాపతికి సమర్పించారు)**

## ప్రభుత్వ బిల్లు

### 2001 ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి, సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు

SRI CHIKKALA RAMACHANDRA RAO: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER: The Paper to be laid on the Table of the House is deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the G.O.Ms.No.204, G.A. (Ser.A) Department, dt.13-06-2000 containing an amendment to Regulation 17(2) of A.P.Public Service Commission Regulations, 1963, as required under Article 320 (5) of the Constitution of India.

MADAM SPEAKER: Now, the House is adjourned for fifteen minutes for "Tea Break".

(Then the House adjourned at 10.25 A.M. for Tea Break.)

* * *

(సభ తిరిగి ఉదయం గం .11.36 నిముషములకు ప్రారంభమైనది. )

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## సభా కార్యక్ర మము

MADAM SPEAKER: I will postpone the first 304. The second 304 ......

SRI K.R.SURESH REDDY (Balkonda) : We have come prepared on first 304. That may be taken up now itself.

MADAM SPEAKER: I will take it up on Monday. మొదటి 304 సోమవారం టేకప్ చేద్దాం . ఇప్పుడు 11 గంటల 5 నిముషాలు దాటిపోయింది. ఈ రోజు శుక్రవారం అయినందున ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ టేకప్ చేయవలసి వుంది. 304 గురించిన డిస్కషన్ 11.30 కల్లా ఎట్టిపరిస్థితుల్లోను పూర్తి కాదు. అందుకని రెండు 304లు పోస్ట్‌పోన్ చేసి , రూల్ 74 టేకప్ చేసి, 11.30కి ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్‌కు పోదాము. లాస్ట్ వీక్ కూడా ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ కాలేదు. అది కూడా ముఖ్యమైనదే. ఈరోజు ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ టేకప్ చేద్దాము. 74 రూల్ ఒకటి ఫినిష్ చేద్దాము. నేను 304 నిబంధనలు రెండు పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: మేడం రెండవ 304 టేకప్ చేయండి.

మేడమ్ స్పీకర్: 11.30కి పూర్తి చేయగలరా?

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: చేస్తాము. పూర్తికాకపోతే సోమవారం యిస్తారా?

మేడమ్ స్పీకర్: ఇప్పుడు అంటారు, మళ్లా సోమవారం అంటారు. ఇదంతా ఏమిటి?

SRI P. ASHOK GAJAPATHI RAJU: The time includes not only the time the Members take but also the time to be taken by the Minister for reply. Otherwise the whole thing will go one-side. It is not wise. It generates problem. It generates tension.

మేడమ్ స్పీకర్: ఇప్పుడు 11.10 కావస్తోంది. 11.30కి ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్‌కి పోవాలి. 304 తీసుకుంటే సభ్యులు మాట్లాడాలి. మంత్రిగారు రిప్లయ్ యివ్వాలి. టైమ్ సరిపోదు, అందుకని పోస్ట్‌పోన్ చేద్దాము.

డా. యం . వి. మైసూరారెడ్డి: మంత్రిగారిని రిప్లయ్ యివ్వమనండి. మేము క్లారిఫికేషన్స్ అడుగుతాము.

మేడమ్ స్పీకర్: సోమవారం తీసుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య: టైమ్ ఫిక్స్ చేసి, రెండవ 304 ఒకటి తీసుకోండి మేడం .

మేడమ్ స్పీకర్: యటలీస్ట్ 11.45కన్నా పూర్తి కావాలి. పూర్తి టైమ్ మెంబర్సే మాట్లాడడం కాకుండా,మంత్రిగారి రిప్లయ్ కూడా కావాలి. 11. 45కి ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్‌కి పోతున్నాను.
ఉ.11.10

MADAM SPEAKER: Now the second 304 to raise the matter regarding problems related to Gram Sevakas in the State.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, my submission to you is that you kindly fix time limit to raise the matter by the Hon'ble Members and also fix time to give reply by the Hon'ble Minister, otherwise one speaker may go on speaking for four days.

మేడమ్ స్పీకర్ : నరసింహయ్యగారు ఒక్కరే మాట్లాడి పది నిమిషాల్లో పూర్తి చేయాలి. ఆ తరువాత మినిస్టర్‌గారూ రిప్లయ్ ఇవ్వండి. తరువాత మిగతా పార్టీల వాళ్లకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తాను. 11.45 కల్లా రెండవ త్రినాట్‌ఫోర్ ఫినిష్ చేద్దాం .

## 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

## గ్రామ సేవకుల సర్వీసు నియమాల గురించి

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, గౌ.మంత్రిగారు 304కు సంబంధించి సమాధానం ఇచ్చారు. కాని అది అంత స్పష్టంగా లేదు. గ్రామ సేవకులు పడుతున్న వెతలకు, బాధలకు విరుద్ధంగా ఉంది ఆ సమాధానం . అందుకని తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, గ్రామ సేవకుల యొక్క స్థితిగతులు, వారి సర్వీసులకు సంబంధించి విషయాలను ఒకసారి పరిశీలన చేస్తే బాగుంటుంది. నిజాం ప్రభుత్వ హయాం నుండి కూడ ఈ విలేజ్ సర్వేంట్స్ వ్యవస్థ ఉన్నది. వీళ్లు సుమారు 50 వేల మంది దాకా ఉంటారు. ఈనాడు మనం ఏ దళితులను అయితే ఉద్ధరిస్తున్నామని చెపుతున్నామో, ఆ దళితుల్లో 60 శాతం వరకు ఈ గ్రామ సేవకుల్లో ఉన్నారు. ప్రభుత్వం తన సమాధానంలో అనేక జి.ఓ.లు అమలు చేస్తున్నామని చెప్పారు. 1994, 97, 98 సంవత్సరాల్లో జి.ఓ.లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కాని ఏ జి.ఓ.ను అమలు చేశారో చెప్పమనండి. సమాధానంలో ఎక్కడా స్పష్టత లేదు. అందుకని వీళ్లకు సంబంధించి 1994వ సంవత్సరం నుండి ప్రభుత్వం ఎన్ని జి.ఓ.లు ఇచ్చింది, అందులో ఎన్నింటిని అమలు చేస్తున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పుడున్న గ్రామ సేవకులకు పదోన్నతి విషయంలో 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. అయితే ఈ అవకాశాన్ని రాష్ట్రంలో ఏ జిల్లా కలెక్టరు కూడ అమలు చేయడం లేదు. ప్రత్యేకించి 1997 సంవత్సరం తరువాత ఏర్పడిన ఖాళీల్లో మాత్రమే అని చెప్పి మరో చిన్న ప్రొవిజన్ క్రోడీకరించి పెట్టారు. దాని వల్ల ఏమి రాకుండా పోతున్నది. ఈ రిజర్వేషన్ విధానాన్ని ఇంతవరకు అమలుచేయకుండా తొక్కిపెడుతున్నారు. అలాగే గ్రామ సేవకులు తమ విధుల నిమిత్తం సైకిళ్లు కొనుక్కోవడానికి సైకిల్ అడ్వాన్సులు ఇస్తామన్నారు, సైకిళ్లు కొని ఇస్తామన్నారు. ఇంకా కొన్ని జిల్లాల్లో సైకిళ్లు ఇవ్వలేదు. ఎక్కడ ఇవ్వలేదో స్పెసిఫిక్‌గా చెప్పమన్నారు. అయ్యా, సంవత్సరం క్రితమే ఏయే గ్రామాల్లో ఇవ్వడం లేదో స్పెసిఫిక్‌గా చెప్పాను. మీ జిల్లా కలెక్టర్లు ఎవరూ కూడ దాన్ని గురించి పట్టించుకోవడం లేదు. తరువాత ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో గ్రామ సేవకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెప్పాం . మరి మంత్రిగారు సరిగ్గా అర్థం చేసుకొన్నారో లేదో నాకు తెలియదు కాని, ఇంతవరకు దానిని అమలు చేయలేదు. ఆఖరకు, ఆదరణ కార్యక్రమం క్రింద అయినా సైకిళ్లు ఇవ్వమంటే ఇవ్వలేదు.

ఇకపోతే అధ్యక్షా, గ్రామ సేవకులు అందరికంటె ఎక్కువుగా పని చేస్తారు. వి.ఎ.ఓ.లు సగం డ్యూటీని వీరి మీదే పెడతారు. వీళ్లను వి.ఎ.ఓ.ల, ఎం .ఆర్.ఓ. ల ఆఫీసుల దగ్గర కాపలా కూర్చోబెడుతున్నారు. నేను నా నియోజకవర్గంలోని అనేక మండలాల్లో చెప్పాను, వాళ్లు పార్ట్ టైమ్ ఉద్యోగస్తులు అని మీరే చెపుతున్నారు, కాని వారితో ఫుల్ టైమ్ వర్క్ తీసుకొంటున్నారు,దానికి అదనంగా జీతం ఇవ్వమని చెప్పాను. పోనీ దానికి సరిపడ జీతం ఇస్తున్నారా అంటే లేదు. ఎలక్షన్స్ టైమ్‌ల్లో అయితే 24 గంటలూ వాళ్లతో పని చేయించుకొంటున్నారు. అందుకు వారికి అదనంగా ఏదైన డబ్బులు ఇవ్వమని చెప్పాను. చేయనన్నవాడిని బెదిరిస్తారు. బెదరకపోతే వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంతకు ముందే మనం మాట్లాడుకున్నాం . 66, 68, 70 రూ.ల కనీస వేతనాలైనా ఇవ్వండి. ప్రభుత్వం తీసుకొని వచ్చిన కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వమే అమలు చేయకపోతే ప్రభుత్వం తప్పిదం చేసినట్లు కాదా? పార్ట్ టైమ్ వర్కర్స్ అయిన వీళ్లు ఫుల్ టైమ్ చేయమని అంటే, వాళ్ల

మీద కళ్లెరైజేస్తారు. ఇంకొక బాధాకరమైన విషయం ఏమిటంటే, కె.సి. కెనాల్ మీద అటు కడప జిల్లాలోనూ, ఇటు కర్నూలు జిల్లాలోనూ నీటి నిర్వహణకు సంబంధించి గ్రామ సేవకులు పనిచేస్తున్నారు. కడప జిల్లాలో పనిచేసే గ్రామ సేవకులకు సంవత్సర జీతం ఇస్తారు. కర్నూలు జిల్లాలో పనిచేసే వారికి మాత్రం ఆరు నెలల జీతం మాత్రమే ఇస్తారు. కర్నూలు జిల్లా వాళ్లు ఏమి తప్పు చేశారు? వీరి విషయంలో వివక్షత ఎందుకో నాకు అర్థం కావడం లేదు. దీని గురించి మరి మంత్రిగారు అర్థం చేసుకొంటే బాగుంటుంది.

గ్రామ సేవకుల గ్రీవెన్సెస్ తెలుసుకొని పరిష్కరించేందుకు గాను ఆరు నెలలకు ఒకసారి మీటింగ్ కండక్టు చేస్తున్నామంటున్నారు. ఏ రోజు కూడ ఒక్క మీటింగ్‌ను కండక్టు చేసిన దాఖలా లేదు. తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరేదేమిటంటే, కనీసం రాష్ట్ర స్థాయిలో అయినా ఒక గ్రీవెన్స్ రిడ్రెసల్ మీటింగ్‌ను ఒక దానిని కండక్టు చేయండి, అప్పుడు అనేక విషయాలు మీ ముందు, మీ కమీషనర్ ముందు తెలియచేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికీ అధ్యక్షా, ఎం.ఆర్.ఓ.లు కూడ అడ్డగోలుగా గ్రామ సేవకుల్ని దూషిస్తున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. నల్గొండ జిల్లాలోని గుండాల మండల ఎం .ఆర్.ఓ. గ్రామ సేవకుల్ని బాధలకు గురి చేస్తున్నాడని చెప్పి జిల్లా కలెక్టరుకు ప్రత్యేకంగా వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాను. మరి ఆ ఫిర్యాదు మీద ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. గ్రామ సేవకులు విధులకు అందరి కంటె ముందుగా వచ్చి అందరు వెళ్లిన తరువాత వెళ్లిపోతారు. అసలు గ్రామ సేవకులకు సంబంధించి ఖాళీలు ఎన్ని ఉన్నాయి? ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటి వరకు భర్తీ చేస్తారు? ముఖ్యమంత్రిగారు కూడ ఆ మధ్య అన్నారు ప్రతి మూడు వేల మంది జనాభాకు ఒక విలేజ్ సర్వెంటును పెడతామని. తమరి ద్వారా నేను మంత్రిగారికి తెలియచెప్పేదేమిటంటే, అసలు గ్రామ సేవకుల స్థితిగతుల గురించి మంత్రిగారికి పూర్తి అవగాహన ఉందో లేదో నాకు తెలియదు కాని గ్రామంలో ఎక్కడ అన్‌నోన్ డెత్ జరిగిన పోలీసులు వచ్చి గ్రామ సేవకుల్నే నిలదీయడం కళ్లెరజేయడం, విక్టిమైజ్ చేయడం జరుగుతున్నది. ఈ విధంగా గ్రామ సేవకులు ఎన్ని బాధలకు ఓర్చి పని చేసినా, వారికి సరైన పద్ధతుల్లో వాళ్లకు సహాయం చేసే పరిస్థితి కనబడటం లేదు.

మంత్రిగారు సమాధానంలో పార్ట్‌టైమ్ ఉద్యోగులుగా వర్గీకరించబడినట్టి గ్రామ సేవకులకు వైద్య ఖర్చులను చెల్లించడానికి ప్రస్తుత నియమాలలో ఎటువంటి నిబంధన లేదు అని, వీళ్లు తెల్లరేషన్ కార్డ్సుకు మాత్రమే అర్హులు అని చెప్పారు. గౌ.రెవెన్యూ మంత్రిగారు పార్లమెంట్ సాంప్రదాయాలు బాగా తెలిసినవారు, చట్టాల్ని బాగా అధ్యయనం చేసి, క్షుణ్ణంగా తెలుసుకున్నవారు. ఒకసారి కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న విధానం గురించి తెలుసుకొంటే బాగుంటుంది. అక్కడ క్లాస్ ఫోర్ ఎంప్లాయిసీగా ట్రీట్ చేస్తున్నారు. మీరు ఎందుకు చేయరు? వాళ్ల 8 గంటల కంటె ఎక్కువ పనిచేయకుండా చేయడానికి ఏమిటి ఇబ్బంది? వీళ్లు తెల్లరంగు రేషన్ కార్డులకు అర్హులని చెప్పారు. తెల్లరంగు రేషన్ కార్డులున్న వారికి మీరు ఎంత మందికి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు? వారికి ఏ విధమైన ట్రీట్‌మెంట్ ఇస్తున్నారో మనం చూడటం లేదా? ఇది పూర్తిగా బాధాకరమైనటువంటి సమాధానం . మీకు పొద్దస్తమానం సేవ చేస్తున్నాడు. ఎం .ఆర్.ఓ.లకు పూర్తి బాసటగా నిలబడుతున్నాడు. కాబట్టి అతని ఆరోగ్యం గురించి మీకు బాధ్యత లేదా? వాళ్ల గురించి ఆలోచించకుండా, తెల్లరంగు రేషన్ కార్డ్సు ఇస్తామని చెప్పడం ఇంత కంటె దయనీయమైన పరిస్థితి లేదు.

( డా. ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సైకిల్ అడ్వాన్సులు, ఇండ్ల స్థలాల మంజూరు, రెవెన్యూ కార్యాలయాల్లో నైట్ వాచ్‌మెన్‌లుగా పని చేయించడం నుండి గ్రామ సేవకులను వినియోగించుకోవడాన్ని నిషేధించడానికి సంబంధించి మునుపటి ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసే విషయంలో ఎటువంటి మళ్లింపు లేకుండా మునుపు జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లందరికీ ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడమయిందని చెప్పారు. ఇది ఖచ్చితంగా పేపర్ మీద ఉంటున్నది తప్ప, ఏ జిల్లాలోనూ అమలు

కావడం లేదు. మీరు ఏ యే జిల్లాల్లో ఆ ఆదేశాలు అమలు చేస్తున్నారో చెపితే వాస్తవాలు బయటకు వస్తాయి. పదోన్నతి విషయంలో గ్రామ సేవకులకు 20 శాతం రిజర్వు చేస్తున్నామని చెప్పారు. అది కేవలం పేపర్ మీదే తప్ప ఎక్కడా అమలు కావడం లేదు. అది కూడ 1997 సంవత్సరం తరువాత అయిన ఖాళీలకు మాత్రమే వర్తిస్తుందని చెప్పారు .
ఉ.11.20

ఇకపోతే ఇంకొక మాట అంటున్నారు. జిల్లాలలో కలెక్టర్లు పాటిస్తున్న ఈ ప్రభుత్వ ఉత్తర్వుల అమలును హైదరాబాదు లోని భూ పరిపాలన ప్రధాన కమిషనరు నియత కాలికంగా సమీక్షిస్తున్నారు -- అని. ఎక్కడ సమీక్షిస్తున్నారు? ఎవరిని పిలిపించారు? వారికి జిల్లా ఆర్గనైజేషనుంది, రాష్ట్ర ఆర్గనైజేషనుంది. ఎవరినైనా పిలిపించారా? ఇదెట్లా ఉందంటే, వన్‌సైడెడ్‌గా విని, వన్‌సైడెడ్‌గా జడ్జిమెంటు ఇచ్చానన్నట్లుంది. ఎక్కడ చేశారు? మేము కాగితాల మీద రాసిపెడతాము. 'చట్టం తెలియక పోతే క్షమార్హం కాదు'' అని. వారికి చదవు రాదు. చట్టం ఎట్లా తెలుస్తుంది? మరి మీరు హైదరాబాదులో పెట్టామంటే ఎట్లా? రాష్ట్ర నాయకత్వం సంఘానికి ఉంది. వారికి చెప్పాలి. జిల్లాలో సంఘాలున్నాయి, వారికి చెప్పాలి. ఇదంతా కన్నీటి తుడుపుగా ఉంది తప్ప ఎవరినీ ఉద్ధరించే చర్య కాదు.

ఇంకొకటి చెబుతున్నారు, నిర్దిష్ట సంఘటనలుంటే చెప్పమని. అధ్యక్షా, నేనింతకు ముందు నిర్దిష్టంగా వినతి పత్రాల గురించి మంత్రి గారికి చెప్పాను. ఒకటే కోరుతున్నాను, మీరు చెప్పారు, '' పావర్టీని ఇరాడికేట్'' చేస్తామని. చాలా మంచిది. వీళ్లు '' బిలో పావర్టీ లైన్ ''లో ఉన్న వారు. వీరికి సంబంధించి చర్యలు తీసుకుంటే, వీరు 50 వేల కుటుంబాల వారు, మరి వీరంతా మీ వద్ద భాగం కాదా? వీరికి సరైన సౌకర్యాలు కల్పించకపోతే ఎట్లా? వీరంతా రెవెన్యూలో పనిచేసే చిన్న చిన్న వాళ్లన్న సంగతి ఆలోచించాలి.

ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన జీఓలు అమలు చేయాలి. చేసే ముందు అమలు చేయడానికి అధికారులకు గల ఇబ్బందులేవైనా ఉన్నాయా అనేది తెలుసుకోవాలి.

ఇంకొక ప్రధానమైన విషయం ఏమిటంటే, ఆంధ్రా ఏరియాలో వాటాబందీ సిస్టం లేదు. అంటే వారసులు మారే విధానం. కాని ఆ విధానం తెలంగాణాలో ఉంచారు. ఆంధ్రలో రద్దు చేశారు. ఇదేమిటి? అక్కడ లేకపోతే ఇక్కడ కూడా తీసివేయండి, లేకపోతే ఇక్కడా అక్కడా రెండు చోట్లా పెట్టండి. అంతే గాని, అంతా ఒక రాష్ట్రం అన్నాక, ఒకే రాష్ట్రప్రభుత్వం కింద రెండు పద్ధతులేమిటి? వాటాబందీ సిస్టం వల్ల సర్వీసు పూర్తిగా ఉన్నట్లు సర్టిఫికెట్ రాదు. తదుపరి, ప్రమోషను రాదు. మరి ప్రమోషను రాకపోవడం వల్ల అన్యాయం జరిగి, ఎప్పుడూ అతను గ్రామ సేవకునిగానే మిగిలిపోతాడు. కాబట్టి దీనిని ఆలోచించాలని కోరుతున్నాను.

ఇప్పటికైనా సరే, గౌరవ మంత్రి గారు విలేజి సర్వెంట్సును పూర్తిగా అవగాహన చేసుకున్నారా? చేసుకున్నట్లయితే, ఇంకా ఎన్ని ఖాళీలున్నాయి? ఇందులో ఉన్న జీఓలకు సంబంధించి ఎంతవరకూ లాభం జరిగింది? వారి కనీస హక్కులు కాపాడగలుగుతున్నామా? వీటిని ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ మధ్య అనేక రకాల మెమోరాండాలు ఇచ్చారు. వాటిని కూడా చూడండి. వాటిలో వాళ్ల గ్రీవెన్సెస్ ఏమిటో పరిశీలన చేయండి. ఏదైనా కాగితం ఇస్తే, ప్రభుత్వానికి కాగితం వస్తే, దానికి సమాధానం ఉండదు. దీన్ని గవర్నెన్స్ అని ఎట్లా అంటారు? మాట లొకటి, చేత లొకటి. మంత్రి గారిచ్చిన జీఓలు అమలు చేయడంలోను, మంత్రి గారి సమాధానంలోనూ అస్పష్టంగా ఉన్నట్లు కాకుండా, నేను అడిగిన వాటి మీద వివరాలు స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :– అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని విషయాలు లేవనెత్తారు. గవర్నమెంటు ఆర్డర్సులో స్పష్టత లేదని జనరల్‌గా అన్నారు. ఎక్కడ స్పష్టత లేదో డీటెయిల్సు అందించగలిగితే దాని మీద యాక్షను తీసుకోవడం జరుగుతుంది. 1994లో జీఓలు వచ్చేయట, ఇంప్లిమెంటు కాలేదట. అవి కూడా డీటెయిల్సు ఇస్తే I will look into it. ప్రమోషన్సు అసలు ఇవ్వలేదని, దానిని గురించి అసలు గవర్నమెంటు పట్టించుకోలేదని గౌరవ సభ్యులు చెప్పడం అవాస్తవం అధ్యక్షా. మనకు among the village servants దానిలో 282 మందికి ప్రమోషన్సు ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. సైకిల్ లోన్సు పట్టించుకోలేదన్నారు. 9,942 గ్రామ సేవకులకు సైకిల్ లోన్సు అడిగితే, 1,724 శాంక్షను అయ్యాయి. అయితే జనరల్‌గా చెప్పారు, గ్రామ సేవకులు కొందరు ఇళ్లల్లో పెట్టి చాకిరీ చేస్తునారని. గవర్నమెంటు స్ట్రిక్టు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు. స్పెసిఫిక్ ఇన్సిడెంట్సు లిఖిత పూర్వకంగా చెబితే ఖచ్చితంగా వాటి మీద యాక్షను తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

యూనిఫాం సిస్టం కూడా అన్నారు. అది కూడా ఆలోచించవచ్చునని గౌరవ సభ దృష్టికి తెస్తున్నాను. వీరు దాదాపు రాష్ట్రంలో 55 వేల మంది ఉంటారని తమద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను. వీరందరూ పేదవారు, బిలో పావర్టీ లైన్ అన్నారు. వారికి ఇవ్వవలసినవి ఏమిచ్చామో అన్నీ ఈ స్టేట్‌మెంటులో వివరాలు ఉన్నట్లు తమద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను. ఎవరైనా వారి జాబ్ పరిధి దాటి పని చేయిస్తే మా దృష్టికి తీసుకురండి. తగు చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య:– అధ్యక్షా, నేను స్పష్టమైన విషయాలు చెప్పలేదని అంటున్నారు. ఒకటే చెబుతున్నాను. మీరిచ్చిన జీఓ ప్రకారమే ఇళ్ల స్థలాలు, సైకిల్సు ఇస్తామని అన్నారు. అయితే ఎన్ని జిల్లాలలో ఎన్ని ఇచ్చారు అని అడిగితే, రికార్డ్సు లేవంటున్నారు. They are the Government. They must have such data with them. వివరాలన్నీ మా వద్ద ఉందని, చెప్పమంటే ఎట్లా? నేను అడిగేది, వారి యెడల మీకు ప్రేమ ఉంటే, 50 వేల మంది ఉన్నారంటున్నారు, వారిలో ఎంతమందికి ఇచ్చారో చెప్పండి. కెసి కెనాల్, కడప కు సంబంధించి నీరుడు ఉద్యోగులకు జీతాలిస్తున్నారు. కర్నూలులో ఇవ్వడం లేదు. ఎందుకీ వ్యత్యాసం? ఈ నీరుడు ఉద్యోగుల పట్ల ఎందుకు వివక్షత చూపుతున్నారు? ప్రత్యేకంగా చెప్పాను, అనేక రకాలుగా రిటెన్ మెమోరాండమ్సు మీకు, కమిషనరుకు, మాజీ శాసనసభ్యులు రాఘవరెడ్డి గారు ప్రత్యేకించి ఐటెమ్‌వైజ్ ఇచ్చారు. చెప్పండి, మాకు టైము ఫిక్సు చేస్తారా? మాకు చెప్పవద్దంటారా? మా మెమోరాండాలు రిసీవ్ చేసుకున్నారా లేదా? వాటిల్లో అంశాలేమిటి? ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? మెమోరాండాలు రిసీవ్ చేసుకోలేదని చెప్పండి. రాష్ట్ర స్థాయిలో మీటింగు పెట్టారా, లేదా? వారికి రాష్ట్ర కమిటీ ఉంది. రాష్ట్ర స్థాయి సంఘం, జిల్లా స్థాయి సంఘం ఉన్నాయి. వారిని పిలుస్తారా లేదా? చిన్న చిన్న వాళ్ల సంగతి పట్టదా రాజు గారికి? రెవెన్యూకి సంబంధించి ఎటువంటి కలెక్షనూ లేదు. వీరిని పూర్తిగా వాడుకుంటున్నాము.
ఉ.11.30

జన్మభూమిలో వెళ్లినపుడు ఒకసారి చూడండి, వారు ఎన్ని బాధలు పడుతున్నారో, ఎన్నికలలో చూడండి, వారి బాధలు. ఎక్కడో పనిచేయడం లేదని, దేశమంతా పచ్చగా నిమ్మకాయల వాటంగా వుందని చెబుతున్నారు మంత్రిగారు. అందుచేత నేను అడిగిన వాటికి స్పెసిఫిక్‌గా చెప్పాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) : అధ్యక్షా, ముఖ్యంగా ఈ గ్రామసేవకులు సాంఘిక అసమానతలను ఎదుర్కొంటున్నారు. మంత్రిగారు దీనిని గమనించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈ రోజు గ్రామాలలో 'వాడు' స్థాయి నాయకుల నుంచి సర్పంచ్ స్థాయి వరకు, మండలాలలో వుండే అధికారులు ఎవరూ కూడా కనీస గౌరవాన్ని వారికి ఇవ్వడం లేదు,

వారి పట్ల ఉపయోగించే భాష కూడా సక్రమంగా లేదు. 'అరే, సుంకరి ఎక్కడ, వాడిని పట్టుకురండి' అంటారు. ముఖ్యంగా దళితులను, బలహీన వర్గాలకు సంబంధించిన వారిని అవమానాలకు గురి చేస్తున్నారు.

వారికి ప్రభుత్వం ధైర్యాన్ని కలిగించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఒక నోట్ పంపినట్లయితే వారికి ధైర్యం వుంటుంది. వెట్టి చాకిరి గురించి కాని, భాషా ప్రయోగం గురించి కాని, వారిని అవమాన పరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ఒక నోట్ పంపినట్లయితే, వారు సంతోషిస్తారు. వెట్టి చాకిరి చాలా వుంది. గ్రామాలలో జరిగే ప్రతి కార్యక్రమాలలోనూ వారిని ఉపయోగించుకుంటున్నారు. పని బారెడు, జీతం మూరెడు అన్న పద్ధతిలో వుంది. వారి జీతాలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఎం.అయ్యాజి వేమ మానేపల్లి : రెవిన్యూ వ్యవస్థలో గ్రామ సేవకులు 24 గంటలూ పనిచేసే ఉద్యోగస్తులు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారిచేత వెట్టి చాకిరీ చేయించుకుంటోంది. వారికి వి.ఎ.ఒ.లుగా ప్రమోషన్స్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం వారికి ఎంత శాతం ప్రమోషన్లను ఇస్తుంది? మహిళా గ్రామ సేవకులు కూడా వున్నారు. ప్రభుత్వం వారికి ఉచితంగా సైకిళ్లు ఇచ్చే ఉద్దేశ్యం వుందా? లేకపోతే ప్రత్యేకమైన రాయితీలను ఏమైనా ఇస్తుందా తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ (ఇందుర్తి) : అధ్యక్షా, గ్రామసేవకులు ఈ రాష్ట్రంలో దాదాపు 50,000 మంది వుంటారు. ఇది వారి ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం. ఈ ప్రభుత్వానికి వున్న ఘన కీర్తి ఏమిటంటే, కొన్ని ప్రాజక్టులు, స్కీముల పేర్లను మారుస్తూ వుంటుంది. ఈ విషయంలో కూడా వారిని 'గ్రామ సేవకులు' అనే బదులు 'గ్రామ సహాయకులు' అంటే వారి ఆత్మ గౌరవం పెరుగుతుంది. ఎల్.డి.సి.ని జూనియర్ అసిస్టెంట్ అని, యు.డి.సి. ని సీనియర్ అసిస్టెంట్ అని, పబ్లిక్ సర్వెంట్స్ ను పబ్లిక్ ఎంప్లాయీస్ అని, పబ్లిక్ ఆఫీసర్స్ అని మార్చిన విధంగానే, వారికి కూడా డెసిగ్నేషన్ మారిస్తే బాగుంటుంది.

ఈ రాష్ట్రంలో తాము నిద్ర పోకుండా, ఇతరులను నిద్ర పోనీయకుండా చేసే కొందరికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలనూ కల్పిస్తోంది. కాని వీరు, తాము నిద్ర పోకుండా ఇతరులను నిద్ర పుచ్చే పరిస్థితి వుంది. ఇటువంటి వారికి సౌకర్యాలను కల్పించాలి. ఇందులో నూటికి నూరు శాతం దళితులు వుంటారు. వారికి జీతాలను పెంచాలి. వారికిచ్చే జీతాలు కనీసం మినిమమ్ వేజెస్ క్రింద కూడా లేవు. వారికి వైట్ రేషన్ కార్డ్, ఫ్రీ మెడికల్ ఎయిడ్ ఇస్తామని అంటున్నారు. ఆ ఎలిజిబిలిటీ కోసం వారిని రు.10800/- క్రిందకు వచ్చేలా చేస్తారా, లేకపోతే వారికి జీతాలను పెంచుతారా?

కర్ణాటక వంటి ప్రక్క రాష్ట్రాలలో 20% వి.ఎ.ఒ.లుగా ప్రమోషన్లను ఇస్తారు. రాత్రిపూట ఎం.ఆర్.ఒ. కలెక్టర్, ఆర్.డి.ఒ. వంటి అధికారుల ఇళ్లల్లో పని చేస్తున్నారు. వీరికి బాస్‌లు ఎక్కువయ్యారు. గ్రామానికి వి.ఎ.ఒ. నుంచి కలెక్టర్ దాకా ఏ ఆఫీసర్ వెళ్లినా, గ్రామ పంచాయతీ మెంబర్ వెళ్లినా, సర్పంచ్ వెళ్లినా, ఆ గ్రామంలో ఏ యాక్సిడెంట్ అయినా వీరు పని చేయాలి. వారికి ఐడెంటిటీ కార్డులు లేవు, రాత్రిపూట పోలీసుల హరాస్‌మెంట్ ఎక్కువగా వుంటుంది. వీరి సేవలను గుర్తించి, వీరికి తగిన రీతిగా జీతం పెంచి, ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా, ఆత్మ రక్షణ పెంచే విధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని, ఉన్న వేకెన్సీలను భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, ఈ గ్రామ సేవకుల పాత్ర రోజురోజుకూ ఎక్కువైపోయింది. తెలంగాణా జిల్లాలకు సంబంధించి, వారి సేవలు ఏ విధంగా వుంటాయంటే, గ్రామాలలో ఏ ఇన్‌సిడెంట్ జరిగినా, ఎవరైనా ఆ గ్రామంలో కంప్లయింట్ చేసినా, పోలీసులు ఆ కంప్లయింట్ దారుడికి ఒక ఉత్తరం వ్రాసిచ్చి, దానిని గ్రామ సేవకుడికి చూపించి ముద్దాయిని పోలీసు స్టేషన్‌కు పిలిపించుకుని రమ్మని చెబుతారు. వారు అలాగే పోలీసు స్టేషన్‌కు ముద్దాయిని తీసుకువెళతారు. వారు

ఎం.ఆర్.ఒ. ఆఫీసుకు వెళతారు, ఎక్కడ ఏ కార్యక్రమమైనా అక్కడకు వెళతారు, వారికి టి.ఎ., డి.ఎ.ల సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

ఇక రెండో విషయం ఏమిటంటే, గ్రామ సేవకులు వతంతు అయిపోయింది. అక్కడ వున్న వారి ఫామిలీస్‌లో ఇవి ఇస్సాలు, ఇవి అందరికీ రావాలి, ఇస్సాదారుతనం వుండాలనే ఆలోచన రావడంతో అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఎవరైనా గ్రామసేవకులు చనిపోయినపుడు అతని కుటుంబంలో వారికి ఇవ్వాలా, లేక ఇస్సాగా పని చేయాలా అనేది మీరు క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. గ్రామ సేవకులు చచ్చిపోతే, వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలి తప్ప, ఎవరికి పడితే వారికి, ఎం.ఆర్.ఒ.లు, ఆర్.డి.ఒ.లు, దానిని వక్రీకరించి, ఎవరు పోయి అప్లికేషన్ ఇచ్చి, ముడుపులు ఇచ్చినా వారికి ఇచ్చే పరిస్థితి వుంది. ఇంత సేవ చేసే గ్రామ సేవకుడు చనిపోయిన తరువాత వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తే బాగుంటుంది. అట్లాగే వారిలో చదువుకున్న వారికి ప్రమోషన్స్ ఇవ్వాలి. వి.ఎ.ఒ.లుగా ప్రమోషన్ ఇవ్వాలి. ఇది ఎంత వీలైతే అంత సక్రమంగా జరిగేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, అత్యంత దుర్భరమైన జీవితాలను గ్రామ సేవకులు గడుపుతున్నారు. తరతరాలు మారినా, తలరాత మారదు అన్నట్లుగా వున్నాయి వారి జీవితాలు. వారిని గ్రామసేవకులుగా గుర్తిస్తున్నారే తప్ప వారికి యూనిఫాం లేదు, బడితే శరణ్యమైంది. కేరళ, త్రిపుర, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో వారిని ఫోర్త్ క్లాస్ ఉద్యోగులుగా గుర్తించినట్లుగా ఇక్కడ కూడా గుర్తిస్తారా లేదా? అట్లాగే వారికి ఇస్తామన్న యూనిఫాం, సైకిల్ ఇస్తారా లేదా?

1996-97 లో డి.ఎ.ఇస్తామని ప్రకటించినా, ఆ ఇచ్చిన హామీని ఇంప్లిమెంట్ చేయలేదు. ఆ హామీ ప్రకారం ఇచ్చి వుంటే సంవత్సరానికి మీకు ఖర్చవవలసిన రు.8.30 కోట్లు ప్రభుత్వం దగ్గర మూలుగుతోంది. అది ఇస్తారా లేదా? మీరు మాటిమాటికీ స్వర్ణాంధ్ర ప్రదేశ్ అంటూ వుంటారు. కనీసం, దళిత, గిరిజన, బలహీన, అట్టడుగు వర్గాల వారిపై వివక్షత చూపిస్తున్నారంటే, ఇదే మీ స్వర్ణాంధ్రా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలను లేవనెత్తారు. సోషల్ డిస్క్రిమినేషన్ ఇంకా మన దేశంలో వుండి, అది కూడా ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఆఫీసర్స్ చేస్తూ వుంటే, it does not speak well of our Independence. There is nothing that anybody gains by insulting others.

అధ్యక్షా, అసలు ఏదీ చేయలేదు అనడం నిజం కాదని నేను మనవి చేస్తున్నాను. అయితే, they are poor people. There is no doubt about that. In G.O.Ms. No.197, we have increased honorarium from Rs.700/- to Rs.900/- w.e.from 1-4-1999. This has been implemented. I have written it down in my written answer. They have already received four increments and D.A. It was also written down. It must have missed the atention of the Hon'ble Members.

The Hon'ble Members have mentioned that not even one patta was issued which is contrary in the statement. 6985 pattas were issued.

ఉ.11.40

Out of the village servants, qualified- 956 మందిని గుర్తించడం జరిగింది. 282 people have been promoted also. About 9942 people had applied for cycle advance. అసలెవరు పట్టించుకోకుండా ఉన్నారని చెప్పడం నిజానికి సత్యదూరమని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

There is an allegation of they are being used for domestic help. This is not what we have to encourage. Anywhere if there is any specific allegation that so and so has used these unfortunate people in some domestic work, please bring it to our notice. We will definitely act on it. Their duty chart is there. If somebody asked them to do anything over and above their duty chart, please bring it to our notice. We will take action.

Yes Sir, we have received representations. We attended to them and we solved the problems. If anybody wants to meet us at whatever level, we will meet them and interact with them.

CHAIRMAN: Now non-official business.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, 9 వేల మంది సైకిల్స్ గురించి అప్లయి చేస్తే వెయ్యి మందికి ఇచ్చామని చెప్పారు. 50 వేల మందిలో మహిళలు, వృద్ధులు లాంటి కొంత మందిని తీసేసినా, దాదాపు 30 వేల మందికి సైకిల్స్ ఇవ్వడానికి వీలు ఉంది. అందరూ సైకిల్స్ కావాలని కలెక్టరేట్స్ ముందు గోల పెడుతున్నారు. ధరఖాస్తులు రాలేదని చెపితే ఎట్లా ? అన్ కండీషనల్‌గా మీరు సైకిల్స్ సప్లయి చేస్తారా ? లేదా ? మనం గ్రామాలకు వెళితే మొదట ఉండే ఉద్యోగి (మీరు పార్ట్‌టైమ్ అని ముద్దుపేరు పెట్టారు ) ఈ విలేజీ సర్వేంటే కదా. రాత్రిళ్లు దొంగల భయం తదితర అనేక వత్తిళ్లను ఎదుర్కొంటూ మనకు సమాచారం అందజేస్తున్నారు వీరు. అందుకని మీరు కొంత సమయం వీరి విషయాలు చర్చించడంలో కేటాయిస్తే తప్పులేదు. 9 వేల మంది అప్లయి చేస్తే వారికెందుకు ఇవ్వలేదు. ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదు. డి.ఎ. అందరికీ అందుతోందా ? దశల వారీగా అందిస్తారా ? చెప్పండి. వీరు అట్టడుగు వర్గాల కుటుంబాల నుండి వచ్చి నైజాం కాలం నుండి బకిసెలను పట్టుకొని సేవ చేస్తున్నారు. అంత నికృష్టమైన జీవితం గడిపే వీరి గురించి ఆలోచించడంలో తప్పు లేదు. అశోకగజపతి రాజు గారు దయతో ఆలోచించి అన్ కండీషనల్‌గా తొమ్మిది వేల మంది మిగిలిపోయిన వారికి సైకిళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాను. వీరిని నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వైద్య సౌకర్యాలు కల్పించాలి. ఐ.ఎ.ఎస్. అధికారులకు ఇవ్వగా లేనిది, దిక్కులేని వీరికి ఇవ్వడంలో ఉన్న తప్పేమిటని ప్రశ్నిస్తున్నాను. మీ పనులు, పోయేదంతా పొద్దు ఉంది, పోతే పోరాదా లేకపోతే ఉండరాదా అనిగ్రామాల్లో చెప్పే మాదిరిగా ఉంది. కాబట్టి మీరు 9 వేల మందికి సైకిళ్లు ఇవ్వాలి.

కె.సి. కెనాల్ పై పనిచేస్తున్న నీరుడుకి మీరు ఎందుకు వివక్షత చూపిస్తున్నారు. కడప, కర్నూలు జిల్లాలకు వేరు వేరుగా ఎందుకు ఉంది. స్పెసిఫిక్‌గా ఈ విషయం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, రిప్రజంటేషన్స్ లేవని నేను అబద్ధం చెప్పానని గౌరవ సభ్యులు నాపై అభాండం వేశారు. ఏనాడూ నేను రిప్రజంటేషన్స్ లేవని అనలేదు. రిప్రజంటేషన్స్ వస్తున్నాయి. చూస్తున్నాము. Whatever we can do, we are doing. సైకిల్స్ గురించి అడిగారు. నేను చెప్పాను. 9942 మంది అప్లయిచేస్తే 1754 మందికి ఇంతవరకు ఇచ్చాము. ఆయన 30 వేల సైకిల్స్ ఇవ్వాలని అన్నారు. అప్లయి చేయకపోయినా ఇవ్వాలని అన్నారు.

(అంతరాయం)

జీవితాలు మెరుగ్గా ఉన్నాయనీ, వారు మల్టీ మిలియనర్స్ అని ఎవరూ అనడం లేదు. They are only Village Servants. They have their own problems. Not that they do not have them. But there are ways of handling them. There are ways of going about them. ఈ హౌస్ సైట్స్ కూడా 6985 మందికి పట్టాలు ఇచ్చారని వీరికే పరిమితం చేశారని అంటున్నారు. We have a sanctioned strength of 55,000. Some people might have pattas already. All those who have applied have been given. There are very few problems. Anyway, we are here to attend. We are not telling that everybody's problems are solved. ఆ స్థితి వచ్చిందంటే మన దేశం

చాలా బాగా ఉండేది. డి.ఎ. రాలేదని అంటున్నారు. ఆశ్చర్యంగా ఉంది. Exchequer is paying money. If they say 'Not received', ఎక్కడో లీకింగ్ పైప్ లైన్ ఉండాలి కదా. ఆ లీక్ ఉంటే దానిని కూడా అరికడతాము. There is no doubt about that.

Sir, about health. We are concerned about the citizens' health. We are also entitled for health. In any Government hospital they can get free medical care. That is definite. There is no doubt about that.

Sir, he has mentioned about K.C.Canal position. I will get it enquired and see what can be done.

I think I have answered him on all the points.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నేను అప్లయి చేయని వారి గురించి అడగడం లేదు. 9 వేల మంది అప్లయి చేశారని చెపుతున్నారు. That record is yours. వీరికైనా ఎప్పటి లోపు ఇస్తారో చెప్పండి. ఇళ్ల స్థలాలకు సంబంధించి 6900 మందికి ఇచ్చామని అంటున్నారు. మిగిలిన వారికి స్థలాలు ఉన్నాయని అంటున్నారు. It is your fundamental responsibility. 50 వేల మంది ఊడిగం చేస్తున్నారు. ఎంత మందికి స్థలాలు ఉన్నాయి. ఎంత మందికి లేవు అన్న విషయం విశ్లేషించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందా లేదా ?

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, అసలు సైకిళ్లు ఇవ్వలేదన్నారు. 35 వేల సైకిళ్లు ఇవ్వమన్నారు. 9 వేల మంది అప్లయి చేస్తే 1700 and odd have already been given. వీలైనంత తొందరగా ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాము.

ఛైర్మన్(శ్రీ నోముల నర్సింహయ్యను ఉద్దేశించి) :- 1700 మందికి ఆల్‌రెడీ ఇచ్చారు. మిగతావి మేము కన్సిడర్ చేస్తామని మంత్రి గారు అంటున్నారు.

SRI NOMULA NARSIMHAIAH: There must be some time limit. ఎప్పటిలోపు ఇస్తారు.

ఉ.11.50

శ్రీ నోముల నరసింహయ్య:- ఈ విషయంలో తమరి ద్వారా అడిగేది, అర్హులందరికీ ఇవ్వాలన్నది నా ఇంటెన్షన్. మొదటి నుంచీ వారి కోసమే మేము అడుగుతున్నాము. అయ్యా, దరఖాస్తు చేయని వారికివ్వ లేదు అన్నారు. రెవెన్యూ మంత్రి knows pretty well about the laws and litigations అన్నారు. నేను అలా కూడా కాదంటున్నాను. మీరు 9000 మందికి కార్డులు ఇవ్వలేకపోయామంటున్నారు. He is stating that as early as possible. ఇదెక్కడి న్యాయం? నాలుగు నెలలో ఆరు నెలలో టైము పెట్టండి, లేదా సంవత్సరమైనా సరే, ఎప్పుడిస్తారో చెప్పమంటే..

చైర్మన్ :- అందువల్ల లాభమేమిటి?

శ్రీ నోముల నరసింహయ్య :- చచ్చేదాకా ఆగు పెళ్లి చేస్తామని అంటే ఎట్లా? స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఒక సంవత్సరమా రెండు సంవత్సరాలా లేక పది సంవత్సరాలా? ఎప్పుడు చేస్తారో చెప్పండి. మీది పారదర్శక ప్రభుత్వం కదా? టైమ్ బౌండు పెట్టి, ఫలానా సంవత్సరం, ఫలానా తేది అని చెప్పండి. ఎంత టైము కావాలో చెప్పండి.

CHAIRMAN: It is not necessary. Please take your seat. మినిస్టరు గారు ఒక సంవత్సరం టైము పెట్టి, చేయలేకపోతే మీరు ఏమి చేయగలరు? There is nothing you can do.

SRI P.ASHOK GAJAPATHI RAJU: If every body talks simultaneously, there is a proble of hearing it. This is the problem There are problems. We have made note of the intention of the Hon'ble Member. We will act on it.

శ్రీ నోముల నరసింహయ్య ః- ఆనరబుల్ అంటే ఏమిటండీ. వాళ్లకు తొందరగా జరగలేదు.

CHAIRMAN: The Member wants to know as to whether the Government is going to act within the time schedule.

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- గౌరవ సభ్యులు చెప్పింది, దాని సారాంశం మాకు అర్థమైంది.

( అంతరాయం)

శ్రీ జి. రామకృష్ణారెడ్డి ః- అధ్యక్షా, ఈ గ్రామ సేవకులలో సగం మంది తూము మీద నీరు తీసుకుని స్నానం చేస్తున్నారు. పురాతన కట్టడాలైన ఆ తూములలో స్నానం చేయడం, అలాగే నీటిని వాటి నుంచి తెచ్చి పొలాలకు నీరు పోస్తున్నారు. అందులో పడి చాలా మంది చనిపోతున్నారు. నా నియోజకవర్గంలో అలా జరిగింది. అలాంటి వారికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? నష్టపరిహారం కేసులేవైనా పెండింగులో ఉన్నాయా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ ః- మంత్రి గారు మేము చెప్పింది వారికి అర్థమైందని చెప్పారు, చాలా సంతోషం. అయితే రెండు స్పెసిఫిక్ క్వశ్చన్సుకు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. గ్రామ సేవకులను సర్వీసు కండిషన్సు ప్రకారం రెగ్యులరైజు చేస్తారా? ఎప్పటిలోగా చేస్తారు? వాళ్లను ఆన్ పార్ విత్ వి.ఎ.ఓలుగా ఎలిజిబిలిటీ ఉన్నవారికి ప్రమోషను ఇవ్వడం, మరియు పొరుగు రాష్ట్రాలలో గుర్తించినట్లు, వారిని క్లాస్ ఫోర్ స్టాఫ్‌గా గుర్తిస్తారా? అయితే ఎప్పటిలోగా గుర్తిస్తారు? మరొకటి, since the village servants are getting an annual income of Rs.10,800? వీళ్ల సర్వీసు కండిషన్సు రెగ్యులరైజు చేసే అవకాశం వుందా? అంటే జీతం ఇచ్చేవారు గవర్నమెంటు వారు. వారికి జీతం అంతే ఎలిజిబిలిటీ ఉందని, అంతకంటే ఎక్కువ పెంచితే వైట్‌కార్డు పోతుందని పెంచలేదని జీతం పెంచడం లేదా? జీతం కన్న మాకు వైట్ కార్డు ముఖ్యమా? మినిమం వేజ్ యాక్టు కింద డైలీ అగ్రికల్చర్ లేబరుకు రోజుకు రూ.75 వస్తుంది. ఇపుడు వీరికి లెక్క చూస్తే రోజుకు రూ.32 కూడా పడటం లేదు. దయచేసి ఆలోచించండి. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడం కాదు. యాభై వేల కుటుంబాల వారు కేవలం జీతం మీద ఆధారపడి ఉన్నారు. దయతో దీనిని గమనించాలి. మీరు లాంగ్వేజితో డిక్లేర్ చేసి, మమ్మల్ని కన్‌విన్సు చేసే ప్రయత్నం కాదు. అపోజిషన్ సభ్యుల ఇంటికి వచ్చేది కాదిది. పేద ప్రజలకు సహాయంగా ఉంటుంది. కాబట్టి మంత్రి గారు చెప్పాలి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: In regard to the village small irrigation systems, it is mentioned in the duty chart. మా డ్యూటీ చార్టులో ఉంది. They are expected to do it. పే స్కేల్సు గురించి అన్నారు. I think it is little difficult at the moment. గౌరవ సభ్యులు చెప్పిన విషయం అర్థమైంది. What is that they want? We will try to do it as soon as possible. We will try to be helpful.

శ్రీ నోముల నరసింహయ్య ః- ఎప్పుడిస్తారు? సాధ్యమైనంత త్వరలో అంటే ఎప్పుడు సాధ్యమవుతుంది?

CHAIRMAN: We are not going to spend any more time on this issue. You can meet the Minister in his chamber and explain the problem. I will only advise you to go to his chamber and explain the problem.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, దురదృష్టవశాత్తు, పూర్తి సేవ చేసేటటువంటి 50 వేల పైచిలుకు కుటుంబాల వారి సమస్యను పరిష్కరించడానికి ఒక ఉత్తమమైన వేదిక ఈ హౌసు. కాని దీనిని తప్పుదోవ పట్టించే విధంగా ప్రజలకు అర్థం కాని విధంగా వాస్తవాలు చెప్పనటువంటి విధంగా సాధ్యమైనంత త్వరగా అంటే ఎలా? మనం ఒప్పుకున్న విధంగా ఇవ్వమని అడుగుతున్నాము, కొత్తది అడగటం లేదు. దానిని కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. అంటే ఇది ప్రభుత్వ లోపమా? ఇది వీరి వరకే జరుగుతోందా? మంత్రి గారు పెద్దలు. ఈ చిన్న చిన్న సమస్యలు వారికి పట్టేట్లు లేవు. ఎందుకంటే హైటెక్ యుగంలో వారున్నారు కాబట్టి. క్రింది వాళ్లు వారికి అగుపడటం లేదు. పూర్తిగా ఎవరైతే అడుగు స్థాయిలో ఉండి రెవెన్యూ విభాగాన్ని రక్షిస్తున్నారో వారు పేదలుగా ఉన్నారు, ఇంకా పేదలుగా వారిని మీరు తయారు చేస్తున్నారు. గ్రామ సేవకుల సమస్యలను పట్టించుకోలేనటువంటి దయనీయమైన స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఈ విధంగా ప్రభుత్వం ఏ రకంగా చెప్పినా సరే గ్రామ సేవకులు ఆందోళన చేశారు. ఆ జీఓలను అమలు చేయకుండా ఉండి చట్టం అంటున్నారు. వారిచ్చిన వాటిని పరిశీలన చేశామంటున్నారు. కాని పరిశీలన చేయలేదు. హౌసును తప్పు తోవ పట్టిస్తున్నారు. వాళ్లకిచ్చిన రిప్రజెంటేషన్సు ఇప్పుడిదాకా పరిశీలించారా? పరిశీలించలేదని ప్రజలందరకీ అర్థమవుతోంది. దయచేసి ఇకనైనా సరే, వాళ్ల సమస్యలను వినడానికి సిద్ధంగా ఉన్నారా? మల్టీ మిలియనీర్లకు కోట్ల రూపాయలు పెట్లడం కోసం అన్నీ ఉన్నాయి, కుంభకోణాల్లో లిక్కర్ అమ్మకాల్లో కోట్లు సంపాదించడానికి ఉంది తప్ప వీళ్ల సమస్య పరిష్కరించడానికి మాత్రం లేదు. అందుకని నిరశనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

CHAIRMAN: It is impossible to give a definite schedule. It is not possible. Please take your seat.

(INTERRUPTIONS FROM SRI N.NARASIMHAIAH)

( At this stage, the Hon'ble Members belonging to C.P.I (M) Party staged a walk out)

If you want to gain any political mileage, that is a different aspect. No body can give a definite time schedule. Even if a statement is given on the Floor of the House, you cannot question on it.

మ.12.00

SRI P.ASHOK GAJAPATHI RAJU: I have a submission to you. వారు మాట్లాడుతూ అవతలి వాళ్లపైన అభండాలు వేసి అసత్యాలు చెబితే రెమిడి ఏమిటి? అసత్యాలు రికార్డులోకి వెళ్లిపోవడమేనా? ప్రజలదగ్గరకు వెళ్లి పోవడమేనా? అభండాలు అన్నీ అలాగే రికార్డులలో ఉండడమా? There is some thing called self restraint for a responsible legislator. He can disagree. I am not saying that he should agree for whatever I have stated. I have also a duty to find out as to what he is telling is correct or wrong. It is my duty. He could have misled the House or I could have misled the House. We are all human beings and bound to commit mistakes. కాని ఇలాగా అభండాలు వేస్తే ? This is what I am trying to bring it to your kind notice.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఈ ప్రభుత్వంయొక్క మనుగడ గ్రామాల్లో ఉండే గ్రామ సుంకరిస్ వ్యవస్థ మీద ఆధారపడి ఉంది. ఇవాళ ఇంప్లిమెంటు సైడ్ కాని ఇన్‌ఫర్మేషన్ సైడ్ కాని హైటెక్ టెక్నాలజీ పనిచేయడం లేదు.

చైర్మన్: మీరు జనరల్ డిస్‌కషన్‌లోకి వెళుతున్నారా? ఇది ఏమిటండీ హైటెక్ టెక్నాలజీ సైడ్, ప్రొటెస్టు చేస్తున్నారా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఇటువంటి వ్యవస్థలో పనిచేసే దళితుల గురించి వారి జీతబత్యాలు పెంచమని, వాళ్ల సర్వీస్ కండిషన్సు రెగ్యులరైజ్ చేయమని, హౌస్ సైట్సు, మెడికల్ ఫెసిలిటీస్, సైకిల్ అలవెన్సు ఇవ్వమన్నా ఏ ఒక్క దానికి ప్రభుత్వం వాగ్దానం చేయలేకపోతుంది కాబట్టి వీటికి వ్యతిరేకంగా కాంగ్రేస్ పార్టీ నుంచి మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) : అధ్యక్షా,

ఛైర్మన్: డిస్కషన్‌లో ఏమి ప్రొటెస్టు అండీ అర్థం లేకుండాను. నరసయ్యగారు మీ పేరు లేదు లిస్టులో, మీరు మాట్లాడడానికి అధికారం లేదు.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, ఈ సమావేశాలు మొదలైన తరువాత మొట్టమొదటిసారిగా ప్రయివేటు మెంబర్సు బిల్లు మొదటి శుక్రవారం రావడం జరిగింది. అప్పటి నుంచి ఒకసారి మాగౌరవ సభ్యులు కిష్టయ్యగారికి అవకాశం వచ్చింది. ఆ తరువాత దాదాపుగా 3 వారాలుగా ..............

(అంతరాయం)

ఛైర్మన్: రామనారాయణరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్లో పెట్టండి, నేను మాట్లాడతాను

(అంతరాయం)

ఛైర్మన్: రామనారాయణరెడ్డిగారు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, ఈ విధంగా డిస్టబెన్సు ఉంటే ఎట్లా మాట్లాడాలి, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. అక్కడ. ఆ సభ్యులు మాట్లాడతావున్నారు.

(అంతరాయం)

CHAIRMAN: (addressing Sri G.Narasiah) I will not allow you.þ

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు మధ్యలో డిస్టబ్ చేస్తావున్నారు. హౌస్‌ను ఆర్డర్లోపెట్టండి. నేను మాట్లాడతాను.

(అంతరాయం)

చైర్మన్: 304లో ఆయన పేరు లేదండీ.,రామనారాయణరెడ్డిగారు మీరు మాట్లాడండీ

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారికి ఏమీ వినపడడం లేదు. నేను మాట్లాడేది మంత్రిగారికి వినపడాలి కదా? ఈ విధంగా హౌస్ ఆర్డర్లో లేకపోతే మంత్రిగారు మాకు ఏమి సమాధానం చెబుతారు?

(అంతరాయం)

CHAIRMAN: His name is not there in the notice and I will not give him opportunity to protest.

(Interruptions)

(At this juncture, Sri G.Narasiah and Sri V.Venkateshwar Rao went to the podium)

CHAIRMAN: You go to your seats, I will give him opportunity.

(The Hon'ble Members resumed back to their respective seats.)

మ.12.10

శ్రీ గుమ్మడి నరసయ్య: అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేయటానికి కూడా ఇంత బాధపడవలసి వచ్చింది. ఏదేమైనా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గ్రామ సేవకులు దిక్కులేని వారు, ఎటువంటి ఆధారం లేనివారు. దిక్కులేకనే వారు ఈ ఉద్యోగంలోకి వచ్చారు. వారిచే సేవలు చేపించుకుంటున్నాము. కాని వారియొక్క హక్కులను మాత్రం మనం పట్టించుకోవటంలేదు. వారికి కనీస ఆదరణ కల్పించే పరిస్థితి లేదు. ఈ విషయమై ప్రభుత్వానికి చర్యలు తీసుకునే ఆలోచనే లేదు. దీనికి నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

( ఈ సందర్భంగా గౌరవసభ్యులు శ్రీ గుమ్మడి నరసయ్య సభ నుండి వాకౌట్ చేశారు)

## అనధికార తీర్మానం

## తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని రైతాంగానికి ముఖ్యంగా మెట్ట ప్రాంత రైతాంగానికి ఉపయోగపడేటువంటి ఒక ప్రధానమైన నీటిపారుదల ప్రాజెక్ట్‌ను పెన్నానదిపైన సోమశిల అనే గ్రామంలో సోమశిల ప్రాజెక్ట్ అనే పేరుతో కట్టటానికి 1973లో ఆమోదం తెల్పటం జరిగింది. 1973లో ఈ సోమశిల ప్రాజెక్ట్ ఫస్ట్ ఫేజ్‌లో 16 టి.ఎం.సి.ల రిజర్వాయర్ స్టోరేజ్ కెపాసిటీతో నెల్లూరు జిల్లాలో ఉన్న డెల్టా ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని, దాదాపు 12,70,000 ఎకరాలకు సాగునీరు అందించి స్టెబిలైజ్ చేయాలనే ఆలోచనతో ప్రాజెక్ట్‌ను ప్రారంభించటం జరిగింది. అయితే తరువాత కాలానుగుణంగా

వచ్చిన మార్పులతో, ప్రభుత్వాల ఆలోచనా విధానంలో వచ్చిన మార్పులతో 1979లో ఈ ప్రాజెక్ట్‌కు సెకండ్ స్టేజ్ టేకప్‌చేయాలని, 78 టి.ఎం.సి.లకు సోమశిల రిజర్వాయర్ కెపాసిటీని పెంచాలని, తద్వారా నెల్లూరు జిల్లాలోని డెల్టా ఆయకట్టుకే కాకుండా నాన్‌డెల్టా ప్రాంతం ముఖ్యంగా రాపూరు, ఆత్మకూరు, కావలి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరిపేట మొదలగు మెట్ట ప్రాంతాల్లోని రైతాంగానికి సాగునీరు అందించాలనే ఆలోచన చేయటం జరిగింది. 1995-96 లెక్కల ప్రకారం ఈ సెకండ్ స్టేజ్ కొరకు రూ.467 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలనే నిర్ణయం చేయటం జరిగింది. ఆనాడు అందుకొరకు ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వం ముందుకొచ్చిన పనులను ప్రారంభించటం జరిగింది.

1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు తెలుగుగంగ ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా ఈ సోమశిల రిజర్వాయర్‌ను రూపుదిద్దాలని, సోమశిల రిజర్వాయర్‌ద్వారా కండలేరు రిజర్వాయర్‌కు, కండలేరునుండి పూండీ గేట్ ద్వారా చెన్నై నగరానికి మంచినీరు అందివాలనే నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఆవిధంగా ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేయటం జరిగింది. ఆనాటినుండి ఈనాటివరకు పనులు జరుగుతూ వస్తున్నాయి. దీంట్లో వచ్చిన ఇబ్బంది ఏమంటే 1994లో 36 టి.ఎం.సి.ల నీటినిల్వ సామర్థ్యానికి దీనిని పెంచుకోవటం జరిగింది. అయితే అప్పటినుండి ఈరోజువరకు సోమశిల ప్రాజెక్ట్‌ను 36 టి.ఎం.సి.ల సామర్థ్యనుండి ఎక్కువ నీటి సామర్థ్యానికి పెంచుకోవటానికి మాత్రం ప్రభుత్వాలు పనిచేయలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

కడప జిల్లాలోని మునక ప్రాంతాలకు రూ.28 కోట్లు ల్యాండ్ ఎక్విజిషన్ నిమిత్తం కేటాయించాలని 1994లో అంచనాలు వేయటం జరిగింది. జరిగిన ఆలస్యంవల్ల అంచనాలు ఈనాడు సుమారు రూ.120 కోట్లకు పెరిగాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మునక ప్రాంతాలకు నష్టపరిహారం చెల్లించే విషయంలో ఈ రకమైన కాలయాపన జరుగుతుండటం వలన రూ.28 కోట్ల అంచనాలు రూ.120 కోట్లకు పెరిగిన మాట వాస్తవం. ఈవిధంగా పని ఆలస్యం అయ్యే కొద్దీ అంచనాలు పెరుగుతుంటే ఈ ప్రాజెక్ట్‌ల సామర్థ్యాన్ని ఎప్పుడు పెంచుతారు, ఎప్పుడు పూర్తిచేస్తారు? నెల్లూరు జిల్లాలోని రైతాంగానికి నీరు ఏవిధంగా అందిస్తారనేది మంత్రిగారు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. 36 టి.ఎం.సి.ల సామర్థ్యాన్ని వెంటనే 50 టి.ఎం.సి.ల సామర్థ్యానికి పెంచుతామని, తద్వారా పెన్నా మరియు కృష్ణా నదులనుండి వచ్చే అధిక జలాలను సోమశిల రిజర్వాయర్‌లో నిల్వచేసుకునేట్లు చేయాలని ఆలోచించి ఒక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిందని గత సమావేశాల్లో మంత్రిగారు చెప్పారు. మునక ప్రాంతాలకు నిధులు వెచ్చిస్తామని, అధికంగా నిధులు కేటాయిస్తామని వారు ఆ సందర్భంలో చెప్పినప్పటికీ అటువంటి ప్రయత్నం ఈరోజువరకు ఆ ప్రాంతంలో జరగలేదు.

ప్రభుత్వం చెబుతున్న 50 టి.ఎం.సి.ల నీటి నిల్వ సామర్థ్యానికి సోమశిలను పెంచాలంటే ముందుగా సోమశిల డ్యామ్‌కు కొన్ని భద్రతా కార్యక్రమాలు చేపట్టాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్‌లకు భద్రతా కార్యక్రమాలు టేకప్ చేస్తున్నామని, అందులో భాగంగానే సోమశిల ప్రాజెక్ట్ భద్రతకు సంబంధించి కొన్ని నిర్ణయాలు చేశామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. సోమశిల ప్రాజెక్ట్‌కు ఇంకా కొన్ని భద్రతా కార్యక్రమాలు చేపట్టాలి. గ్రౌటింగ్, డ్రెయినేజ్ హోల్స్, గేట్స్ రిపెయిర్ మొదలైనవన్నీ మెయిన్ డ్యామ్‌లోనే తీసుకోవలసిన కార్యక్రమాలు. వీటన్నింటికీ నిధులు కేటాయించి ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం పెంచి నెల్లూరు జిల్లా రైతాంగానికి నీరు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ చిన్నచిన్న రిపెయిర్ కార్యక్రమాలు పూర్తిచేస్తే తప్ప సోమశిల ప్రాజెక్ట్ క్రింద నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంత రైతాంగానికి నీరందించే పరిస్థితి లేదు. ఈ పనులు వెంటనే పూర్తిచేయమని మనవిచేస్తున్నాను. సోమశిల మొదట దశ డెల్టా ప్రాంత రైతాంగానికి నీరందించేందుకు ఉద్దేశింపబడగా రెండవ దశలో నాన్‌డెల్టా ప్రాంత రైతాంగానికి నీరందించే ప్రయత్నం చేశారు. తూర్పు కాలువ, దక్షిణం కాలువ, కావలి కాలువ, కనుపూరు కాలువలన్నీ ఇందులోని భాగమే. రాపూరు, ఆత్మకూరు, కావలి, వెంకటగిరి మొదలగు ప్రాంతాల్లోని రైతాంగానికి ఈ కాలువల ద్వారానే నీరందుతుంది. తూర్పు కాలువ, దక్షిణం కాలువ, కావలి కాలువ, కనుపూరు కాలువలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు ఉన్నాయి. కనుపూరు

కాలువ సుమారు 3 సంవత్సరాల క్రితం ప్రారంభించి సోమశిల ప్రాజెక్ట్‌లో కలిపారు. ఈ కాలువ ద్వారా ఖరీఫ్, రబీలకు కలిపి 61,000 ఎకరాలకు నీరందించవలసి ఉండగా ఈనాడు ఈ కనుపూరు కాలువ ద్వారా కేవలం 16,000 లేక 17,000 ఎకరాలకు మాత్రమే నీరందిస్తున్నారు. దీనిక్రింద ఉన్నదంతా నాన్‌డెల్టా ప్రాంతం. ఇక్కడ వేరే నీటి సౌకర్యం లేదు. కనుపూరు కాలువలో 14 క్యూసెక్కుల నీరు ప్రవహింపచేస్తేనే, ఆ ప్రాంతంలో ఉన్న చెరువులను డెవలప్ చేస్తేనే అక్కడ 61,000 ఎకరాలకు సాగునీరు అందించటానికి వీలవుతుంది. లేకుంటే అక్కడి రైతాంగానికి వేరే మార్గమే లేదు. అదేవిధంగా కావలి కాలువ ఖరీఫ్, రబీలకు కలిపి 75,000 ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉండగా ఇప్పటికి 28,000 ఎకరాలకు దాటి నీరందటంలేదు. మూడు వంతుల నీరు కూడా ఇవ్వలేకపోతున్నామంటే నాన్‌డెల్టా ఏరియాస్‌లో పరిస్థితి ఏవిధంగా ఉండి ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలి.
మ.12-20

ఈ ఉత్తరపు, దక్షిణపు కాలువలు, కణుపూరు కాలువలు 30 సంవత్సరాల క్రితమే సోమశిల ప్రాజెక్టుతో కలుపబడినటువంటివి. ఇవి సోమశిల ప్రాజెక్టు నుండే ప్రారంభమవుతాయి. ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు కలిపి ఉత్తరపు కాలువ క్రింద 43 వేల ఎకరాలకు సాగునీరందించవలసి వుండగా కేవలం 17 వేల ఎకరాలకు, దక్షిణపు కాలువ క్రింద ఆత్మకూరు, రాపూరు నియోజకవర్గాలలోని 41 వేల ఎకరాలకు గాను కేవలం 7,200 ఎకరాలకు మాత్రమే నీరందిస్తున్నా రంటే ఈ సోమశిల ప్రాజెక్టు వల్ల నెల్లూరు జిల్లా డెల్టా రైతాంగానికి గాని, మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంత బాగా మేలు చేస్తున్నారో ఆలోచించాలి. ఈ దక్షిణపు కాలువ, ఉత్తరపు కాలువల గురించి సోదర సభ్యులు కృష్ణయ్య గారు ఇంతకుముందే సవివరంగా మాట్లాడడం జరిగింది. నేను కేవలం ఒకటి, రెండు విషయాలు మాత్రమే ప్రస్తావిస్తాను. 76 కిలోమీటర్ల నిడివి గల దక్షిణపు కాలువ క్రింద 41 వేల ఎకరాలకు గాను కేవలం 7,200 ఎకరాలకు మాత్రమే నీరందిస్తూ 48 కిలోమీటర్ల వరకు మాత్రమే పనిచేయడం జరిగింది. ఇంకా ఆయకట్టుకు కావలసిన మిగతా 28 కిలోమీటర్ల నిడివిని రెండేళ్ల నుండి నిధులు లేవనో, అధికార్లు లేరనో కుంటి సాకులు చెబుతూ పూర్తిగా పట్టించుకోకుండా ప్రభుత్వం అలసత్వం వహించింది. అది కూడా పూర్తి చేసినట్లయితే మిగతా 35 వేల ఎకరాలకు కూడా సాగునీరందించే అవకాశముంది. కాబట్టి ఆ విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఈ కాలువ ప్రవహించే ప్రాంతంలో చేజర్ల మండలం ఉంది. ఆ మండలంలోని చిత్తలూరు, ఆదూరుపల్లి, గాలిపాలెం, ఎన్.వీ. కండ్రిగ, ఏటూరు, తిరుపతిరాయుడుపల్లి వంటి గ్రామాలున్నాయి. ఆ గ్రామాల మధ్య నుండే ఈ కాలువ పోతున్నా ఆ గ్రామాలను ఈ తూర్పు, దక్షిణపు కాలువల క్రింద చేర్చకపోవడం అన్యాయం . కాబట్టి వాటిని కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేర్చవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఈ సోమశిల ప్రాజెక్టు ఒక మల్టీపర్పస్ ప్రాజెక్టు. నెల్లూరు జిల్లాలోని డెల్టా, నాన్ డెల్టా రైతాంగానికి సాగునీరివ్వడమే కాకుండా నెల్లూరు, గూడూరు పట్టణాలకు మంచినీరందించే ప్రాజెక్టు. దీని ద్వారా సోమశిల రిజర్వాయరు నుండి తెలుగుగంగ ద్వారా చెన్నయ్ నగరానికి, తిరుపతి నగరానికి మంచినీటిని అందించడం జరుగుతుంది. ఈ విధంగా ఇన్ని పట్టణాలకు డ్రింకింగ్ వాటర్‌ను అందించడమే కాకుండా నెల్లూరు జిల్లా లోని 2.70 లక్షల ఎకరాల డెల్టా ప్రాంతానికి, 1.30 ఎకరాల నాన్-డెల్టా ప్రాంతానికి మరియు తెలుగుగంగకు ప్రధానంగా ఇవ్వవలసిన 2.54 లక్షల ఎకరాల ఆయకట్టుకు సోమశిల రిజర్వాయర్ నుండే నీరు ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. అంతే కాదు దీనిలో పవర్ ప్రాజెక్టు కూడా ఇమిడి వుంది.పవర్ ప్రాజక్ట్‌ను ఎవరికైతే ఇచ్చారో వాళ్లు ఇందులో నీరు తక్కువగా ఉన్నందున ఆ పనులు ఇంకా మొదలు పెట్టలేదు. కాబట్టి ఎంతో ప్రధానమైన మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా నెల్లురు జిల్లా ప్రజలకు ఉపయోగపడుతున్నందున, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

మనం ఈ రాష్ట్రంలో విజన్-2020 అని ఒక డాక్యుమెంట్ పెట్టుకున్నాము. దానిలో పొందుపరచిన లెక్కల ప్రకారం చూస్తే వాటర్ ఫ్లో సోర్స్2746 టీఎంసీలుంది. అయితే దీనిని వివిధ రకాల ప్రాజెక్టుల క్రింద వాడుకుంటున్న నీటి సామర్థ్యం కేవలం 1800 టీఎంసీలే. మిగతా 900 టీఎంసీలను వాడుకోవాలంటే వాటి కోసం ప్రాజెక్టులను డెవలప్ చేసి వాడుకోవడం

జరుగుతుందని ఈ విజన్-2020 లో పేర్కొని, దాని కోసం దాదాపు 45 వేల కోట్ల రుపాయలు ఖర్చవుతుందని చెప్పడం జరిగింది. ఆ డాక్యుమెంట్ ప్రకారం చూస్తే ఒక్క టీఎంసీని మనం సాగునీటి జలాలుగా మార్చడానికి కనీసం 50 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కాని ఈ సోమశిల ప్రాజెక్టు, కండలేరు, తెలుగు గంగ ప్రాజెక్టుల ద్వారా కేవలం రు.4 కోట్లు ఖర్చు చేసినట్లయితే అటు రైతాంగానికి సాగునీరు, ఇటు మన రాష్ట్రంతో పాటు చెన్నై నగరానికి మంచినీరు ఇచ్చే అవకాశముంది కాబట్టి ఈ విషయాన్ని త్వరితగతిన చేపట్టినట్లయితే ఎన్నో సత్ఫలితాలుంటాయని తెలియజేస్తున్నాను. ఆ విధంగా నిధులు కేటాయించినట్లయితే ఒక టీఎంసీకి 8500 ఎకరాల చొప్పున రెండేళ్లల్లోనే ఎన్నో వేల ఎకరాలను సాగులోకి తీసుకురావడం ద్వారా రైతులు ఎక్కువ పంటలు పండించవచ్చును. ఆ విధంగా రైతులు ఎక్కువ పంటలు పండించడం ద్వారా వచ్చే ఆదాయం 12 కోట్ల రూపాయలు. ఆ 12 కోట్ల రూపాయలతో 80 టీఎంసీల నీటిని సోమశిల, కండలేరు రిజర్వాయర్లలో నిల్వ చేసినట్లయితే దీనితో 960 కోట్ల రూపాయల పంటను రైతులు పండించే అవకాశముంది. అందులో నుండి ప్రభుత్వానికి వచ్చే పది శాతం ట్యాక్స్ గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ లెక్కన ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి వంద కోట్ల రూపాయలు వస్తుంది. కాబట్టి ఈ విషయంపై దృష్టికేంద్రీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా సోమశిల ప్రాజెక్ట్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఉంది. దీనిని చూసినట్లయితే నలభై ఎనిమిదవ కిలోమీటరు దగ్గర ఆగిపోయింది. దీనిని పూర్తి చేసినట్లయితే పది, పన్నెండు వేల క్యూసెక్కుల నీరు అదనంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. నెల్లూరు జిల్లాలో వర్షాలు లేవు కాని మొన్న కడప, నంద్యాల ప్రాంతంలో ఎక్కువ వర్షాలు వచ్చినప్పుడు బ్రహ్మాండమైనఫ్లడ్సు వచ్చాయి. అందువల్ల దాదాపు 40 లేక 50 టిఎమ్‌సిల నీటిని సముద్రంలోకి పంపించారు తప్ప వాటిని కండలేరు రిజర్వాయరుకు ఎస్కేప్‌మెంట్ ఛానల్ ద్వారా పంపించినట్లయితే పన్నెండు వేల క్యూసెక్కుల నీరు అందుబాటులోకి వచ్చేది. ఆ ఎస్కేప్‌మెంట్ ఛానల్ కోసం మేము ఎన్నో ఏళ్లుగా అడుగుతూనేవున్నా ప్రభుత్వం ఇంతవరకు స్పందించడం లేదు. దానిని చేపట్టాలంటే గతంలో జరిగిన ఇంజనీర్ల, కాంట్రాక్టర్ల పొరపాట్లు, తప్పిదాలు బయటికి వస్తాయనే ఉదేశ్యంతో అధికారులు దానిని పట్టించుకోవడం లేదు.

మ 12.30

పదివేల క్యూసెక్స్ ఎందుకు తీసుకరాలేకపోతున్నారంటే గతంలో ఎవరో ఇంజినీర్లు చేసిన పొరపాట్లు, కాంట్రాక్టర్లు చేసిన పొరపాట్లు, ఆ తప్పిదాలు తిరిగి బయట పడతాయని, అవి అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వస్తే మాకేమైనా ముప్పు కలుగుతుందేమోనని, ప్రభుత్వం మమ్ములను ప్రశ్నిస్తుందేమోనని అధికారులు ఆ ప్రయత్నం చేయడం లేదు. కాబట్టి నేను మనవి చేసేదేమంటే ఈ ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు సంబంధించి గతంలో జరిగిన పొరపాట్లను రెక్టిఫై చేయండి. ఈ ప్రత్యేకమైన కెనాలుకు నిధులు మంజూరు చేసి 12వేల క్యూసెక్స్‌ను కండలేరుకు తీసుకపోయే ప్రయత్నం చేయండి. ఆవిధంగా ప్రయత్నం చేసినపుడే సముద్రానికి నీటిని విడిచిపెట్టే పరిస్థితి వుండదు.. సోమశిల నుంచి కండలేరుకు నీటిని తీసుకపోవచ్చు . అక్కడ ఇప్పటికే దాదాపు 16 టిఎంసి ల నీరు నిల్వ చేస్తున్నాం, రోబోయే రోజుల్లో ఎక్కువ నీరును నిల్వ చేయాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి దానికి ఉపయోగపడుతుందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ఎస్.ఎస్. కెనాల్ అంటే సోమశిల-స్వర్ణముఖి కెనాల్ వుంది. సోమశిల ప్రాజెక్టు క్రిందే ఈ ఎస్ఎస్ కెనాలును ప్రారంభించాలని, కండలేరు-పూండీ కాలువకు, కండలేరు రిజర్వాయరుకు ఎగువ భాగాన కుడి వైపున వున్న మెట్ట ప్రాంతానికి , ఏరకమైన సాగునీటి ఆధారం లేక వ్యవసాయం చేసుకునే అవకాశం లేకుండా వున్న రైతాంగానికి నీరు ఇవ్వాలని చెప్పి ఈ సోమశిల-స్వర్ణముఖి కెనాల్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. దాని ప్రకారం ఆదేశాలు కూడా ఇచ్చింది. గత సంవత్సరం మీరు కూడా కొంత డబ్బులు కేటాయించడం జరిగింది. కాని పనులు మాత్రం ప్రారంభించలేదు. సర్కిల్ పెడతామని అన్నారు, తెలుగుగంగ ప్రాజెక్టు సర్కిల్‌నే ఈ ఎస్ఎస్ కెనాల్ సర్కిల్ గా మార్చారు. సర్వే, ఇన్వెస్టిగేషన్ ప్రారంభించండి, ఈ సంవత్సరం అయినా పనులు

ప్రారంభించి మెట్ట ప్రాంతాల రైతాంగానికి, కేవలం అడవిలో వుంటూ తోటి సమాజంలో తాను కూడా ఒక రైతుననే స్పృహ రాని రైతుకు ఎస్ఎస్ కెనాల్ ద్వారా నీటిని అందించడానికి నిధులు కేటాయించి పనులు చేపట్టండని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

కండలేరు రిజర్వాయర్‌కు సంబంధించి ప్రధానమైనవి బ్రాంచ్ కెనాల్స్ . కండలేరు రిజర్వాయర్ గురించి, బ్రాంచ్ కెనాల్స్ గురించి మంత్రిగారికి బాగా తెలుసు . చాలాసార్లు నేను వారితో చర్చించడం జరిగింది. కాని వున్నటువంటి ఇబ్బందులవల్ల ఈ పనులు సరైన స్థాయిలో ప్రారంభించలేకపోతున్నామని ఆయన చెప్పడం జరిగింది. నేను మనవి చేసేదేమంటే, కండలేరు రిజర్వాయర్‌కు 68 టిఎంసి ల సామర్థ్యం వుంది. ఈనాడు కేవలం 15 టిఎంసి లను మాత్రమే మనం నిల్వ చేస్తున్నాం, దానిలో ఒక్క టిఎంసి సామర్థ్యం పెంచాలన్నా రోడ్లు ముంపుకు గురవుతాయి. అదురుపల్లి, చెంచుకోణ, రాపూర్ రోడ్ ముంపుకు గురవుతుంది. అదిఆర్ అండ్ బి రోడ్డు. దానికి ప్రత్యామ్నాయంగా రోడ్డును మంజూరు చేస్తున్నాం, నాబార్డు స్కీము క్రింద నిధులు తీసుకొస్తాం, ఆ రోడ్డును ఈ సంవత్సరం ప్రారంభం చేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు, చాలా సంతోషం . అందుకు మంత్రిగారికి ధన్యవాదాలు కూడా తెలియజేస్తున్నాను. ఆ పనులను ప్రారంభం చేయండి, ఈ సీజనులో టెండర్లు పిలిస్తే పనులు ప్రారంభం చేయవచ్చు, లేకపోతే వర్షాకాలంలో ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఈ కండలేరు రిజర్వాయర్ క్రింద లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్, ఒకటవ బ్రాంచ్ కెనాల్, 2ఎ బ్రాంచ్ కెనాల్, 2బి బ్రాంచ్ కెనాల్, 3ఎ బ్రాంచ్ కెనాల్ ఈవిధంగా ఏడు బ్రాంచ్ కెనాల్స్ వున్నాయి. కండలేరు బ్రాంచ్ కెనాల్స్ గురించి ఒక విషయం మనవి చేస్తాను. లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌లో ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ హైలెవెల్ స్లూయిస్‌లో వుంది. ఈ లెఫ్ట్ కెనాల్ ద్వారా దాదాపు 20700 ఎకరాలు ఒక్క రాపూర్ నియోజకవర్గంలోనే సాగులోకి వచ్చే అవకాశం వుంది. ఈ హైలెవెల్ స్లూయిస్‌కు కాలువ త్రవ్వకుండా ప్రాజెక్టులో స్లూయిస్‌లు/తూములు పెట్టి ఏవిధంగా రైతాంగానికి నీరు అందిస్తారో మంత్రిగారు దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ ముఖ్యంగా పొదుకూరు, చేజర్ల మండలాల రైతాంగానికి సంబంధించి 20వేల ఎకరాలకు, నెల్లూరు రూరల్ మండలంలోని కనుకూరు కాలువకు కనెక్షన్ ఇస్తూ నెల్లూరు పట్టణానికి మంచినీరు ఇవ్వగలిగే అవకాశం వున్న ఈ కాలువకు సంబంధించి పనులు ప్రారంభించి చేయకపోతే, ఇన్వెస్టిగేషన్ చేయలేని పరిస్థితుల్లో వుంటే మరి ఏవిధంగా ఈ కండలేరు రిజర్వాయరు వల్ల మా ప్రాంత రైతాంగానికి న్యాయం జరుగుతుందో ఆలోచన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ఒకటవ బ్రాంచ్ కెనాల్ క్రింద మీరు చెప్పిన ప్రకారం 9300 ఎకరాల అయకట్టుకు నీరు ఇవ్వవచ్చు . మీరు రూ. 7.52 కోట్లు ఎస్టిమేషన్ వేస్తే, రూ. 3.6కోట్లు ఒకటవ బ్రాంచ్ కెనాల్‌కు ఖర్చు చేశారు. ఇంకా 4.45కోట్లు మీరు చేయవలసిన అవసరం వుంది. కనీసం రెండు కోట్లో, మూడు కోట్లో దీనికి ఖర్చు చేయండి. నిధుల కేటాయింపు చేసి పనులు ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను .

మొదటి బ్రాంచ్ కెనాల్ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. 11 కి.మీ . నిడివి గల ఈ కెనాల్‌కు సంబంధించి ఇప్పటికే 9 కి.మీ . పనులు పూర్తి చేశారు. ఇక కేవలం 2 కి.మీ . కెనాల్ పనులు పూర్తి చేస్తే మీరు అనుకున్నటువంటి 9300 ఎకరాలే గాకుండా , ఆ కాలువకు ఇరువైపులా వున్న భూమి కూడా సాగు అయ్యే అవకాశం వుంది. ఇంకా ఎక్కువ నీటిని ఆ ప్రాంత రైతాంగానికి ఇచ్చే అవకాశం వుంటుంది. కావున ఈ ఫస్ట్ బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయడానికి ఈ సంవత్సరం నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

2ఎ బ్రాంచ్ కెనాల్ గురించి చెప్పాలంటే, దీనిక్రింద 142 కరువు మండాలాల్లో రాపూర్, సైదాపురం అనే రెండు మండలాలు కూడా వున్నాయి. కరువుతో అల్లాడిపోతున్న పరిస్థితుల్లో వున్న ఈ మండలాల రైతాంగానికి నీరు అందించాలంటే ముఖ్యంగా ఈ 2ఎ బ్రాంచ్ కెనాల్ పనులు చేయాలి. దీనికి నిధులు మంజూరు చేయాలి. పనులు చేపట్టడానికి రూ.19కోట్లు కావాలని మీరు అంచనా వేస్తే జనవరి 2001 నాటికి రూ.8కోట్లు ఇచ్చినట్లు లెక్కల్లో వుంది. ఈ సంవత్సరం కూడా మూడు

కోట్లో, నాలుగు కోట్లో దీనికి మంజూరు చేయండి, కొద్దిగా మిగిలిన ల్యాండ్ అక్విజిషన్ పని పూర్తి చేయండి. 2ఎ బ్రాంచ్ కెనాల్ ఇప్పటికే చాలావరకు త్రవ్వడం జరిగింది. మిగిలిన పనులు పూర్తి చేస్తే ఈ 2ఎ కెనాల్ ద్వారా 23700 ఎకరాలకు మీరు సాగునీరు అందించవచ్చు . అందుకని మిమ్ములను కోరేదేమంటే, ఈ ఒకటవ, 2ఎ,2బి, 3వ, లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్స్ పూర్తి స్థాయిలో వస్తే కండలేరు రిజర్వాయర్ ద్వారా మెట్టప్రాంతాలైన రాపూర్, ఆత్మకూరు నియోజకవర్గాల్లో, వెంకటగిరిలోని కొద్ది ప్రాంతంలో దాదాపు 50వేల నుంచి 60వేల ఎకరాలకు రాబోయే రెండు సంవత్సరాల్లో సాగునీరు అందించడానికి అవకాశం వుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి. విజన్-2020లో మీరేమంటున్నారంటే, ఒక్క టిఎంసి కు రూ.50 కోట్లు ఖర్చు పెట్టి రైతాంగానికి సాగునీరు అందిస్తామని అంటున్నారు, ఆలోచన మంచిదే . ఒక్క టిఎంసి కు కేవలం రూ.4కోట్లు ఖర్చు చేస్తేనే నెల్లూరు జిల్లాలోని మెట్టప్రాంత రైతులకు సాగునీరు వచ్చే అవకాశం ఎక్కువగా వుంది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రధానమైన ప్రాజెక్టుగా తీసుకోండి. దీనికి నిధులు కేటాయించండని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం మనవి చేయాలి. సమావేశాల్లో ఎపుడైనా మేము ఏదైనా సమస్య మీద మాట్లాడినపుడు, మేము స్ట్రాటజీ పేపర్ ఇచ్చాం, దాన్ని చదివారా, చదువుకుని వస్తున్నారా? అని అడగడం ప్రధానపక్షానికి ఒక పెద్ద అలవాటైంది. అది తప్పని నేను అనడం లేదు. ప్రభుత్వపరంగా ఇచ్చిన దాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలి, దాని మీద ఆలోచన చేయాలి, మాకు తోచిన సలహాలు ప్రభుత్వానికి ఇవ్వడానికే ఆవిధంగా వారు పేపర్స్ ఇచ్చారని నేను భావిస్తున్నాను. ఈ స్ట్రేటజీ పేపర్లో మీరు ఇచ్చిన అంకెలకు సంబంధించి ఒకదానితో ఒకటి పొంతన వుందా? తర్వాతైనా పరిశీలన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మ. 12.40

ఈ మార్చి 31 లోపల తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద ఇప్పటికి 38వేల ఎకరాలకు సాగునీరు అందించాము. 2000-01 పూర్తి అయ్యేటప్పటికి 31,765 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని 2000-01 డిమాండ్సులో ఇవ్వడం జరిగింది. ఈ 38వేల ఎకరాలకు ఈ మధ్య నాలుగు సంవత్సరాలలో ఇచ్చిందా? 1994 ప్రాంతంలోనే ఈ సాగునీరు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత కడుప, నెల్లూరు, ప్రకాశంలో కాని ఒక్క ఎకరా ఆయకట్టుని అయినా తెలుగు గంగలో డెవలప్ చేయడానికి ప్రయత్నం చేశారా? స్ట్రేటజీ పేపర్లో On Telugu Ganga Project, the Government have spent Rs.450 crores during the last four years and have achieved new irrgation in an extent of 1.20 lakhs acres in Rayalaseema and uplands of Nellore District.ఒక వైపు మీరు ఇచ్చిన డిమాండు గ్రాంటు పుస్తకంలోనే, 38 వేల ఎకరాలకు నీరు ఇచ్చామని అన్నారు. 2001కి 31,765 ఎకరాలకు నీరు ఇచ్చామని అన్నారు. ఆ విధంగా స్ట్రాటజీ పేపరులో లక్షా ఇరవై అయిదు వేల ఎకరాలకు సాగునీరు అందించాం కాబట్టి భవిష్యత్తులో మరో కార్యక్రమం చేస్తామని స్ట్రాటజీ పేపర్ ఇస్తే దానిని చదివి సలహాలు ఇవ్వమంటే ఏ విధంగా ఇవ్వాలో తమరే చెప్పండి. అటువంటి అసత్యపు ప్రకటనలతో రైతాంగాన్ని మోసపుచ్చడం మంచిది కాదని తెలియచేస్తున్నాను. వాస్తవాలను మాట్లాడుకుందాము. వాస్తవాలకు సత్యదూరమైన వాటిని ప్రక్కన పెట్టి, వాస్తవాలను ఆలోచిద్దాము. వాటి ప్రకారం ప్రణాళికలు తయారుచేసుకుందాము. ఆ విధంగా వారికి నీరు అందించే ప్రయత్నం చేస్తామనే అభూతకల్పనలతో స్ట్రేటజీ పేపర్ లో ఉంటే, ఏ విధంగా అర్థం చేసుకోవాలి. దీని గురించి ఒకసారి ఆలోచన చేయమని కోరుకుంటున్నాను. ఈనాడు మెట్ట ప్రాంతాలలో నెల్లూరు జిల్లాలోని కావలి, ప్రకాశం జిల్లాలో భాగం అయిపోయింది. ప్రకాశం జిల్లాలోని గుడ్లూరు మండలంలో కాని నెల్లూరులోని ఉదయగిరి నియోజక వర్గం క్రొత్త మండలాలుగా వస్తున్నాయి. గుడ్లూరు మండలంలో కావలి ప్రాంతంలో సరైన సాగునీరు లేక రైతులు బాధపడుతూ ఉంటే వారికి సాగునీటి జలాలను అందించాలి . దానికి సమృద్ధిగా నిదులు కేటాయించాలి. ఆ విధంగా కేటాయించినప్పుడే మీరు ఆశించిన సోమశిల, ఖండలేరు రిజర్వాయర్లలో తెలుగు గంగ ప్రాజెక్టు అంతర్భాగం అయినటువంటి ఈ ప్రాజెక్టు అన్ని ఉపయోగపడతాయి. నెల్లూరు జిల్లా పార్ట్ అయిన ప్రకాశంలో ఉన్న మెట్ట ప్రాంత రైతాంగానికి మీరు న్యాయం చేసిన వారు అవుతారు. ఇప్పటికే ఒక అపవాదు ఉంది. ఆ విషయం

ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. తెలుగు గంగ ప్రాజెక్టు అంటే కేవలం చెన్నై నగరానికి మంచినీరు పంపే ప్రాజెక్టుగా ఒక అపవాదు ఉంది. మంత్రిగారు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. రైతుల పట్ల ఆసక్తి, ఆలోచన విధానం కలిగిన వ్యక్తి. వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. సాగునీటి జలాలకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆలోచన కలిగిన వ్యక్తి. అటువంటి అపవాదును మీరు వేసుకోవద్దు. నాన్ డెల్టా ప్రాంతమైన రాయలసీమ, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో మెట్ట ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా వీటిని తీర్చిదిద్దమని కోరుతున్నాను. ఆ విధంగా నిధులు కేటాయించమని కోరుతున్నాను. సోమశిలకు నిధులు కేటాయిస్తామన్నారు. రు.120 కోట్లు భూసేకరణకు కేటాయించాలి. యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్సు ప్రోగ్రామ్ క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే సమన్వయంతో నిదులు కేటాయించాలి. గతంలోనే 97-98 సంవత్సరం నుంచి 2001లోపల , ఈ భూ సేకరణ పూర్తి చేస్తామని ఒక షెడ్యూల్ వేసుకున్నారు. కాని అది నిర్వీర్యం అయిపోయింది. ఆ ప్రణాళికకు మీరు ఆలోచన చేసిన విధానానికి వ్యతిరేకంగా జరిగింది. నిధుల కేటాయింపు జరగలేదు. కేంద్ర రాష్ట్రాల సమన్వయం కుదరలేదు. మీరు ఖర్చు పెటిన రు.42 కోట్లపాయలలో రు.22కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చాయి. మీరు పూర్తి చేస్తామన్న 2001 రానే వచ్చింది. ఈ నెల 31వ తేదికి షెడ్యూల్ పూర్తి కాబోతుంది. షెడ్యూల్‌ను రివైజ్ చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. మంత్రిగారు చెప్పేది కూడా తెలుసు. రివైజ్ చేసి, రీషెడ్యూల్ చేస్తామని, 2004 సంవత్సరం వరకు దీనిని మరల పొడిగించి, రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పబోతున్నారు. వారి రిపోర్టులలో ఉంది. ఇప్పటికే ఆరు సంవత్సరాలు ఆలస్యం అయిపోయింది. 1994లో రు.22కోట్లతో భూసేకరణ పూర్తి కావలసిన సోమశిల రిజర్వాయరుకు ఈ రోజు రు.120కోట్లు పెరిగింది. తిరిగి మరల నాలుగు సంవత్సరాలు పొడిగిస్తూ పోతే రు. 120కోట్లు కాస్తా రు.250 కోట్లు అయినా ఆశ్చర్యపోనక్కరలేదు. దీని మీద తిరిగి చర్చలు జరపవలసిన అవసరం ఉంది. 2004 కాకుండా దీని మీద దృష్టి సారించి రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రు.120కోట్లు భూసేకరణకు ఇచ్చి, దీనిని పూర్తి చేయమన్నట్లయితే, సోమశిల రిజర్వాయరులో అధికంగా నిధులు వెచ్చించవలసిన అవసరం లేకుండా పోతుందని మనవి చేస్తున్నాను. ఈ రిజర్వాయరు నీటి సామర్థ్యం పెంచడానికి నాబార్డు నుంచి నిధులు తెస్తామంటున్నారు. బ్రాంచ్ కాలువలు అక్కడున్నా పనులు జరుగకపోతే, ఇంత నీరు నిలువ పెట్టి, ఆ నీరు ఎవరికి ఇవ్వాలి? కాలువలు లేకపోతే ఈ రిజర్వాయర్ల నుంచి రైతుల పొలాలకు నీళ్లు ఎలా ప్రవహింపచేస్తారు? సోమశిల ప్రాజెక్టు క్రింద ఉన్న ఉత్తర దక్షిణ ప్రాజెక్టులకు గాని కణుపూరు కాలువకు, కావలి కాలువకు నిధులు మంజూరు చేయండి. పూర్తి సామర్థ్యంతో ఆ కాలువలన్నీ పూర్తి చేసి ఖరీఫ్‌లో మూడు లక్షల ఇరవై వేల ఎకరాలకు, రబీలో లక్షా ముప్పై తొమ్మిది వేల ఎకరాలకు నీరు అందించడానికి పనులు ప్రారంభించండి. నిధులు మంజూరు చేసి రైతాంగానికి ఆ నీరు అంధించే విధంగా ప్రయత్నం చేయమని కోరుతున్నాను. ఒకటవ బ్రాంచ్ కాలువ, టు-ఎ బ్రాంచ్ కాలువ, టు-బి బ్రాంచ్ కెనాల్, లెఫ్ట్ బ్రాంచ్ కెనాలు, రాపూరు, ఆత్మకూరు పార్ట్ ఆఫ్ వెంకటగిరి నియోజకవర్గంలో మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే విధంగా, వాటికి నిధులు కేటాయించండి. పనులు ప్రారంభించమని చెప్పండి. రిజర్వాయర్లలో నీరు నిండినా, ఆ నీరు నెల్లూరు జిల్లా రైతాంగానికి ఉపయోగపడకుండా పోతుందని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం కేటాయింపులు చేయండి. పనులు ప్రారంభించమని మీ అధికారులకు ఆదేశాలు ఇవ్వండి. ఆ విధంగా చేస్తేనే సోమశిల, తెలుగు గంగ రిజర్వాయరు, ఖండలేరు రిజర్వాయర్ల విషయంలో మీరు చేసిన లక్ష్యాలు సాధించడానికి వీలౌతుంది. 2020 విజన్ డాక్యుమెంటులోకాని,స్ట్రేటజీ పేపర్‌లో కాని ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెటు ఆన్ డిమాండ్సు అండ్ గ్రాంట్సులో మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్‌లో మీరు పొందుపరిచిన నిధులకు సార్థకత దొరుకుతుంది. మీరు అతి కొద్ది మొత్తంతో రైతాంగాన్ని ఆదుకోవడానికి మీకెంతో అవకాశం ఉంది. ఆ విధంగా చేసినట్లయితే తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో ఆ ప్రాంత ప్రజానీకానికి ఉన్న అభిప్రాయాన్ని తొలగించడానికి అవకాశం ఉంటుంది.

మ. 12.50

తప్పనిసరిగా , సోమశిల ప్రాజెక్టులో చేపట్టిన డామ్ భద్రతా పనులకు, ఇతర కాలువలకు కలిపి నిధులు కేటాయించండి? తూర్పు కాలువకు కేటాయించండి? కాంటూరు ప్రోగ్రావ్ గురించి ప్రపోజల్స్ ఇచ్చారు . వెంటనే ఆమోదం తెలిపి దాన్ని కూడా ప్రారంభించే ప్రయత్నం చేయండి? కండలేరు రిజిర్వాయరు లోని బ్రాంచి తలవ నిధలతల విడలదత చేసి, ఈ సంవత్సరం కాలువ పనులు ప్రారంభించి మెట్ట ప్రాంతాలను ఆదుకోండి? మంత్రిగారు సానుకూలంగా స్పంధించి రెండు మెట్ట ప్రాంత రైతాంగానికి మేలు చేకురుస్తారని భావిస్తున్నారు . ఆయన ఆలోచనా విధానం, ఆయన చెప్పే సమాధానం మా ప్రాంత రైతాంగానికి మేలు కలిగే విధంగా వుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి . బ్రహ్మయ్య (రాజంపేట) ః అధ్యక్షా, 1983లో రాయలసీమ లోని రైతుల గోడును తీర్చడానికి శ్రీ ఎన్ .టి . రామారావుగారు తెలుగు గంగను ప్రారంభించారు . దీనిలో కడప జిల్లాలో వుండె బద్వేల్, మైదుకూరు, రాజంపేట మరియు కొన్ని ప్రాంతాలలో లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆరో జు దీనిని ప్రారంభించారు . ఈ తెలుగు గంగ, ముఖ్యంగా మంత్రిగారు పెట్టిన బడ్జెట్‌లో రాయలసీమ రైతాంగం కలలు కన్న వి నెరవేరుతాయని ఆశాభావం కపింపించడం లేదు . మీ అందరికి కూడా తెలుసు . ఈ తెలుగుగంగ కోసం రిపోర్టు ఇచ్చిన సంగతి తీసుకొని, ఆరోజు రిజర్వాయరు దగ్గర తమిళనాడు ముఖ్యమంత్రి మరియు మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ .టి . రామారావుగారు ప్రారంభించారు . ఇదివరకు గత ప్రభుత్వం తప్పు అనడం లేదు . ఏ ప్రాజెక్టు అయినా సకాలంలో పూర్తి కావాలంటె, మొట్టమొదట లాండు ఎక్విజిషన్ త్వరగా చేయాలి . దాని వల్ల ప్రాజెక్టులు నిలబడిపోతున్నాయి . ఇప్పుడే మన గౌరవసభ్యులు శ్రీ ఆనంరామనారాయణ రేడ్డిగారు చెప్పారు . వాటర్ అంత వుండదు అంటె, సామర్థ్యం కలిగిన ప్రాజెక్టును పూర్తి చేసి, లాండు ఎక్విజిషన్ చేసి, ఇళ్లు కేటాయించి కంక్లూడ్ చేయకుంటె, ఏ విధంగా వుంటుంది . కొత్తగా వచ్చే దాంట్లో, ఫైనాన్షియల్‌లో ఇప్పుడు ఒక్క టిఎంసికి సేకరించడానికి 50 కోట్లు అవుతుందని గౌరవసభ్యుడు చెప్పారు . పూర్తిగా వున్న ప్రాజెక్టులో ఎక్కువ నీరు నిలువ వుంచుకోవాలంటె, సోమశిలకు సంబంధించిన భూసేకరణ కూడా ఒక ప్రాబ్లమే . తెలుగు గంగ ప్రాజెక్టు కర్నులు జిల్లా నుంచి కడపలో వచ్చింది ఏమో గాని, కడప జిల్లాలో భూసేకరణ వల్ల సాగడం లేదని మీద్వారా గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను . కాని, ఈ విషయంలో కూడా తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్నదని గత ఎన్నికలలో కూడా ప్రామిస్ చేయడం జరిగింది . కాని , దాని మీద ఆశలు పెట్టుకున్న ప్రజానీకం – కడపలో తెలుగు గంగ వస్తుంది, బీడు భూములు పండుతాయని, రైతుల యొక్క ఆశలు చిగురిస్తాయని ఆశలు పెట్టుకున్నారు . ఆ విషయాన్ని గౌర వ మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది . చిన్న ముక్కపల్లి, వీర బ్రహ్మేంద్రస్వామి రిజర్వాయరు వర్కుగాని జరగలేదు . ఒక్క నీరు చుక్క కూడా పోలేదు . భూసేకరణ కూడా జరుగలేదు . దాని విషయంలో అధికారుల నిర్లక్ష్యం అని చెప్పలేము . ఈ పరిస్థితుల్లో – ఈ సంవత్సరం దీనిని తెలుగు గంగ కడప జిల్లాలోకి తేవాలని కనీసం ఈ కాలువ పనులు అయినా పూర్తి చేసి తెలుగు గంగ వస్తుందని ఆశిస్తున్నాను . రాయలసీమ ప్రజానీకానీకి హామీ ఇవ్వాలి . దుర్భిక్షంలో వుండె ప్రాంతంలో తెలుగు గంగ కు సంబంధించిన భూసేకరణ పూర్తి చేసి – ఏది అయితే ఆనాడు రామారావుగారు ఇచ్చిన హామీని పరిష్కరిస్తారా? అప్పుడు ప్రభుత్వానికి ప్రజలు నమ్ముతారు . సోమశిల ప్రాజెక్టులో నీరు విలువ పెట్టకూడదు అంటున్నారు . నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లా, సుభిక్షంగా వుండడం, మద్రాసుకు నీరు తీసుకెళ్లడం, జరగాలంటె, నీరు స్టోరేజి వున్నప్పుడే జరుగుతుంది . దీనికి సింబంధించి 1991 – 94వరకు సోమశిల పనుల్లో చాలా జాప్యం జరిగింది . ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు విషయంగాని, 1979లోగాని, 1983లోగాని తిరిగి ప్రత్యేకమైన సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిని భూసేకరణలో టైమ్ పడుతుంది . మొన్న ఫ్లడ్ వచ్చినప్పుడు కూడా కుందూ నది ప్రవాహం , పెన్నా నదిలో నీరు వచ్చింది . ఒక ఇంజనీరు రిపోర్టు పంపించారు .

కుందూ నది పెన్నా నది నీరు విలెజిలో తక్కువ వుండడం వల్ల ఆ గ్రామంలో 8 గంటలు మాత్రమే నీరు వుందన్నారు. పెన్నానదికి కుందూ, చెయ్యేరు, పాపాగ్ని, విషధ, బహుద మొదలగు ఉపనదులు కలవు. గౌరవసభ్యులు చెప్పినట్లు, ఎక్కువ నీరు సోమశిలలో నిలువ లేక దాదాపు 10 – 15 టిఎంసిల నీరు సముద్రంలోకి వేస్టుగా పోతున్నది. దాని ఉపనదులు ఒక్కసారి వర్షకాలంలో వచ్చినప్పుడు సోమశిల పరిస్థితి ఏమిటి? సోమశిల ముంపు దశలో ఇక్కడ వుండే 63 గ్రామాల ప్రజలు వుంటారా లేదాయనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటె, ఒక ఇంజనీరు – సూపరింటెండెంటుగారు చెపుతున్నారు. 8 గంటలు మాత్రమే నీరు వుందన్నారు. ప్రజలు చనిపోవడానికి ఒక్క గంట వున్నా ఎంతో మంది ప్రాణాలు పోతాయి. దీనిని యుద్ధప్రాతిపదిక మీ ద చేయాలి. అధికారులు వున్నారు – ప్రభుత్వం డబ్బు ఇస్తున్నది. డబ్బులు కూడా 20 కోట్లు ఎల్ఓసి పంపించారు. కాని, లాండు ఎక్విజిషన్ చేసే డిపార్టుమెంటు నిమ్మకు నీరెత్తినట్లు వుంది. ఎవరు వస్తారు మన కోసం అని ఎదురు చూస్తున్నారు. ఈ విషయంలో మాత్రం గౌరమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి ప్రత్యక్షంగా తీసుకొచ్చాము. ఒకసారి, 1984 , 1995లో లాండు ఎక్విజషన్‌కు సంబంధించి డిఎన్ – డిడిలు జారీ అయ్యాయి. ఎక్సుపార్టీ వుంది. ఇంకా ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాల్లో ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దాని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. నెల్లూరు జిల్లాకుగాని, రాయలసీమకు గాని సోమశిల ప్రాజెక్టును పూర్తి చేసుకోవడానికి తీసుకుంటున్న చర్యలను గాను ప్రభుత్వాన్ని అభినంధించడం జరుగుతున్నది. లాండు ఎక్విజషన్ పూర్తి కాకుంటె, ప్రగతి ఏదీ సాధించలేము. తెలుగు గంగ విషయంలో రు. 100 కోట్లు పెట్టారు. అది చాలదు. 150 కోట్లు కు తక్కువ లేకుండా పోయినసారి బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఉపయోగం మాత్రం లేకుండా పోయింది. ఈ తెలుగు గంగ కడపలో ప్రవేశించి, రాయలసీమకు రావడం ప్రభుత్వం చేస్తున్ని దాంట్లో, ఇది ఒక మంచి పనిగా నిలబడుతుందని ఆశగా వుంది. ఈ ప్రాజెక్టు కింద వచ్చేటప్పటికి ఇంకా కొన్ని సమస్యలు మాకు వస్తున్నాయి. ఎప్పుడు అయితే వీరబ్రహ్మేంద్ర ఏ రియాలో వున్న 14 గ్రామాలలో వచ్చే పరిస్థితి లేదు. ఇది పూర్తి చేయగలిగినప్పుడు ఈ రెండు ఉపనదులు చిన్న ముక్కల ప్రవాహం ద్వారా ప్రవహించి సోమశిలకు చేరడం జరుగుతుంది. అధ్యక్షా, ఈరోజు కూడా మనం అనుకున్నట్లు పునరావాసం గురించి కూడా ఒ క ప్రాబ్లమ్ వుంది. 1989 వరకు సోమశిల ప్రాజెక్టు ఇండివిడ్యుయల్ అన్నారు. తరువాత తెలుగు గంగ లో అంతర్భా గం అన్నారు. ఇవన్ని కన్‌ఫ్యూజన్‌గా వుంది. తెలుగు గంగ పునరావాసం వుండేటప్పుడు సోమశిల ప్రాజెక్టు కింద వుండె భూమి అతి సారవంతమైంది. దాదాపు 2 లక్షల 14 వేల ఎకరాలు భూమి మునిగిపోతున్నది. మిగిలిన వారి ఇళ్లు వాకిలి పోతున్నది. పునరావాసం 1989 నుంచి తీసి వేస్తారని , భూములు కోల్పోయిన వారందరికి కుడా కనీస సౌకర్యాలు లేవు. 1983లో సెటిలి చేసినా ఆ గ్రామాల్లో ఈరోజు వరకు మంచినీటి సౌకర్యం కూడా నోచుకోలేదు. కనీసం పూర్తి రిహాబిలిటేషన్ కాకపోయినా కనీసం వసతులు కోసం అయినా ఆ మాధవరం, బోయిన పలి తదితర గ్రామాలలో ఏర్పాటు చేయాలి. సోమశిల ప్రాజెక్టు విషయంలో 1991లో రిసెటిల్ మెంటు ఇచ్చారు. వారికి కనీసం భూమి కూడా ఇవ్వలేదు.

మ. 1.00

వారు స్వంతగా రోడ్డు సౌకర్యం,మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసుకున్నారు. మిగతా జిల్లాలలో కొత్తగా పొలాలు సాగులోకి వస్తూ వుండగా,మా దురదృష్టం ఏమిటో గాని , సంవత్సరానికి రెండు పంటలు పండించే సారవంతమైన భూములు నీట మునిగిపోతున్నాయి. తెలుగుగంగ ద్వారా మద్రాసుకు మంచినీటిని తరలిస్తున్నారు. బద్వేలు, రాజంపేట నియోజకవర్గాలలోని ముంపువాసుల కోసం ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టబోతున్నది? వారికి రిహాబిలిటేషన్ ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నిస్తున్నాను. మంత్రిగారు యిప్పటికైనా ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ప్రజలు తెలుగుదేశం పార్టీని, ముఖ్యమంత్రిని, ఆయన వాగ్దానాలను నమ్ముతున్నారు. బద్వేలు ఎన్నికల్లో మీరు ఘనవిజయం సాధించారు. వీరారెడ్డి గారు చివరి క్షణం వరకు తెలుగుగంగ, తెలుగుగంగ అంటూనే తుది శ్వాస విడిచారు. వెంటనే తెలుగుగంగ పనులను చేపట్టి పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను. 20 వేల ఎకరాలకో 35 వేల ఎకరాలకో నీరు యిచ్చామనేది కాకుండా ,మిగతా తెలుగుగంగ పనులను పూర్తి చేసి కడప జిల్లాకు నీరు అందించగలరా? అంతే కాకుండా భూసేకరణ విషయంలో ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తవుతేనే ప్రాజెక్టు పూర్తవుతుంది. నేను ఇంజనీర్స్‌తో కూడా ఈ విషయంలో మాట్లాడాను. తెలుగుగంగ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. డి. శివరాం (కందుకూరు) : అధ్యక్షా, కందుకూరు మండలం, కందుకూరు డివిజన్ ఒకప్పుడు నెల్లూరు జిల్లాలో భాగంగా వుండేవి. డెవలప్ చేయాలనే వుద్దేశంతో ఆ జిల్లా నుండి వేరు చేసి ప్రకాశం జిల్లాలో కలిపారు. అటూ, ఇటూ కాకుండా రెండింటికి చెడిన రేవడి మాదిరిగా తయారయింది. కావలి మా పక్క నియోజకవర్గమే. గుడ్లూరు, ఉలవపాడు మండలాలకు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆ ప్రాంతమంతా పచ్చని పంటలతో కలకల్లాడుతూ వుంటుంది. అర కిలోమీటర్ కాలువ త్రవ్వినట్లయితే ఆ మండలాల్లోని ప్రజల దాహార్తి తీరడమే కాకుండా వందల ఎకరాల భూమికి సాగునీరు కూడా లభిస్తుంది. మాకు వేరే అవకాశం లేదు. ఇచ్చిన చోటనే నీరు యివ్వడం, వున్న వారినే యింకా ధనవంతులను చేయడం కాకుండా ఈ మండలాల విషయం కూడా చూడండి. వారికి యిచ్చే నీరు వారికి యివ్వవలసిందే, అందుకు మాకు అసూయ లేదు. వారితోబాటు మాకు కూడా త్రాగడానికి గుక్కెడు నీరు, సాగునీరు యివ్వవలసిందిగా కోరుతున్నాను. గ్లాసెడు మంచినీరు, బకెట్టుడు సాగునీరు కావాలనేదే నా భావన. సాగునీరు, త్రాగునీరు లేనట్లయితే ఆ ప్రాంతం డెవలప్ అయ్యే అవకాశం లేదు. మాది సీ కోస్ట్ కూడా . నేను చాలాసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. మంత్రిగారికి కూడా తెలుసు. నిజాం సాగర్ ఏరియా డెవలప్‌మెంట్ విషయం వారికి తెలుసు. ఫ్లడ్ వాటర్స్ ఎక్కువ వచ్చినప్పుడు మా ప్రాంతానికి నీరు యివ్వడానికి అవకాశం వుంది. అమిత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం తెచ్చిపెట్టే ప్రాంతం మాకు వుంది. నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మీరు చేయగలిగితే రాబోయే తరాల వారు కూడా మీకు కృతజ్ఞులుగా వుంటారు. పార్టీలను పక్కకు పెట్టి ఈపని చేయగలుగుతే ఇది మా అందరికీ జీవనస్మృతిగా మిగులుతుంది. గుడ్లూరు, వులవపాడు మండలాలకు సోమశిల ద్వారా నీరు యివ్వాలని ప్రార్థిస్తూ , సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. దుర్గా ప్రసాదరావు (గూడూరు) : అధ్యక్షా, నెల్లూరు జిల్లా అనగానే ప్రతి ఒక్కరు డెల్టా ప్రాంతం అని భావిస్తూ వుంటారు. హైవే 5 వెళ్లే కదిరి మొదలైన ప్రాంతాలను చూసి నెల్లూరు జిల్లా అంతా అదేమాదిరిగా వుంటుందనుకుంటే ఆ అభిప్రాయం చాలా పొరబాటు. వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి , ఇవన్నీ మెట్ట ప్రాంతాలు. కావలి లాగా మిగతా ప్రాంతాలు కూడా సశ్యశ్యామలం కావాలంటే సోమశిల సామర్థ్యం పెంచవలసిన అవసరం వుంది. 78 టియంసి వాటర్ స్టోరేజ్ కోసం డిజైన్ చేయబడితే , ల్యాండ్ ఆక్విజిషన్ ప్రాబ్లమ్స్ వల్ల 36 టియంసి మాత్రమే నిల్వ చేసే పరిస్థితి ఈనాడు వుందని తెలియజేస్తున్నాను. 78 టియంసి సోమశిల కెపాసిటీ కాగా 36 టియంసి వాటర్ మాత్రమే నిల్వచేసే పరిస్థితి వుంది. కండలేరులో 68 టియంసి స్టోర్ చేయవలసి వుండగా 15 టియంసి మాత్రమే స్టోర్ చేస్తున్నాము. డిడిఆర్‌సిలో మాట్లాడినా, ఎక్కడ మాట్లాడినా షేరింగ్ రైట్స్ గురించి మాట్లాడుతూ వుంటారు. రైపేరియన్ రైట్స్ గురించి మాట్లాడుతూ వుంటారు. సోమశిల తెలుగుగంగలో పార్ట్ అయినప్పుడు మెట్టప్రాంతం వారికి కూడా డెల్టా ప్రాంతం వారితో సమానంగా రైపేరియన్ రైట్స్ వున్నాయనే విషయం తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో మంత్రిగారికి అక్కడి పరిస్థితులను వివరించి , కండలేరు నుండి కెసి కెనాల్ ద్వారా మెట్ట ప్రాంతానికి నీరు యివ్వాలని కోరుతే మంత్రిగారు యిచ్చారు. బ్రాంచే కెనాల్స్ లేనప్పుడు ఎలా నీరు తీసుకుపోతారని అడిగితే సైఫన్ సిస్టం ద్వారా కొంత ప్రాంతానికి నీరు తీసుకుపోతామన్నాము. అందుకు అధికారులు అడ్డుపడితే , మంత్రిగారే కొబ్బరి కాయకొట్టి జలపూజ చేసి సైఫన్ సిస్టం ద్వారా నీరు తీసుకుపోయే ఏర్పాటు చేశారు. గూడూరు చెరువుకు ఈ సిస్టం ద్వారా 15 రోజుల్లో నీరు వస్తాయనుకుంటే వారం లోనే నీరు రావడం ప్రారంభం అయింది. బ్రాంచ్ కెనాల్స్ లేకపోవడంవల్ల , ఆల్టటర్‌నేటివ్ మెథడ్ శరణ్యం అయినందున , ఆ విధంగానే వెంకటగిరి,

గూడూరు, సూళ్లూరుపేటలకు నీరు తీసుకుపోయే పరిస్థితి వచ్చింది. కొన్ని చోట్ల రైతులు కాల్వలు తవ్వుకున్నారు. కాల్వలు తవ్వని చోట పైరు ఎండిపోయింది. కాల్వలు వున్న చోట పైరు పచ్చపడింది. ఆల్టర్‌నేటివ్ మెథడ్స్ ద్వారా నీరు వచ్చిన చోట్ల పైర్లు వేసుకోగలిగారు. గౌరవముఖ్యమంత్రిగారు గూడూరు పట్టణానికి వచ్చినప్పుడు మేము చెప్పాము. రామనారాయణరెడ్డిగారు చెప్పిన బ్రాంచ్ కెనాల్స్ కాకుండా నాల్గవ, ఐదవ, ఏడవ బ్రాంచ్ కెనాల్స్ ద్వారా వెంకటగిరి,గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు నీరు తీసుకుపోవచ్చు. ఆ విషయం కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవాలి. ఈనాడున్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని, రైతాంగాన్ని ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేయాలి. అందుకోసం పైలెట్ ప్రాజెక్టుగా ముందు ఒక్కొక్క బ్రాంచ్ కెనాల్‌ను మూడు లేక నాలుగు కిలోమీటర్లు ప్రారంభిస్తే , రైతాంగం కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారు. రైతాంగం, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ కోరేది ఏమంటే షెడ్యూల్డ్ రేట్స్‌కు జన్మభూమి క్రింద యిస్తే , వారు తామే స్వయంగా తవ్వుకుంటామని అన్నారు. ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాబ్లమ్స్ గురించి చెబుతాను. యస్‌సిలకు కొన్ని చోట్ల బంజరు భూములు యిచ్చారు. వారికి కాంపెన్‌జేషన్ యివ్వమంటే గవర్నమెంట్ భూములే కనుక కాంపెన్‌జేషన్ యివ్వవలసిన అవసరం లేదని, వేరేచోట ఆల్టర్‌నేటివ్‌గా భూమి యిస్తామని అంటున్నారు. ఈ ప్రాజెక్టుకోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. రు. 50 లక్షలో లేదా మేక్సిమం రు. 2 కోట్ల దాకా కేటాయిస్తే ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య తీరుతుంది. ముందు దాన్ని క్లియర్ చేయండి. మాకు ఛీఫ్ ఇంజనీర్ కార్యాలయం శ్రీకాళహస్తిలో వుంది. సిఇతో మాట్లాడితే డిడిఆర్‌సి కూడా కాళహస్తికి మారుస్తే బాగుంటుందని సూచించారు. రెండు , మూడు సార్లు మంత్రిగారే సమస్యలు సాల్వ్ చేశారు. నాల్గవ, ఐదవ, ఏడవ బ్రాంచ్ కెనాల్స్‌కు ప్రాధాన్యత యిచ్చి మెట్ట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని తమ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

మ. 1.10

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి (కావలి) : అధ్యక్షా, మా కావలి నియోజకవర్గం అంతా మెట్టప్రాంతం . తెలుగుగంగకు సంబంధించి సోమశిల ప్రాజెక్టు క్రింద కావలి కెనాల్ ఒక ప్రక్క వుంది. మేము టెయిల్ ఎండ్‌లో వున్నందున కావలి కెనాల్ వున్నా మాకు పంటలు పండే పరిస్థితి లేదు. కావలి కెనాల్ డిజైన్ చేయడంలోనే లోపం వున్నందున వాటర్ సరిగా రావడం లేదు. డిజైన్ మార్చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. కావలి నియోజకవర్గంలోని రెండు మండలాలకు ఈ కాల్వ వస్తుంది. నార్త్ ఫీడర్ ఎక్స్‌టెన్షన్ యిస్తే కొండాపురం, కలిగిరి ప్రాంతాలకు నీరు వచ్చే అవకాశం వుంది. ప్రస్తుతం కొండాపురం, కలిగిరి మండలాల్లో త్రాగు నీరు లేని పరిస్థితి వుంది. తెలుగుగంగ కెనాల్ ఎక్స్‌టెన్షన్ యివ్వగలుగుతే త్రాగునీటితోబాటు సాగునీరు కూడా లభించి కావలి నియోజకవర్గం సశ్యశ్యామలం కావడానికి అవకాశం వుంది. ఇప్పుడు కావలి కెనాల్‌క్రింద 28 వేల ఎకరాలు సాగు క్రింద వున్నా , ఇంకా 75 వేల ఎకరాలకు నీరందే అవకాశం వుంది. అందుకోసం కాల్వ మోడరేషన్ పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. కెనాల్స్ వున్నా బ్రాంచ్ కెనాల్స్ కొరకు సర్వే జరగలేదు. తెలుగుగంగ నార్త్ ఫీడర్ ఎక్స్‌టెన్షన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రు. 15 కోట్లో, రు. 20 కోట్లో వెచ్చిస్తే 30, 40 వేల ఎకరాలు సాగులోకివచ్చే అవకాశం వుంది. తప్పకుండా ఈ ప్రాజెక్టు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం కూడా వుంది. ఫ్లోరైడ్ కంటెంట్ గల వాటర్ యిక్కడ వుంది. ఈ కెనాల్ వల్ల సాగునీరు, త్రాగునీటి అవసరాలు రెండూ తీరతాయి. ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయరామరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, నెల్లూరు జిల్లాకు సోమశిల ప్రాజెక్టు వరప్రసాదిని. మా జిల్లాలో 11 నియోజకవర్గాలు వుంటే, అందులో 10 నియోజకవర్గాలకు, సోమశిల ప్రాజెక్టు ద్వారా కొద్దో గొప్పో నీరువచ్చే అవకాశం వుంది. ఉదయగిరికి మాత్రం ఒక్క బొట్టు నీరు వచ్చే అవకాశం కూడా లేదు. దీనికి సంబంధించి లిఫ్ట్ ప్రొవిజన్ ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. తద్వారా రెండు టియంసి వాటర్ మరలించే అవకాశం వుంది. దాని కొరకు యిన్వెస్టిగేషన్ చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా నెల్లూరు, కడప జిల్లాలకు ఉపయోగపడే కార్యక్రమం వుంది.

కడప జిల్లాలో రమారమి రు . 100 కోట్లు ఖర్చు పెడితే నెల్లూరు జిల్లాకు పుష్కలంగా నీరు లభించే అవకాశం వుంది. కడప జిల్లాలో సబ్‌మెర్షన్‌కు గురయ్యే భూములకు సంబంధించి కాంపెన్‌జేషన్ పూర్తిగా యిచ్చినట్లయితే మనం సోమశిలలో 78 టియంసి వాటర్ స్టోర్ చేయడానికి అవకాశాలు వుంటాయి. కడప, నెల్లూరు జిల్లాలకు మీరు సహాయం చేసిన వారు అవుతారు. ఈ సంవత్సరం గాని, వచ్చే సంవత్సరం గాని రు. 100 కోట్లు సబ్‌మెర్జ్డ్ ఏరియాస్‌కు డబ్బు ఖర్చు చేస్తే , నెల్లూరు జిల్లాకు ఒక్క పైస యివ్వకపోయినా 78 టియంసి నీరు స్టోర్ చేయడానికి అవకాశం వుండడమే కాకుండా, తద్వారా రెండు, మూడు సంవత్సరాల్లో ఆనీటితో నెల్లూరు జిల్లాలో పంటలు పండించే అవకాశం వుంటుంది. సబ్‌మెర్జ్డ్ భూములకు కాంపెన్‌జేషన్ యిచ్చే విషయంలో ఎక్కువగా శ్రద్ధవహించి చేయవలసిందిగా కోరుతున్నాను. భూసేకరణకు సంబంధించి రికార్డులు తయారయ్యాయి. రమారమి ఏడుసంవత్సరాలుగా పెండింగ్‌లో వున్నాయి. ఒక్క కలంపోటు పొడిచి రు. 100 కోట్లు యివ్వండి. నెల్లూరు జిల్లాకు బ్రహ్మాండంగా నీటి సౌకర్యం కలుగుతుంది. రైతులకు సహాయం చేసినవారవుతారు. దయచేసి ల్యాండ్ ఎక్విజిషన్‌కు డబ్బు యివ్వండి. బ్రాంచ్ కెనాల్స్ గురించి రామనారాయణ రెడ్డిగారు చెప్పారు. వాటిని ఫేజ్డ్ మ్యానర్‌లో చేసుకోవడానికిక అవకాశం వుంటుంది. అందువల్ల ల్యాండ్ ఎక్విజిషన్ మీద దృష్టి పెట్టవలసిందిగా మరీ మరీ చెబుతున్నాను. అందువల్ల 78 టియంసి వాటర్ స్టోర్ చేసుకునే అవకాశం కలుగుతుంది. తద్వారా ఉదయగిరి , రాపూరు మొదలగు మండలాలలోని అప్‌ల్యాండ్స్‌కు వాటర్ పెర్‌కొలేషన్ పెరిగే అవకాశం వుంటుంది. ల్యాండ్ ఎక్విజిషన్ వల్ల నెల్లూరు జిల్లాకు సంబంధించిన నీటి సమస్యలు సకలం పరిష్కారం అవుతాయి. దయచేసి మంత్రిగారు మంచి మనసుతో రు. 100 కోట్లు రిలీజ్ చేయాలని కోరుతూ , సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు నెల్లూరు జిల్లాలో, ప్రత్యేకించి క్షామ పీడిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా కావలి డివిజన్, నెల్లూరు డివిజన్, గూడూరు డివిజన్‌లను దృష్టిలో పెట్టుకొని ఆనాడు ఈ ప్రాజెక్టును నిర్మాణం చేయడం కోసం తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా నెల్లూరు జిల్లాలోని పెన్నా డెల్టా, శ్రీకాకుళం, నెల్లూరు, గూడూరు పట్టణాల మంచినీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టును డిజైన్ చేయడం జరిగింది. 1978లో నిర్మాణం చేపట్టినప్పుడు సుమారు 16 టియంసి కెపాసిటీతో రు. 17.2 కోట్లతో నిర్మించడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రత్యేకించి తెలుగుగంగ ప్రాజెక్టు వచ్చే సందర్భంలో, సోమశిల ప్రాజెక్టును అనుసంధానం చేయగలుగుతే , ప్రత్యేకించి కృష్ణ , పెన్నల నుండి వచ్చే ఫ్లడ్ వాటర్ యుటిలైజ్ చేసుకొనే అవకాశం వుంటుంది. 78 టియంసి నీటిని ఇంపౌండ్ చేసుకొనే అవకాశం వుంది కాబట్టి ఈ ప్రాజెక్టును పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. 78 టియంసి కొరకు నిర్మాణం చేసే సందర్భంలో నూతనంగా లక్షా 39 వేల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని, అంతకుముందే వున్న 2 లక్షల 75 వేల ఎకరాలను కూడా స్థిరీకరించి మొత్తం 4 లక్షల 24 వేల ఎకరాలను సాగులోకి తేవడానికి ఈకార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంకొరకు గత మార్చ్ వరకు రు. 321 కోట్ల పైననే వ్యయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా కేటాయింపులు చేయడం జరిగింది. ప్రత్యేకించి పెన్నా డెల్టాలో వున్న 2 లక్షల 47 వేల నాథరైజ్డ్ ఆయకట్టును స్థిరీకరించి, నీరు అందిస్తున్నామనే విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నార్త్ ఫీడర్ కెనాల్ క్రింద 15945 ఎకరాలను యిప్పటికే స్థిరీకరించడం జరిగింది. ఇంకా 7055 ఎకరాలను స్థిరీకరించవలసి వున్నది. నూతనంగా యింకా 20 వేల ఎకరాల ఆయకట్టును సాగులోకి తేవలసిన ఆవశ్యకతను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. సౌత్ ఫీడర్ కెనాల్ క్రింద 4302 ఎకరాలు, మరొక 11698 ఎకరాలు, నూతన ఆయకట్టు క్రింద 25 వేల ఎకరాలు స్థిరీకరించవలసి వున్నది. కావలి కెనాల్ క్రింద 22,758 ఎకరాలు యిప్పటికే స్థిరీకరణ క్రిందకు తీసుకురావడం జరిగింది. ఇంకా స్థిరీకరించవలసినది 2242 ఎకరాలు వుంది. నూతన ఆయకట్టు క్రింద గౌరవసభ్యులు చెప్పినట్లుగా 50 వేల ఎకరాలు తీసుకురావలసి వున్నది.

మ.1.20

అట్లాగే కనుపూరు కెనాల్ క్రింద ఇప్పటికే 15 వేల ఎకరాల్ని స్థిరీకరించగా ఇంకా 44 వేల ఎకరాల్ని స్థిరీకరించవలసి ఉంది. అట్లాగే పెన్నా డెల్టా క్రింద లక్షా, డెభై అయిదు వేల ఎకరాల్ని స్థిరీకరించాలనుకొన్నప్పటికీ, ఈ రోజున అదనంగా ఉన్నటువంటి ఏరియాతో కలుపుకొని ఇప్పటికే 2 లక్షల 47 వేల ఎకరాలు సాగులోకి తీసుకొని వచ్చిన విషయం మీకు గుర్తు చేస్తున్నాను.

గతంలో ఈ ప్రాజెక్టును 1975,76 లో ప్రారంభించినప్పటికీ, ప్రతి సంవత్సరం కేవలం అయిదారు కోట్ల రూ. ల చొప్పున కేటాయించడం వల్ల ప్రాజెక్టును కంప్లీట్ చేయడంలో జాప్యం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఈ రోజున దాదాపు 193 కోట్ల రూ.లను ఎఐబిపి ప్రోగ్రామ్ క్రింద చేపట్టి సత్వరమే పూర్తి చేయడానికి కార్యక్రమం చేపట్టిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను. పాత షెడ్యూల్‌ను రీ-షెడ్యూల్ చేసుకొనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్లుతున్నాం . ఈ ప్రాజెక్టు క్రింద గల మూడు కెనాల్స్ క్రింద ఆయకట్టు స్థిరీకరణకు గాను ఇయర్ వైజ్ ప్రోగ్రామ్ పెట్టుకోవడం జరిగింది. 2001 సం .లో నార్త్ ఫీడర్ కెనాల్ క్రింద 5 వేల ఎకరాలు, కావలి కెనాల్ క్రింద 12,200 ఎకరాలు, సౌత్ ఫీడర్ కెనాల్ క్రింద 3100 ఎకరాలు, 2001-02 సం .లో నార్త్ ఫీడర్ కెనాల్ క్రింద 6 వేల ఎకరాలు, కావలి కెనాల్ క్రింద 15 వేల ఎకరాలు, సౌత్ ఫీడర్ కెనాల్ క్రింద 9 వేల ఎకరాలు, 2002-03 సం .నికి గాను నార్త్ ఫీడర్ కెనాల్ క్రింద 6 వేలు, కావలి కెనాల్ క్రింద 15 వేల ఎకరాలు, సౌత్ ఫీడర్ కెనాల్ క్రింద 9 వేల ఎకరాలు, 2003-04 లో నార్త్ ఫీడర్ కెనాల్ క్రింద 3 వేలు, కావలి కెనాల్ క్రింద 800 ఎకరాలు,సౌత్ ఫీడర్ కెనాల్ క్రింద 3900 ఎకరాలను స్థిరీకరించడం జరుగుతంది. అవసరాన్ని, అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని 2002-03 సంవత్సరంలోగానే కంప్లీట్ చేయడానికి ఒక ప్రోగ్రామ్ తయారుచేసుకోవడం జరిగింది. అట్లాగే నిధుల విషయంలో కూడ రీ-షెడ్యూల్ చేసుకొని తొందరగా కంప్లీట్ చేయడానికి గాను వర్క్స్ కాంపోనెంట్ క్రింద మిగిలి ఉన్న 64 కోట్ల 16 లక్షల రూ.లను ఉపయోగించుకొని, ఒక సంవత్సరం అడ్వాన్స్ చేసుకొని, ప్రాజెక్టును కంప్లీట్ చేయబోతున్నాం .

అలాగే భూసేకరణ విషయానికి వస్తే, దీనిని 2003-04 సం .లోగా పూర్తి చేయాలి. 330 కాంటూరు క్రింద ఉన్నప్పటికీ కూడ ఇప్పటికే దాదాపు 45 కోట్ల రూ.ల మొత్తానికి అవార్డులను పాస్ చేయడం జరిగింది. మిగిలిన దానిని కూడ తొందరలో పూర్తి చేసి, 2002-03 సంవత్సరంలో కంప్లీట్ చేయడానికి నిధుల్ని కూడ అడ్వాన్స్ చేసుకొని అటు వర్క్స్ కాని ఇటు ల్యాండ్ అక్విజిషన్ కాని కంప్లీట్ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2003-04 సంవత్సరం నాటికి పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ, ఒక సంవత్సరం ముందుగానే పూర్తి చేయడానికి గాను అవసరమయితే, ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్స్ టీమ్స్‌ను ఎక్కువ వేసి కంప్లీట్ చేసే ప్రోగ్రామ్ తీసుకోవడం జరిగింది.

సోమశిల ప్రాజెక్టు వల్ల దాదాపు 105 గ్రామాలు ముంపుకు గురైతే, ఇప్పటికే దాదాపు 79 గ్రామాల్ని మనం తీసుకోవడం జరిగింది. దాదాపు 17,494 ఎకరాల్ని ఇప్పటికే సేకరించడం జరిగింది . ఇంకా 26 గ్రామాల్లోని భూముల్ని సేకరించవలసి ఉంది. దానికి గాను 80 కోట్ల రూ.ల వరకు అవసరం ఉన్నప్పటికీ, దానికి కావలసిన ఫండింగ్ అంతా టై అప్ ఉన్నది కాబట్టి జాప్యం జరిగే అవకాశం లేదు. ఉన్న షెడ్యూల్ ప్రకారం ఈసారి కంప్లీట్ చేయడం జరుగుతందని గౌ.సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

అలాగే గౌ.సభ్యులు సోమశిల, కండలేరు విషయాల గురించి కూడ చెప్పారు. 68 టి.ఎం.సి.ల క్రింద కండలేరు ప్రాజెక్టును తీసుకొని వచ్చే సందర్భంలో ప్రత్యేకంగా అక్కడ ఉన్నటువంటి రెండు గ్రామాలు సబ్‌మర్షన్‌కు గురై, రోడ్డు మొత్తం కటాఫ్ అయిన సందర్భంలో ప్రత్యేకంగా ఆర్ అండ్ బి నిధుల్ని ఇచ్చి నాబార్డుతో టై అప్ చేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. తొందరలోనే ఆర్ అండ్ బి వారు కూడ టెండర్లు పిలిచే కార్యక్రమం మొదలుపెట్టబోతున్నారు.

రామనారాయణరెడ్డిగారు చెప్పినట్లుగా సోమశిల నుండి కండలేరుకు వెళ్లేటటువంటి కాలువ ద్వారా 12 వేల క్యూసెకుల నీటిని డ్రా చేసే విధంగా చర్యలు తీసుకోమని, ఇప్పుడు, 2200 క్యూసెక్కుల మించి నీరు ప్రవహించడం లేదని చెప్పారు. జంగాలపల్లి వంటి కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న ల్యాప్స్ జరిగిన మాట వాస్తవమే. ఈ మధ్యనే నేను వారితో మాట్లాడటం జరిగింది. ఆ గ్రామస్తులు కూడ కోర్టులో తమ కేసుల్ని విత్‌డ్రా చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఆ ప్రాసెస్ కూడ జరుగుతున్నది. ఆ గ్రామాల్లో కూడ కాలువల గుండా వాటర్ ఇన్‌ఫ్లో పూర్తి స్థాయిలో అంటే 11, 12 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

రిజర్వాయర్స్‌తో బాటు, బ్రాంచ్ కెనాల్స్ క్రింద కూడ ఐ.డి. క్రాప్‌ను ఇంకా ఎక్కువగా క్రియేట్ చేయాలని గౌ.సభ్యులు చెప్పారు. ఈ సంవత్సరం బ్రాంచ్ కెనాల్స్ అన్నీ పూర్తి చేసి నీటిని అందించే అవకాశం ఉంది. 50 సంవత్సరాల్లో ఎప్పుడూ చూడని కరవును ఆ ప్రాంతాల్లో గత సంవత్సరం మనం చూడటం జరిగింది. కాలువల ద్వారా కాని, అక్కడ ఉన్నటువంటి స్వర్ణముఖి ద్వారా కాని నీళ్లు ఇచ్చి రైతుల్ని కాపాడగలిగాం . ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని తొందరగా మేయిన్ కెనాల్స్, బ్రాంచ్ కెనాల్స్ రిపేర్స్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. సెకండ్ బ్రాంచ్ కెనాల్ విషయంలో 9వ కి.మీ . వరకు వచ్చింది, ఇంకా మధ్యలో ఉన్న రెండు కిలో మీటర్లు చేయాలని చెప్పారు. తప్పకుండా ఆ లింకేజ్‌ను కూడ ఈ సంవత్సరం పూర్తి చేయడం జరగుతుంది. అన్ని కెనాల్స్‌ను లింకేజ్ చేసుకొంటూ ఐ.డి. క్రాప్‌ను ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా చాల వరకు రైతాంగాన్ని కూడ అన్ని రకాలుగా మోటివేట్ చేయడం జరిగింది కాబట్టి ఇంకా అదనపు భూమిని ఏ విధంగా సాగులోకి తీసుకొనిరాగల్గుతాం, రైతాంగానికి ఏ విధంగా ఉపయోగం చేయాలనే విషయాలను చర్చించడానికి ఆయా ప్రాంతాల గౌరవ సభ్యుల్ని పిలిపించి వారి యొక్క సూచనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే, ప్రత్యేకించి, సోమశిల, స్వర్ణముఖి ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి చెప్పారు. దీనికి ప్రత్యేకంగా ఒక సర్కిల్ ఇవ్వడం జరిగింది. అయితే రీనేమ్ చేశారని చెప్పారు. గతంలో ఉన్న దాని కన్నా అలోకేషన్స్ పెంచేందుకు అన్ని చర్యలు తీసుకొని, దానిని ఇన్‌వెస్టిగేషన్ స్టార్ట్ చేస్తున్నామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.
మ.1.30

తప్పకుండా ఈ ఐ.డి .తో బాటు వారికున్న డ్రౌట్ ఏరియాస్‌కు సహకారం చేయడానికి పరిశీలన చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్నిచ్చి, ఈ ప్రాజెక్టు కంప్లీట్ కావడానికి సూచనలు ఇచ్చిన సభ్యులందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ప్రభుత్వం ఎంతో పాజిటివ్‌గా చర్యలు తీసుకునే సందర్భంలో ఈ రిజల్యూషనును విత్‌డ్రా చేసుకుని, పూర్తిగా సహకరిస్తారని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సోమశిల, తెలుగు గంగ, కండలేరు రిజర్వాయరుల గురించి, బ్రాంచి కెనాల్సు గురించి చెప్పడం జరిగింది మేము అడిగినవి స్పెసిఫిక్‌గా ఉన్నాయి. ఆల్‌రెడీ, ఇప్పటికే నాలుగైదు సంవత్సరాలు ఆలస్యం అయింది. 1997-98 నుంచి 2001వ సంవత్సరానికి సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని పొందడానికి ఈ ఎఐబిపిలో అవకాశం ఉండేది. కాని ఆలస్యం జరిగింది. దానికి నిధుల కేటాయింపులో కొంత అలక్ష్యం జరిగినందు వల్ల ఈ ఎఐబిపి కింద కేంద్ర ప్రభుత్వం ఏ అవకాశాన్నిచ్చిందో దానిని మనం సద్వినియోగం చేసుకోలేకపోయాము. 2004 సంవత్సరానికి పూర్తి చేయాల్సి ఉండగా దానిని రీషెడ్యూల్ చేసి, ఒక సంవత్సరం ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. మేమడిగేది, ఇప్పటికే 5 సంవత్సరాలు డిలే అయిపోయింది. ఈ మార్చికి పూర్తి కావలసిన ప్రాజెక్టు ఇంకా నాలుగు సంవత్సరాలకు పొడిగించబడింది. మీరు నిధులు కేటాయించకుండా 2003కి దీనిని కంప్లీట్ చేయాలంటే, దీనికి బడ్జెట్ ప్రావిజన్ చూపించండి.

రూ.120 కోట్లలో ఇంకా రూ.60 కోట్లు పనులున్నాయని మంత్రి గారు చెబుతున్నారు. ఉత్తర కాలువ, దక్షిణ కాలువ, కావలి, కణుపూరు కాలువల మీద ఇంకా ఖర్చు చేయాలి. మరి రూ.85 కోట్లు ఒక్క సోమశిల ప్రాజెక్టు మునక గ్రామాలకు ఇవ్వవలసిన అవసరం ఉంది ల్యాండు ఎక్విజిషనులో. అంటే రూ.125 కోట్లు రాబోయే 2 సంవత్సరాలలో ఖర్చు చేయడానికి, బడ్జెటులో మీరు ప్రొవిజన్ చూపించండి. నిధులు కేటాయింపు చేయకుండా ఏ విధంగా చేస్తారు? ఇప్పటికే ఆలస్యం అయిపోయిందని రీషెడ్యూలు చేశాము, తిరిగి ఈ విషయాన్ని ఆలోచించి, ఒక సంవత్సరం ముందుకు తెస్తున్నామని అంటే కేవలం ఈ ప్రాజెక్టులో ఎంతో నష్టపోయింది రైతాంగం. మంత్రి గారు సమాధానంలో చెప్పారు, దాదాపు 50 సంవత్సరాలు కాదు వంద సంవత్సరాలలో ఎన్నడూ చూడని కరువు ఈ నెల్లూరు రైతాంగం చూశారు. ఇప్పటికైనా ఆలోచన చేయండి. 2001-02, 2002-03 సంవత్సరాలకు సోమశిల ప్రాజెక్టుకు రూ.80 కోట్లు ఈ రెండు సంవత్సరాలలో పెట్టగలిగితే, రాబోయే వాటిలో ఇంకా పెంచగలిగితే ఈ రూ.120 కోట్లు ఎస్కలేషను ఛార్జీలతో కలిపి 2003 నాటికి రూ.150 కోట్లు అవుతుంది. మీరు రూ.80కోట్లు ఈ సంవత్సరం, రాబోయే సంవత్సరాలలో సోమశిల ప్రాజెక్టుకు కేటాయింపు ఇస్తున్నామని ఖచ్చితమైన ఎష్యూరెన్సు సభకు ఇవ్వండి. మినిస్టరు గారు, " అంతా చెప్పాను, అందరికీ వివరంగా చెప్పాను " అన్నారే గాని, నిధుల కేటాయింపులో మాత్రం "చూస్తాను" అనే భావన కనిపిస్తోంది. మీరు ఈ యొక్క నాన్ అఫీషియల్ రిజల్యూషనును విత్‌డ్రా చేసుకోమన్నారు. స్పెసిఫిక్‌గా అడిగితే, నాన్ అఫీషియల్ బిల్లు అనేది ప్రధానంగా చర్చ జరగడానికి కారణం, ప్రభుత్వ ఆలోచనలలో ఏదైనా వెనుకబడినతనం ఉంటే, దానిని ప్రత్యేకంగా సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తెచ్చి, ప్రభుత్వం ఆ ప్రాంతం రైతాంగం అవసరాలు తీర్చడానికి, నిధులు సమకూర్చడానికి చేసే ప్రయత్నము, అవకాశమూను. అందుకే మినిస్టరు గారిని కోరేది, ఈ సోమశిల ప్రాజెక్టు ముంపునకు గురైన గ్రామాల సమస్యను పరిష్కరించడానికి నెల్లూరు జిల్లాలో ఉన్న పనులుకు కేటాయింపు రూ.60కోట్లు కావాలని మీరన్నారు. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం నిధులు ఖచ్చితంగా కేటాయిస్తున్నామని ఎష్యూరెన్సు ఇవ్వమని అడుగుతున్నాను.

రెండవది, కండలేరు రిజర్వాయరులో రోడ్సు పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సంవత్సరమే నాబార్డు కింద నిధులు తెచ్చి, 2001-02 సంవత్సరంలోనే రోడ్ల పనులు ప్రారంభిస్తున్నారా? ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారా? అదే విధంగా బ్రాంచి కెనాల్సు కండలేరు రిజర్వాయరు కింద ఉన్న వాటి గురించి, నేను మా జిల్లాకు సంబంధించిన సోదర సభ్యులు దుర్గాప్రసాద్ గారు, విజయరామిరెడ్డి గారు, వేణుగోపాలరెడ్డి గారు కోరడం జరిగింది మెట్టప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రాంతాలకు బ్రాంచి కెనాల్సు వల్ల లాభం కలుగుతుంది. రైతాంగం బాగుపడుతుంది. మొదటి బ్రాంచి కెనాల్ నుంచి 7వ బ్రాంచి కెనాల్ వరకూ పనులు ప్రారంభించాలి. అయితే మీరు ప్రయారిటీ పెట్టుకుంటున్నారు. ఆ ప్రయారిటీలో మొదటి బ్రాంచి కెనాల్, 2ఎ బ్రాంచి కెనాల్సుకు పూర్తి నిధులు కేటాయించండి. 3,4,5,6,7 కు నిధులు కేటాయించి, సాగునీటితో బాటు మంచినీరు కూడా ఇచ్చే ఆలోచన చేయండి. నెల్లూరు, గూడూరు ప్రాంతాలకు స్పెసిఫిక్‌గా కండలేరు రిజర్వాయరు బ్రాంచి కెనాల్సుకు ఖచ్చితమైన ఎష్యూరెన్సు ఇచ్చి, ఫస్టు బ్రాంచి కెనాల్, 2ఎ బ్రాంచి కెనాల్స్‌కు నీరు విడుదల చేస్తారా? ఆ విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చి, ప్రారంభించడానికి మంత్రి గారు ఖచ్చితమైన ఎష్యూరెన్సు ఇస్తే, మాకు అభ్యంతరం లేదు, మంత్రి గారు కోరినట్లు విత్‌డ్రాకు అవకాశం ఉంటుంది. మీరు చూశారు, నెల్లూరు జిల్లాలో ఉన్న అధికారపార్టీ ఎమ్మెల్యేలు కూడా ప్రాజెక్టు ప్రాశస్త్యాన్ని, విలువను నెల్లూరు జిల్లా రైతాంగానికి ఎంత ఉపయోగపడుతుందో చెప్పి, ప్రతి ఒక్కరూ వారి ఆవేదనను వెలిబుచ్చారు. మాకుగతంలో భాగస్వాములుగా ఉండి విడిపోయిన ప్రకాశం జిల్లాలోని కందుకూరు ప్రాంతం యొక్కసభ్యులు కూడా ఈ ప్రాజెక్టు విలువ గురించి చెప్పారు. మంత్రి గారు వీటిని దృష్టిలో ఉంచుకుని, అధిక ప్రాధాన్యతను ఇచ్చి, నిధులు దేనికెంత కేటాయిస్తున్నారో ఖచ్చితమైన ఎష్యూరెన్సు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య :- అధ్యక్షా, సోమశిల గురించి చెప్పారు శాటిస్‌ఫై అయ్యాము. తెలుగుగంగ గురించి మాత్రం చెప్పలేదు. బడ్జెటులో ఎంత పెడుతున్నారు? కడప జిల్లాలోకి నీరు కనీసం ఈ సంవత్సరంలోనైనా ప్రవహిస్తాయా? రెండవది, అన్నీ చెప్పారు గాని, సఫర్ అయి, మునక ప్రాంతాల్లో ఫ్లోరైడ్ నీళ్లతో ఉన్న వారికి రీహేబిలిటేషను గురించి ఊసెత్తలేదు. మంత్రి

గారు చెప్పలేదు. దెబ్బ తిన్న వాళ్లను చూడాలి. మునిగిపోయిన వారి పునరావాసం గురించి చెప్పాలి. ల్యాండు ఎక్విజిషను గురించి చెప్పారు. మంత్రి గారు స్పెసిఫిక్ ఇంట్రెస్టు తీసుకుంటారా? ల్యాండు ఎక్విజిషను త్వరలో పరిష్కారం చేయడానికి అధికారులతో మీటింగు ఏర్పాటు చేసి, నిర్ణయం తీసుకుంటారా? ఈ రెండిటి గురించి మంత్రి గారు చెప్పాలి.
మ.1.40

శ్రీ బి.దుర్గాప్రసాదరావు : అధ్యక్షా, ప్రధానంగా తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్స్‌లో 5వ బ్రాంచ్ కెనాల్ గురించి, 4-ఎల్ మేజర్ గురించి, 7వ బ్రాంచ్ కెనాల్స్ గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చాము. కనీసం 5 కి.మీ. దూరాన్ని టార్గెట్‌గా పెట్టుకుని, ఈ సంవత్సరం 5 కి.మీ. త్రవ్వించడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, వారే త్రవ్వుకుంటున్నారు. ఒకటే సారి భారీ ఎత్తున 30 కోట్లు, 40 కోట్లు ఖర్చు పెట్టమని చెప్పడం లేదు, 4 కి.మీ, 5 కి.మీ. త్రవ్వించమని కోరుతున్నాను.

డా. పి.వి.రత్నయ్య (సూళ్లూరుపేట) : అధ్యక్షా, సభ్యులందరూ అన్ని విషయాలు చెప్పారు కాబట్టి నేను ఆ విషయాల గురించి ఏమీ మాట్లాడదలచుకోలేదు. నేను మంత్రిగారికి మీ ద్వారా తెలియజేసేది, 7వ బ్రాంచ్ కెనాల్‌లో 9 నుంచి 12 కి.మీ. వరకు టెండర్లు కూడా వేసి, అగ్రిమెంట్ కూడా పూర్తి అయింది. దానికి రు.11.20 లక్షలు లాండ్ అక్విజిషన్‌కు ఇస్తే 22వ కి.మీ. వరకు నీరు వెళుతుంది. దాదాపు 40 నుంచి 50,000 ఎకరాలకు నీరు వెళుతుంది. మీద్వారా మంత్రిగారిని కోరేది, ఇమ్మీడియట్‌గా ఆ రు.11.20 లక్షలను లాండ్ అక్విజిషన్‌కు శాంక్షన్ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : అధ్యక్షా, సోమశిల ప్రాజక్ట్‌యొక్క ఆవశ్యకతను గుర్తించి ఈ రోజున నిధులను ప్రత్యేకంగా మొబిలైజ్ చేసి, రు.193.00 కోట్లను తీసుకొచ్చిన విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. లాండ్ అక్విజిషన్‌కు సంబంధించి కొన్ని ఇబ్బందులవల్ల కొంత పోస్ట్‌పోన్ అయిన మాట వాస్తవం. ఇప్పటికి గత సంవత్సరానికి సంబంధించిన సుమారు రు.45.00 కోట్ల మేరకు లాండ్ అక్విజిషన్ ప్రొసీజర్ కంప్లీట్ అయింది. దాదాపు ఆ అవార్డులు కూడా పాస్ అయి వున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా లాండ్ అక్విజిషన్‌లో కాస్ట్ పెరిగిపోతోంది.

అలాగే ఇంకా కొంతమంది గౌరవ సభ్యులు అక్కడ ఖచ్చితంగా అవకతవకలు జరిగినట్లుగా చెప్పడంవల్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఆ కార్యక్రమాన్ని చేయడంవల్ల కొంత ఆలస్యమైంది. ఇప్పుడు ప్రత్యేకంగా అవార్డులు పాస్ అయిన రు.45.00 కోట్లకు వెంటనే పేమెంట్స్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఎల్.ఒ.సి.లు ఇప్పటికే ఇష్యూ చేసినవి ఉన్నాయి. నెక్స్ట్ ఇయర్‌లో పేమెంట్స్ చేసుకోవడానికి నిధులకు ఇబ్బంది లేదు. నిధుల విడుదలకు అవకాశం వుంది కాబట్టి 2 సంవత్సరాలలో పేమెంట్స్ చేయడానికి సుమారు రు.86.25 కోట్లకు పేమెంట్స్ చేస్తాము. దానికి షెడ్యూల్ కూడా తీసుకున్నామనే మాటను నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రు.64.16 కోట్ల వర్క్స్ ఏవైతే వున్నాయో అంటే, మెయిన్ కెనాల్స్‌కు సంబంధించి మీరు చెప్పిన సోమశిల కాలువ క్రింద వున్న పనులకు సంబంధించి దాదాపు రు.28 నుంచి రు.30 కోట్లను ఈ బడ్జెట్‌లోనే పెట్టుకుని మీ ముందుకు రాబోతున్నామని తెలియజేస్తూ, దీనికి వున్న నిధులు ఇన్‌టైమ్‌లో ఖర్చుపెట్టే సందర్భంలో మీ సహకారాన్ని కూడా అడిగాము.

కండలేరు క్రింద వున్న బ్రాంచ్ కెనాల్స్‌కు సంబంధించి దుర్గాప్రసాద్‌గారు చెప్పిన 6, 7 బ్రాంచ్ కెనాల్స్‌యొక్క, రత్నంగారు చెప్పిన 7వ బ్రాంచ్ కెనాల్ యొక్క పనులు జరుగుతున్నాయి. అక్కడ ఇంకా చిన్న చిన్న హర్డిల్స్ వున్నాయి, అవి ఈ సంవత్సరం తొలగించుకుని, పూర్తి స్థాయిలో వారికి వినియోగం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది కాబట్టి, ప్రాసెస్ జరుగుతోంది కాబట్టి, గౌరవ సభ్యులను మోషన్ విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే బ్రహ్మయ్యగారికి నిధులను ఇచ్చిన తరువాతే, లాండ్ అక్విజిషన్‌కు పేమెంట్ ఇచ్చిన తరువాతే వారికి వాటర్ వస్తుంది కాబట్టి ఖచ్చితంగా ఆ పేమెంట్స్ ఇవ్వడం జరుగుతుంది. వారు కొన్ని కొన్ని గ్రామాలలో రిహాబిలిటేషన్ జరిగే దగ్గర స్పెషల్ కేర్ తీసుకోమని చెప్పారు. గతంలో కూడా చెప్పినట్లుగా 2, 3 గ్రామాలకు ప్రత్యేకమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా సరియైన చర్యలను తీసుకుని గ్రామస్తులను కాపాడడం జరుగుతుంది. అందుచేత గౌరవ సభ్యులు దీనిని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.

CHAIRMAN: Mr. Krishnaiah garu, are you withdrawing or not?

శ్రీ ఎ.రామనారాయణ రెడ్డి : మంత్రిగారు లాండ్ అక్విజిషన్ గురించి చెప్పడం జరిగింది. రాబోయే 2 సంవత్సరాలలోనే ఈ నిధులను కేటాయింపు చేసి, ఖచ్చితంగా 2003 సంవత్సరానికి లాండ్ అక్విజిషన్ చేస్తాము, రు.85.00 కోట్ల నిధులను ఈ సంవత్సరం బడ్జెట్‌లో సమకూర్చడం జరుగుతుందని చెప్పారు. సోమశిల ప్రాజక్ట్ క్రింద రు.45.00 కోట్లు బడ్జెట్ ప్రావిజన్‌ను, తమ ముందు ఇచ్చిన డిమాండ్ గ్రాంట్‌లో ఇచ్చారు. ఈ రు.45 కోట్లలో రు.9 కోట్లు జీతాలకు పోతే రు.36.00 కోట్లు వుంటాయి. లాండ్ అక్విజిషన్ పనులు ఈ 2 సంవత్సరాలలో జరగవలసిన వాటికి రు.60.00 కోట్లను పెట్టారు. ఈ రు.60.00 కోట్లలో దాదాపు ఈ సంవత్సరం రు.30 కోట్లను ఖర్చు పెడుతున్నామని అంటున్నారు. రు.9 కోట్లు జీతాలకు పోతే, ఇంక రు.36 కోట్లు వుంటే, లాండ్ అక్విజిషన్‌కు ఎంత పోతుంది, వర్క్స్‌కు ఎంత పోతుంది, ఏ విధంగా ఈ నిధులను సమకూర్చడం జరుగుతుంది?

కాబట్టి, స్పెసిఫిక్‌గా అస్యూరెన్స్ ఇవ్వండి, 2 సంవత్సరాలలో రు.60 కోట్లకు నిధులను కేటాయిస్తాము, దీంట్లో పొందుపరుస్తామని చెప్పండి. అదే విధంగా కండలేరు బ్రాంచ్ కెనాల్స్ గురించి నేను అడిగిన దానికి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. దానికి సరియైన సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ఇప్పటికే రు.10 కోట్ల మేరకు ఎల్.ఒ.సి. రిలీజ్ అయింది. ఇంకా ఈ సంవత్సరం ప్రావిజన్ వుంది. లాండ్ అక్విజిషన్‌కు వున్న నిధులకు సంబంధించి, ఎ.ఐ.బి.పి. క్రింద కుషన్ వుంది, పేమెంట్ చేయడానికి ఇబ్బంది లేదు కాబట్టి ఆ అనుమానం అవసరం లేదు. ఆల్‌రెడీ అమౌంట్ టు బి రిలీజ్డ్ సిద్ధంగా వుంది. వర్క్స్ కూడా మనం అనుకున్నట్లుగా రు.20.00 కోట్లకు తీసుకోవడం జరిగింది. దానికి కూడా ఎ.ఐ.బి.పి.లో ఏ విధమైన ఇబ్బంది లేదు. వారు ఇచ్చిన దాంట్లో కూడా ఎడ్జస్ట్ చేసుకోవచ్చు. కాబట్టి ఈ రెండు సంవత్సరాలలో కంప్లీట్ చేయడానికి, లాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన పనులకు ఇబ్బంది రాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు కోరినట్లుగా కండలేరు రోడ్స్ దాదాపు రు.18 కోట్లతో నాబార్డు కూడా అప్రూవ్ చేయడం జరిగింది, ఆర్ అండ్ బి వారు ప్రాసెస్ చేయడం జరిగింది. అందువల్ల దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, now we are discussing about a resolution and the rules and procedures are very very clear. The debate has already been over and the Minister concerned has given clarifications. Let them tell whether they are withdrawing this resolution or not? క్లారిటీ అక్కడైతే రాలేదు.

CHAIRMAN: That is what he is telling.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, నేను క్వశ్చన్ అడగడం లేదు, మా ఆవేదనను .......

ఛైర్మన్ ః ఎంతసేపు మాట్లాడతారు? Three to four times, you have already spoken.

SRI ANAM RAMANARAYANA REDDY: Mr. Chairman, Sir, I want to make a submission. అధ్యక్షా, నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఈ ప్రాజెక్ట్ల విషయంలో మాకున్న ఆవేదను తెలిపాము. మేమే కాదు ట్రెజరీ బెంచెస్ నుంచి కూడా శాసన సభ్యులందరూ చెప్పారు. దాని మీద మంత్రిగారు మాట్లాడారు. వారు చెప్పవలసిన విషయాలు ఏమైనా వున్నాయా అని అడిగాము, వారు చెబుతున్నారు. దాని మీద నిర్ణయం తీసుకుని రిజల్యూషన్ మీద ఏమి చేయాలని మా శాసన సభ్యులను అడిగే లోపల రెవిన్యూ మినిస్టర్గారు లేచి రూల్స్ చదివితే ఎట్లా? సర్, ఈ రోజు ఈ సమావేశంలో రైతుల సమస్య కన్నా ప్రధానమైన సమస్య ఏముంది?

(మైకు కనక్షన్ కట్ తొలగించబడింది)

(అంతరాయం)

ఛైర్మన్ ః ఇది మంచి పద్ధతి కాదు. Why are you getting angry unnecessarily? That will not serve your purpose.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, very obnoxious issues have been brought over here. The Minister concerned has requested the Hon'ble Member to withdraw his resolution. Please, let him tell as to whether he is withdrawing it or not? Otherwise, according to rules and procedures of this august House, we have various options before us to adopt.

(Interruptions)

This is not Question Hour.

SRI N. RAGHU VEERA REDDY: This is not good.

SRI P. ASHOKGAJAPATHI RAJU: You please see the gamut of the rules and procedures.

మ. 1.50

(అంతరాయం)

అధ్యక్షా, erroneous issues చెప్పాల్సినదంతా చెప్పారు. Minister has given clarifications. Let them tell as to whether they are withdrawing this resolution or not?

Chairman : If you are not going to withdraw it, then I will put it to voting.

SRI P. ASHOK GAJAPATHI RAJU:- I am not asking.... రైతుల సమస్యలపై మాకందరికీ ఆవేదన ఉంది. అది వేరే సంగతి. in their wisdom under the gamut of the rules, he has to follow the procedure.

ఛైర్మన్ :– కృష్ణయ్య గారు మీ సీటు ఎక్కడ ?

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, అది కూడా చెప్పక పోతే The House has got certain rules to follow. కదా. రాజశేఖరరెడ్డి గారు మీరైనా వే అవుట్ చెప్పండి. Rules are very very clear.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్ష, మంత్రి గారు రిజొల్యూషన్ విత్‌డ్రా చేసుకోమని కోరారు. ఆ సందర్భముగా ఆయన (రామనారాయణరెడ్డి) ఏదో మాట్లాడుతున్నారు. కాబట్టి ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మధ్యలో ఈయన (అశోకగజపతిరాజుగారి ) దౌర్జన్యం ఏమిటి ?

(అంతరాయం )

శ్రీ పి. అశోకగజపతిరాజు :-అధ్యక్షా, గౌరవ రాజశేఖరరెడ్డి గారు నేనేదో దౌర్జన్యం చేశానని అంటున్నారు. దౌర్జన్యం నేను చేయడం లేదు. తీర్మానం వేసినప్పుడు రూల్77 గ్యామ్‌బిట్ లోకి వస్తుంది. నేనెవరిపైనా దౌర్జన్యం చేయడం లేదు.

(INTERRUPTIONS)

CHAIRMAN: Why are you wasting time.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- విత్‌డ్రా చేయలేదంటే this House cannot be helpless except to adopt its procedure. This resolution is brought under the gamut of the rules and procedures. It is neither a Question Hour nor Rule 304 to give lengthy speeches. Actually speaking, the mover of this resolution has to speak about it in a nutshell, but he cannot go on debate on it. It is the duty of the Minister concerned to reply. Then, the Minister concerned asked the Member to withdraw his resolution. The Member cannot confine himself to his resolution always. We should first of all know under what rule we are discussing on this resolution. The parliamentary practices and procedures have to be adopted while dealing with any issue on the Floor of the House. This is what, I would like to submit to the Chair.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయం. మంత్రి గారు ప్రభుత్వం తరఫున చాలా స్పష్టముగా చెప్పడం జరిగింది. క్యాటగారికల్‌గా వారు సహకరిస్తామనీ, రెండు సంవత్సరాలలో ఆ పనులను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా వారు హామీ ఇచ్చినందుకు మేము వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రిజొల్యూషన్‌ని మూవ్ చేసింది కృష్ణయ్యగారు కాబట్టి వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. కృష్ణయ్య (ఆత్మకూరు) :- అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో, ఈ ప్రాజక్టు గురించి చెప్పడం జరిగింది. మేము దీనిని విత్‌డ్రా చేసుకొంటున్నాము. నేను రెండు క్లారిఫికేషన్స్ అడగదలచుకొన్నాను. నాకు పర్మిషన్ ఇవ్వండి. డ్యామ్ సేఫ్టీకి సంబంధించిన పనుల్లో కర్టెన్ గ్రౌటింగ్ హెడ్ వర్క్స్ టేకప్ చేయలేదు. అవి ఎప్పుడు టేకప్ చేస్తారు ? రూ. 193 కోట్ల 1996 వసంవత్సరంలో వేసిన లెక్కల ప్రకారంగా అంచనాలు వేశారు. ఈనాడు 1996 లెక్కల అంచనాల ప్రకారంగా రూ. 123 కోట్లు ఖర్చు చేయాలని అంటున్నారు. నేటి రేట్ల ప్రకారముగా ఎంతౌతుంది ? దానిని కూడా ఎ.ఐ.బి.పి. క్రింద సెంట్రల్ గవర్నమెంట్ నుంచి సహాయం వస్తుందా ? రాదా ? చెప్పాలి.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, వారు రిజొల్యూషన్ విత్‌డ్రా చేస్తూ కూడా డ్యామ్ సేఫ్టీ విషయమై అడిగారు. డ్యామ్ సేఫ్టీ గురించి ప్రభుత్వం చాలా అలర్ట్‌గా ఉంది. దీనికి సబంధించిన కర్టెన్ గ్రౌటింగ్ , క్రేన్, డ్రైనేజీ కి సంబంధించిన పనులన్ని దాదాపు పూర్తి చేయడం జరుగుతోంది. ఇంకా డ్యామ్ సేఫ్టీ విషయంలో మిగిలిన పనులను 2003వ సంవత్సరంలో

పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వారు విత్‌డ్రా చేసుకొన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

B.KRISHNAIAH: Sir, I beg to move;

"that leave be granted to withdraw the following resolution;

"This House recommends to the Government to take urgent steps for the completion of all the Schemes and Canals under Telugu Ganga Project particularly somasila Project that would ensure adequate and assured supply of water to the drought affected areas of Nellore District."

CHAIRMAN: Motion moved. Now the question is

"That leave be granted to withdraw the following resolution;

"This House recommends to the Government to take urgent steps for the completion of all the Schemes and Canals under Telugu Ganga Project particularly somasila Project that would ensure adequate and assured supply of water to the drought affected areas of Nellore District."

(PAUSE)

The motion was adopted and the resolution was withdrawn.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 19th March, 2001.

(The House then adjourned at 1.52 p.m. to meet again on Monday, the 19th March, 2001.)

......